అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 10-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 311 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00



కమ్యూనిస్టులు లేకపోతే

దేశానికి భవిష్యత్ లేదు

పెట్టుబడిదారీ ప్రభుత్వాలు

దివాళా తీసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి 13లో..

రాబోయేది కమ్యూనిస్టుల రాజ్యమే : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రాణం తీసిన అప్పులు

చేనేత దంపతుల ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్

అప్పుల బాధతో చేనేత దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం 37వ వార్డు వెంకంపేటలో నేత కార్మిక కుటుంబానికి చెందిన బైరి అమర్(45), ఆయన భార్య స్రవంతి(40) ...13లో

జాతీయవాద నేత మౌలానా అబుల్ కలాం ఆజాద్

దేశవిభజనను తీవ్రంగా వ్యతిరేకించారు

ఆయన వేసిన పునాదుల మీదే నేటి విద్యావ్యవస్థ

'ఎస్వీకే వెబినార్'లో ప్రొఫెసర్ రాం పునియాని



వివరాలు 5లో

ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారు

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

మేము చెప్పిన దానికన్నా 90శాతం అధికంగా చేశాం

ప్రజలకు సేవ చేయడానికే బాధ్యతలు

మాజీ సీఎం కేసీఆర్

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

6లో..



ఐటీడీఏలు అస్తవ్యస్థం

పడకేసిన పాలక మండళ్లు

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏలు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. పాలకుల నిర్లక్ష్యానికి గురై ఆదరణ కోల్పోయాయి. సుమారు మూడేండ్లుగా పాలకమండళ్ల సమావేశాలు నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. దీంతో తగిన విధంగా ప్రణాళికలు రచించటం, వాటి అమలు తీరుపై ఎలాంటి పర్యవేక్షణా లేకుండా పోయింది. ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీడీఏలను నిరంతరాయంగా పని చేయించటంలో విఫలమయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరంతరం గిరిజనుల సంక్షేమం గురించి మాట్లాడిన కేసీఆర్ ప్రభుత్వం మరో రూపంలో ఐటీడీఏల వ్యవస్థను మసకబార్చేందుకు కుట్ర చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు. కారణమేదైనప్పటికీ గిరిజనుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి.

సమావేశాలు, సమీక్షలు, ప్రణాళికలకు బ్రేక్

గిరిజన సంక్షేమం గాలికి

సమస్యలు పట్టించుకోని పాలకులు





భద్రాచలం

ఎస్.వెంకన్న

1 గిరిజనులకు అందాల్సిన ఆర్థిక సహాయ పథకాలు అందని ద్రాక్షలుగా మారాయి. వారి సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాలపై ప్రతి మూడు నెల్లకోసారి ఐటీడీఏ పాలక మండలి సమావేశాలను నిర్వహించాలి. ఇందులో గిరిజనుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా ప్రణాళికను రూపొందించాలి. తద్వారా ప్రాధాన్యతా క్రమంలో పనుల ప్రారంభానికి పాలక మండలి సమావేశంలో నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఆయా పనులకు నిధులు విడుదల చేయాలి. కానీ.. సుమారు 38నెల్లుగా ఆ సమావేశాలనే నిర్వహించలేదు. ఇక అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేపట్టారు? సమావేశాల్లో నిర్ణయాలు తీసుకోకుండా నిధులు ఎలా విడుదల చేశారు.? ఈ విషయంలో సంబధిత ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మిన్నకుండా ఉండటంలో అర్థమేమిటి? ఇత్యాది ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పాలకులు అనుసరించిన నిర్లక్ష్యం కారణంగాగిరిజనులకు ఆర్థిక ...13లో

ప్రచారం కాదు..పని కావాలి



ఐటీడీఏ పాలక మండలి సమావేశాలను నియమం ప్రకారం నిర్వహించాలి. అభివృద్ధికి నివేదికలను రూపొందించాలి. కేటాయించిన నిధులను క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి. గరిజనులకు ఏదో చేస్తున్నామంటూ ప్రచారం చేసుకోవటంతోనే ఆగిపోతే..ఇంకా ఎన్నేండ్లెయినా గిరిజనుల బతుకుల్లో మౌలిక మార్పు రాదు.

- పూసం సచిన్ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మేం నిజాలే చెప్తాం..

మోడీనే అబద్ధాలు మానాలి

రైతు ఆత్మహత్యలను బీజేపీ పట్టించుకోలేదు

అదానీ, అంబానీ మేలుకే నల్ల చట్టాలు

ముంబయిలో విలేకరుల సమావేశంలో మోడీపై రేవంత్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే తాము నిజాలు చెబుతూనే ఉంటామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలోనే అత్యధిక రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నడూ రైతుల బాధలను పట్టించుకోలేదని విమర్శించారు. అదానీ, అంబానీలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ముంబయిలో కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్, మహారాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. మహారాష్ట్ర బీజేపీ నేతలు కొద్దిరోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ కూడా తెలంగాణలో కాంగ్రెస్ ...13లో



14 నుంచి 'ప్రజా విజయోత్సవాలు'

డిసెంబర్ 9 వరకు నిర్వహణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

గ్రూప్-4 అభ్యర్థులకు నియామకపత్రాలిస్తాం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 14 నుంచి డిసెంబర్ తొమ్మిదో తేదీ వరకు 26 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ...5లో

గుర్తుకొస్తున్నాయి...

వెంటాడుతోన్న చేదు అనుభవాలు

- పెద్ద నోట్ల రద్దుకు ఎనిమిదేండ్లు
- ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం
- వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై కోలుకోలేని దెబ్బ
- ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డ కార్మికులు



న్యూఢిల్లీ : 2016 నవంబర్ 8వ తేదీ గుర్తుందా? ఆ రోజే ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద నోట్ల రద్దును ప్రకటించారు. ఇది జరిగి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ ఆ చేదు అనుభవాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. పెద్ద నోట్ల రద్దు పేరుతో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం అంతకంటే పెద్దది అయిన రూ.2000 నోటును ప్రవేశపెట్టింది. ఇది మొదటి నుండీ విఫల ప్రాజెక్టేనని సామాజిక శాస్త్రవేత్తలు తేల్చారు. పెద్ద నోట్ల రద్దుపై అధికార పార్టీలో కానీ, చివరికి క్యాబినెట్‌లో కానీ చర్చించలేదు. ఈ ప్రాణాళికలో తప్పిదాలు ఉన్నాయని రిజర్వ్‌బ్యాంక్ డైరెక్టర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. పెద్ద నోట్ల రద్దును, దాని పరిణామాలను ఇంకా ప్రజలు మరచిపోలేదు. అవి ఇప్పటికీ వారికి చేదు జ్ఞాపకాలే. పెద్ద నోట్లను జమ చేసేందుకు లేదా మార్చుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో బ్యాంకుల వద్ద బారులు తీరారు. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి. టోకెన్ల వంటి పురాతన కరెన్సీలను ప్రవేశపెట్టారు. కొత్త కరెన్సీ నోట్ల జారీలో అవినీతి చోటుచేసుకుంది. తగిన ...14లో



రాజ్‌భవన్‌లో సమగ్ర ఇంటింటి సర్వే

గవర్నర్ వివరాలు నమోదు.. పాల్గొన్న ఉన్నతాధికారులు

వివరాలు 13లో



రుణమాఫీ కొందరికి ఆలస్యమైంది..మన్నించాలి

డిసెంబర్ 9లోగా రుణమాఫీ పూర్తి చేస్తాం

సాగు చేసేవారికే రైతుభరోసా : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-రామన్నపేట

సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ మొత్తం పూర్తి చేయలేకపోయాం.. ఆలస్యమైనందుకు రైతు సోదరులు మన్నించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం యాదాద్రిభువనగిరి ...13లో

భారత్‌లో మాంద్యం..!

పడిపోతున్న పట్టణ వినిమయం

కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం

పెరుగుతున్న కుటుంబ రుణ భారాలు

స్టాక్ మార్కెట్లు కుదేలు.. 14లో



భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్నామని బీజేపీ పాలకవర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది.

పాక్ రైల్వే స్టేషన్‌లో ఆత్మాహుతి దాడి

24 మంది మృతి..50 మందికి పైగా గాయాలు



పెషావర్ : పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో క్వెట్టా రైల్వే స్టేషన్‌లో శనివారం ఉదయం బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా 50 మందికి పైగా గాయపడ్డారు. ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చునని ప్రాథమికంగా తెలుస్తోందని క్వెట్టా పోలీస్ సీనియర్ ...13లో

రేపు సీజేఐగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా బాధ్యతల స్వీకరణ



రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం 3లో

నేటితో ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం



ఇది వాయిదాల ప్రభుత్వం

కొందరికే రుణమాఫీ చేసిన అబద్ధాల రేవంత్

ఆరు గ్యారంటీలకు అర్థం లేదు

మూసీ మురికికి కారకులు కాంగ్రెస్, టీడీపీయే

ఇప్పటికే 30శాతం వడ్లు దళారులపాలు : రైతు ధర్నాలో మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-కొల్చారం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదాల ప్రభుత్వం అయిందని, రోజుకో మాట చెబుతూ కాలం వెళ్లదీస్తుందే తప్ప రైతులకు చేసిందేమీ లేదని మాజీమంత్రి హరీశ్‌రావు ...13లో

పోస్టుమార్టం

సోషల్‌మీడియా పోస్టులపై నోటీసులు

తెలంగాణ వ్యాప్తంగా 120 మంది నుంచి వివరణ

విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు యాక్టివిస్టులు

పోస్టుతో సంబంధం లేని గ్రూప్ మెంబర్స్‌కూ పిలుపు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఏపీ ప్రభుత్వం ఇటీవల సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెట్టింది. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులపై సైబర్ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారనే కారణంతో తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన 120 మందికి ఏపీ పోలీసులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా 260 మందికి ఏపీ సైబర్ క్రైంపోలీసులు బీఎన్ఎస్ 179 నోటీసులు అందజేశారు. నోటీసులో సూచించిన తేదీన విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు రావాల్సిందిగా ఆ రాష్ట్ర పోలీసులు ఫోన్‌లు చేస్తున్నారు. రెండ్రోజులుగా విడతల వారీగా పలువురు వెళ్లి సైబర్ స్టేషన్‌లో వివరణ ఇచ్చి వస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది వివిధ వృత్తుల్లో ఉన్నారు.

జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు, చివరకు రైతులు, కూలీలకు సైతం నోటీసులు అందాయి. వీరిలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల అభిమానులు, ఆ పార్టీ వారు ఉన్నారు. కొందర్నీ ఆయా గ్రూపులకు చెందిన అడ్మిన్‌లు యాడ్ చేశారు. అయితే, వీరెవరికీ వాట్సప్ గ్రూపులో వచ్చిన పోస్టుతో సంబంధం లేదు. వీరు ఆ పోస్టు పెట్టిన గ్రూపులో ఉండటమే వీరు చేసిన నేరంగా పరిగణిస్తూ సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

ఆ పోస్టు గురించే చాలా మందికి తెలియదు

తెలంగాణ కేంద్రంగా 'వైఎస్ఆర్ సోషల్ మీడియా ఖమ్మం జిల్లా, ఆంధ్రా సింహం, జయహో జగనన్న, వైఎస్ఆర్ కుటుంబం..' తదితర నాలుగు వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. వీటిలో ఒక్కో దాంట్లో గరిష్ఠంగా 400 మంది వరకు మెంబర్స్ ఉన్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల సోషల్ మీడియా పోస్టులపై ...6లో

14 నెలలుగా ఆస్పత్రిలోనే..అయినా కేసు



ఈ ఫొటోలో ఉన్న కొల్లు వెంకటరెడ్డిది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం. మయోసైటిస్ వ్యాధితో 14 నెలలుగా హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈయన చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఎల్‌వోసీ మంజూరు చేశారు. ఆయన వాట్సాప్ గ్రూపులను చూసే పరిస్థితి కూడా లేదు. గ్రూపులో మంత్రి లోకేష్‌కు వ్యతిరేకంగా పోస్టు వచ్చిన విషయం కూడా ఇతనికి తెలియదు. అయినప్పటికీ వెంకటరెడ్డికి నవంబర్ 9వ తేదీన విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌లో హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపి, పోలీసులు ఫోన్ చేశారు. వెంకటరెడ్డి తన ఆరోగ్య పరిస్థితిని వివరించి, రాలేనని తెలిపారు. ఇలా వెంకటరెడ్డికే కాదు రాష్ట్రంలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాలకు చెందిన అనేక మందికి నోటీసులు అందడం గమనార్హం.

చైనా, ఇండోనేషియా సంబంధాల్లో కొత్త అధ్యాయం

- అధ్యక్షుడు సుబియాంటోతో జిన్‌పింగ్ భేటీ
- పలు అంశాలపై చర్చలు



బీజింగ్ : చైనా, ఇండోనేషియా సంబంధాల్లో కొత్త అధ్యాయం ఆరంభమవుతుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొ సుబియాంటోతో శనివారం జిన్‌పింగ్ సమావేశమై పలు అంశాలపై చర్చలు జరిపారు. అక్టోబరులో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సుబియాంటో జరుపుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. సంయుక్త స్వయం స్వావలంబన, సంఘీభావం, సహకారం, పరస్పర ప్రయోజనం, సమాన అవకాశాలు కోసం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు ఇండోనేషియాతో కలిసి పని చేయడానికి చైనా ఆసక్తిగా వుందని జిన్‌పింగ్ చెప్పారు. బీజింగ్, జకార్తాల మధ్య కీలమైన ఆర్థిక సంబంధాలను నెలకొన్నాయి. ఇటీవలి కాలంలో ఇండోనేషియాలో సహజ వనరుల వెలికితీతో చైనా కంపెనీలు పాలు పంచుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతమవుతున్నాయని సుబియాంటో అన్నారు. మొత్తంగా ఆసియా ప్రాంత శాంతి, సుస్థిరతలకు, ప్రజల సంక్షేమానికి, ఇరు దేశాల ప్రజల పరస్పర లబ్దికి కలిసి కృషి చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో సుబియాంటోకు జిన్‌పింగ్ స్వాగతం పలికారు. చర్చల అనంతరం ఇరు దేశాల అధికారులు పలు మెమోరాండాలపై సంతకాలు చేశారు. సముద్ర జలాల భద్రత, జల వనరుల సహకారం వంటి అంశాలపై అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. శుక్రవారం చైనా చేరుకున్న సుబియాంటో చైనా ప్రధాని లీ కియాంగ్‌తో కూడా సమావేశమయ్యారు. ఇక్కడ నుంచి ఆయన అమెరికా వెళ్లనున్నారు. అటుపై పెరూ, బ్రెజిల్, బ్రిటన్‌ల్లో కూడా పర్యటించనున్నారు.

తెలంగాణలో కుల గణనతో
అన్ని వర్గాల అభివృద్ధికి విధి విధానాలు రూపొందిస్తాం

- మోడీ జీ దేశ వ్యాప్తంగా కులగణనను ఆపలేరు
- పార్లమెంట్‌లో కులగణన ఆమోదించి 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తాం
- 'ఎక్స్' వేదికగా బీజేపీ నేతలకు రాహుల్ గాంధీ కౌంటర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ కుల గణనను ప్రారంభించిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమగ్ర డేటాను ఉపయోగించి రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొంది స్తామని వెల్లడించారు. త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుందన్నారు. ఇకపై దేశ వ్యాప్తంగా జరగబోయే కులగణనను మోడీ జీ ఆపలేరన్నారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రధాని మోడీ, బీజేపీకి రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. దేశ వ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టడం బీజేపీకి ఇష్టం లేదన్న సంగతి ఇప్పటికే ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. 'నేను మోడీ జీకి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నా. దేశవ్యాప్తంగా కుల గణనను మీరు ఆపలేరు. త్వరలో పార్లమెంట్‌లోనే కుల గణనను ఆమోదించి... రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిధిని బద్దలు కొడతాం' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సర్కార్ చేపట్టిన కులగణన సర్వే పై కాంగ్రెస్ విడుదల చేసిన హిందీ సాంగ్‌తో కూడిన వీడియోను ఈ ట్వీట్‌కు అటాచ్ చేశారు. ఇందులో తెలంగాణ గవర్నర్ బిష్ణు శర్మ డేటాను సేకరిస్తోన్న అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే జరుగుతోన్న తీరు కనిపించింది.

అమ్రాబాద్ గుత్తికోయల్ని మైదాన ప్రాంతాలకు తరలించండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పులుల సంరక్షణ కోసం అమ్రాబాద్ అటవీప్రాంతంలోని గుత్తికోయల గ్రామాలను మైదాన ప్రాంతాలకు తరలించాలని అటవీశాఖ ప్రధాన సంరక్షణాధికారి ఆర్ఎమ్ డోబ్రియల్ అధికారుల్ని ఆదేశించారు. గతంలో కవ్వాల్ టైగర్ రిజర్వులో అక్కడి గ్రామాలను ఎలాగైతే తరలించారో అదే పద్ధతిలో గుత్తికోయల్ని పంపే ఏర్పాట్లు చేయాలని చెప్పారు. దూలపల్లి తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలో ఆ శాఖ అధికారుల రెండ్రోజుల వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. అన్ని జిల్లాల సీసీఎఫ్, డీఎఫ్‌ఓ, ఎఫ్‌డీఓలు దీనిలో పాల్గొన్నారు. వారందరికీ డోబ్రియల్ దిశానిర్దేశం చేశారు. వైల్డ్ లైఫ్, క్యాంప, ఫైర్ మేనేజ్‌మెంట్, సోషల్ ఫారెస్ట్, హరిత నిధి వంటి పలు అంశాలను చర్చించారు. వచ్చే ఏడాదికి సంబంధించి ఎమ్‌జీఎస్‌ఆర్ఈజీఎస్ పథకం కింద నర్సరీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలనీ, రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు, ఎకో టూరిజం, అర్బన్ పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. జగిత్యాల, వికారాబాద్ జిల్లాల్లో నగర్ వాన్ యోజన పథకం పనుల పురోగతిని సమీక్షించారు. చెక్ పోస్టుల పనితీరు, రెగ్యులర్ పెట్రోలింగ్, బీట్ తనిఖీలపై కూడా చర్చించారు. దాడులకి సంబంధించి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఈలుసింగ్ మేరు, పీసీసీఎఫ్(అడ్మిన్) సునీతా భగవత్, సీసీఎఫ్‌లు ప్రియాంక వర్గీస్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌వన్నీ అబద్ధాలే

- మంత్రి సీతక్క ఫైర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జగిత్యాల జిల్లా తొంబరావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించి రూ.17 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కనీసం క్రాస్ చెక్ చేసుకోకుండానే మాజీ మంత్రి హరీశ్‌రావు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. దీనిపై హరీశ్‌రావు చేసిన ట్వీట్‌ను ఆమె తప్పుపట్టారు. గత నెల 19వ తేదీ మాజీ సర్పంచ్ మామిడి సత్తమ్మకు రూ.7,46,787 చెక్కు ఇవ్వగా, ఆమె అక్టోబర్ 23న డబ్బులు విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదనీ, అవి పూర్తయ్యాక బిల్లులు సమర్పించాలని కోరితే, ఇప్పటి వరకు ఆమె బిల్లులే ఇవ్వలేదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా హరీశ్‌రావు ఉనికి కోసం ట్వీట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అయితే సెంటిమెంట్ రాజకీయాలు, లేకపోతే అవాస్తవాల ప్రచారమే ఆయన నైజం అని విమర్శించారు.

సీఎం, మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను అసభ్యపదజాలంతో దూషించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆ పార్టీ ఫిర్యాదు చేసింది. కేసీఆర్‌ను ముక్కలు ముక్కలు చేస్తామంటూ వ్యాఖ్యానించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరింది.

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గ్రేటర్ హైదరాబాద్ ఇంఛార్జి దాసోజు శ్రావణ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్ గౌడ్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

మహబూబ్‌నగర్‌లో నేడు సీఎం పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఆయన హైదరాబాద్ నుంచి బయల్దేరి 12 గంటలకు ఆ జిల్లాలోని చింతకుంట మండలం అమ్మాపురంలోని కురుమూర్తి స్వామి దేవాలయానికి చేరుకుంటారు. ఆ గుడి సమీపంలో ఘాట్‌రోడ్, ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మంత్రి పొన్నంతో సర్పంచుల సంఘం భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇప్పించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ నేతృత్వంలో ప్రతినిధులు... మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డిసెంబరు నెలాఖరులోగా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. లేదంటే తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మరణం పట్ల
సీఎం, మంత్రి కొండా సురేఖ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మరణంపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కూడా జ్యోతి మరణం పట్ల సంతాపాన్ని ప్రకటించారు.

రాజీలేని ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం

- లౌకిక ప్రజాతంత్ర శక్తులు బలోపేతం కావాలి
- బూర్జువా పార్టీలకు భిన్నంగా రాజకీయ ఎజెండా
- మతతత్వాన్ని తిప్పికొడదాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



"కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక శక్తులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.. రాజీలేని ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం" అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా 20వ మహాసభ ప్రతినిధుల సభ శనివారం జడ్చర్ల పట్టణంలోని సీతారం ఏచూరి నగర్‌లో కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ స్వాగతోపన్యాసం చేశారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా.. ప్రజా సమస్యలు తీర్చే రాజకీయ ఎజెండా మన దగ్గర ఉండాలని అభిప్రాయపడ్డారు. మనువు అడుగుజాడల్లో నడుస్తూ కుల, మతాలను రెచ్చగొడుతున్న బీజేపీ విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ లౌకిక శక్తుల వైపుగాకుండా బీజేపీ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని, రాజకీయ పరిణామాలను మనం ఎప్పటికప్పుడూ గమనిస్తూనే ఉండాలని అన్నారు. బీజేపీ దాని మత వాదానికి భిన్నంగా వామపక్ష పార్టీల దగ్గర రాజకీయ ఎజెండా ఉండాలన్నారు. మతం పేరుతో బీజేపీ హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని, దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు నిధులు ఇవ్వకుండా కేంద్రం సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తున్న ఆమెరికాకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దారుణమన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మూసీ నది ప్రక్షాళన పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. గత ప్రభుత్వం రూ.25 వేల కోట్లతో ప్రక్షాళన చేయొచ్చంటే.. ఈ ప్రభుత్వం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెట్టి సుందరీకరణ చేస్తామననడం వెనుక కమీషన్ల కుట్ర దాగి ఉందని ఆరోపించారు. హైడ్రా పేరుతో హడావుడి చేస్తున్న రేవంత్‌రెడ్డి పేదల ఇండ్ల విషయంలో ఎందుకు భోరోసా ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి వంటి విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర నాయకులు వెంకట్‌రాములు, పద్మ, సీనియర్ నాయకుల ఆర్.రాంరెడ్డి, నాయకులు సత్తయ్య, జగన్, దీప్లానాయక్, కడియాల మోహన్, కురుమూర్తి, ప్రశాంత్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా సంకె రవి ఎన్నిక

నవతెలంగాణ-మంచిర్యాల



సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా మరోసారి సంకె రవి ఎన్నికయ్యారు. శుక్రవారం మందమర్రి పట్టణంలో ప్రారంభమైన జిల్లా 3వ మహాసభ శనివారం ముగిసింది.

రెండో రోజు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా సంకె రవి, కార్యదర్శివర్గ సభ్యులుగా గోమాస ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్ర పున్నం ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా బోడంకి చందు, గోమాస అశోక్, దాగం రాజారాం, దుంపల రంజిత్‌కుమార్, దూలం శ్రీనివాస్, శ్యామల, ఉమారాణి, కె.ప్రేమ్‌కుమార్, కొండగొర్ల లింగన్న ఎన్నికయ్యారు. జిల్లాలో నెలకొన్న సమస్యలు, జిల్లా అభివృద్ధికి మహాసభ పలు తీర్మానాలు ఆమోదించింది.

పీపీఈ కిట్ల కొనుగోలులో గోల్‌మాల్ నిజమే

యడ్యూరప్ప, శ్రీరాములును ప్రాసిక్యూట్ చేయండి ● విచారణ కమిషన్ సిఫారసు



బెంగళూరు : కోవిడ్ సమయంలో కర్నాటకలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం రెండు చైనా సంస్థల నుండి పెద్ద ఎత్తున పీపీఈ కిట్లు కొనుగోలు చేసింది. ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగిందని, కోట్లాది రూపాయల సొమ్ము దుర్వినియోగం అయిందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జాన్ మైకెల్ డి కన్హా నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. దీనికి బాధ్యులైన మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పను, అప్పటి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి బి.శ్రీరాములును ప్రాసిక్యూట్ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చైనా సంస్థల నుండి నేరుగా మూడు లక్షల పీపీఈ కిట్లు కొనుగోలు చేసిందని గుర్తించింది.

ఏం జరిగింది ?

రాష్ట్రానికి 12 లక్షల పీపీఈ కిట్లు అవసరమని 2020 మార్చి 18న నీడ్ అసెస్‌మెంట్ కమిటీ నిర్ణయించింది. ఏప్రిల్ ఒకటవ తేదీన సమావేశమైన ధరల నిర్ణాయక కమిటీ ఒక్కో కిట్‌కు రూ.2,117.53 ధరను నిర్ణయించింది. మూడు సంస్థల నుండి కొటేషన్లు తీసుకున్నామని, ఈ అంచనాకు అదే ప్రాతిపదిక అని పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టర్ తెలిపారు. అయితే కొటేషన్లను అధికారికంగా ఆహ్వానించలేదని విచారణ కమిషన్ గుర్తించింది. ప్రభుత్వ సేకరణలో పారదర్శకతకు సంబంధించిన 1999వ సంవత్సరపు చట్టంలోని సెక్షన్ 4 (ఎ) ప్రకారం కిట్ల కొనుగోలుకు సంబంధించి గ్లోబల్ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. అయితే అత్యవసరంగా చర్యలు చేపట్టాల్సి ఉన్నందున ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రికి నివేదించారు. వారి అనుమతితో 2020 ఏప్రిల్ 2న లక్ష పీపీఈ కిట్ల సరఫరా నిమిత్తం డీహెచ్‌బీ గ్లోబల్ హాంగ్‌కాంగ్ (చైనా) కంపెనీకి కొనుగోలు ఆర్డర్ ఇచ్చారు. ఒక్కో యూనిట్‌కు రూ.2,117.53 ధరను నిర్ణయించారు.

ఏప్రిల్ 10న మరో లక్ష పీపీఈ కిట్ల కొనుగోలుకు నేరుగా రెండు ఆర్డర్లు ఇచ్చారు. ఈసారి డీహెచ్‌బీ గ్లోబల్ హాంగ్‌కాంగ్ (చైనా)తో పాటు బిగ్ ఫార్మాస్యూటికల్స్‌కు ఆర్డర్లు వెళ్లాయి. యూనిట్ ధరను వరుసగా రూ.2104.53, రూ.2049.84గా నిర్ణయించారు. సంస్థలు పంపిన కొటేషన్లను ఏప్రిల్ 1న పరిశీలించినప్పటికీ రెండు కంపెనీల ధరల్లో వ్యత్యాసానికి కారణమేమిటో రికార్డులో నమోదు చేయలేదు. ధరల పెంపు కారణంగా రాష్ట్ర ఖజానాకు రూ.1.22 కోట్ల నష్టం వాటిల్లింది.

స్థానికుల నుంచీ కొనుగోళ్లు

స్థానిక సరఫరాదారుల నుండి పెద్ద ఎత్తున పీపీఈ కిట్లను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన దాఖలాలు ఉన్నాయని నివేదిక తెలిపింది. చైనా కంపెనీలకు కొనుగోలు ఆర్డర్ ఇవ్వడానికి ముందు, ఆ తర్వాత కూడా స్థానిక కంపెనీల నుండి కిట్లను కొనుగోలు చేశారు. ఉదాహరణకు 2020 మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం ఓ స్థానిక కంపెనీ ప్లాస్టీ సర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుండి 1.5 లక్షల పీపీఈ కిట్లను కొనుగోలు చేసింది. ఒక్కో కిట్ వెల రూ.330.40. అయితే మార్చి 27న ఈ ఆర్డర్‌కు సవరణ ఇస్తూ సేకరణ ధరను రూ.725కు పెంచారు. దీనికి సంబంధించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా కమిషన్ సిఫారసు చేసింది.

కమిషన్ ఏం చెప్పింది?

'కొనుగోళ్లు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి అనుమతి తీసుకున్నామని నమ్మించేందుకు జూలై 2న రికార్డులో ఆ విషయాన్ని ప్రస్తావించారు. అయితే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే ఆర్డర్ ఇచ్చినట్లు అంతకుముందు పంపిన నోట్స్ స్పష్టం చేస్తున్నాయి. అంటే ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని, పక్షపాతంతో నిర్ణయం తీసుకున్నారని, తప్పుడు మార్గంలో అనుమతి ఇచ్చారని స్పష్టమవుతోంది' అని కమిషన్ నివేదిక తేల్చింది. స్థానిక సరఫరాదారులకు ఐదు లక్షల కిట్లు అందించే సామర్థ్యం లేదని నోట్‌లో వివరణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి ఎంపిక చేసుకున్న సరఫరాదారులకే కాంట్రాక్ట్ కట్టబెట్టాలని నిర్ణయించారని, దానిని సమర్థించుకునేందుకే ఈ వివరణను చూపారని అర్థమవుతోందని నివేదిక తెలిపింది. 'అవసరమైన ఐదు లక్షల కిట్లను సరఫరా చేసే సామర్థ్యం స్థానిక సరఫరాదారులకు లేదని నోట్ షీట్‌లో తెలిపారు. అయితే అంత పెద్ద మొత్తంలో కిట్లను సరఫరా చేయలేమని వారు అశక్తత వ్యక్తం చేసినట్లు రికార్డులో ఎక్కడా లేదు. ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి గుర్తించిన వారి నుండి సరఫరాలు పొందడాన్ని సమర్థించుకునేందుకే ఈ వివరణలను ఇచ్చారని అర్థమవుతోంది' అని నివేదిక వ్యాఖ్యానించింది.



వర్ధమాన దేశాలకు మరింత సాయం

వాతావరణ మార్పులపై సంపన్న దేశాలకు యూఎన్‌ఈపీ సూచన

న్యూఢిల్లీ: వాతావరణ మార్పుల కారణంగా ఎదురవుతున్న సమస్యలను సమర్థవంతం గా ఎదుర్కొనేందుకు సంపన్న దేశాలు వర్ధమాన దేశాలకు మరింత ఆర్థిక సాయాన్ని అందించాల్సిన అవసరం ఉన్నదని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమానికి (యూఎన్‌ఈపీ) అడాప్టేషన్ గ్యాప్ రిపోర్టు సంబంధించిన నివేదికను సూచించింది. ఈ నివేదికను ఈ నెల 7వ తేదీన విడుదల చేశారు. ప్రస్తుతం వర్ధమాన దేశాలకు అందుతున్న సాయం, అందాల్సిన సాయం మధ్య ఏటా భారీగా వ్యత్యాసం ఉన్నదని ఆ నివేదిక ఎత్తిచూపింది. 2021లో వర్ధమాన దేశాలకు సంపన్న దేశాలు 22 బిలియన్ డాలర్లు అందించగా అది 2022 నాటికి 28 బిలియన్ డాలర్లకు పెరిగింది. పారిస్ ఒప్పందం తర్వాత ప్రతి ఏటా ఈ సాయం పెరుగుతూనే ఉన్నప్పటికీ అది చాలదని నివేదిక అభిప్రాయపడింది.

2025 నాటికి సంపన్న దేశాల సాయం 38 బిలియన్ డాలర్లకు చేరాలని గ్లాస్గో వాతావరణ ఒప్పందం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే అప్పటికి వర్ధమాన దేశాలకు కనీసం 40 బిలియన్ డాలర్ల సాయం అయినా అందాలని, వ్యత్యాసాన్ని పూడ్చాలంటే ఇది అవసరమని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెర్రస్ తెలిపారు. కాగా వర్ధమాన దేశాలపై రుణ భారం పెరిగిపోతోందని యూఎన్‌ఈపీ నివేదిక తెలిపింది. వాతావరణ మార్పులను ఎదుర్కొనే విషయంలో ప్రైవేటు పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అయితే ప్రస్తుతం అవి ఆశించిన స్థాయిలో లేవని చెప్పింది. ఆర్థిక సాయాన్ని అందుకోవడంతో పాటు సామర్థ్యాన్ని పెంచుకోవడం, సాంకేతిక బదిలీలను బలోపేతం చేసుకోవడంపై వర్ధమాన దేశాలు దృష్టి సారించాలని సూచించింది. ముఖ్యంగా ఏదో ఒక సాంకేతికతను అందిపుచ్చుకోవడం కంటే దేశ అవసరాలను గమనంలో ఉంచుకోవాలని కోరింది.

వాతావరణ మార్పుల విషయంలో 87 శాతం దేశాలు ఒకే విధానాన్ని రూపొందించుకున్నాయి. కొన్ని దేశాలకు రెండు లేదా అంతకంటే ఎక్కువ విధానాలే ఉన్నాయి. వాతావరణ మార్పులు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా అనేక సమాజాలను ధ్వంసం చేస్తున్నాయి. ముఖ్యంగా పేద దేశాలు వాటిని తట్టుకోలేకపోతున్నాయి. తుపానుల కారణంగా నివాస గృహాలు నేలమట్టం కావడం, అడవులలో కార్చిచ్చులు, భూమి కోత, కరువు కాటకాలు వంటి పరిణామాలు వాతావరణ మార్పుల కారణంగానే సంభవిస్తున్నాయని యూఎన్‌ఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంగర్ అండర్సన్ చెప్పారు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో ప్రజలు, వారి జీవనభృతి, వారు ఆధారపడే వనరులు..అన్నీ ధ్వంసం అవుతున్నాయని, దీనిపై ప్రపంచ నేతలు తక్షణమే చర్చించి చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.

క్యూబన్ల నిబద్ధత, దీక్ష ముందు ఓడిన అమెరికా సామ్రాజ్యవాదం

- ఢిల్లీ జేఎన్‌యూలో క్యూబా సంఘీభావ సదస్సులో వక్తల ఉద్ఘాటన

న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని ప్రతిష్టాత్మమైన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జేఎన్‌యూ)లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ దినమైన నవంబరు 7న క్యూబా సంఘీభావ సమావేశం నిర్వహించింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. క్యూబన్ నేషనల్ అసెంబ్లీ సభ్యుడు, క్యూబన్ ఫైవ్‌లో ఒకరైన ఫెర్నాండో గోంజాలెజ్, భారత్‌లో క్యూబన్ ఎంబసీ చార్జ్ డీ అఫైర్స్ అబెల్ డెస్పాగిన్, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, క్యూబా సంఘీభావ కమిటీ కన్వీనర్ ఎం.ఎ.బేబీ ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు.

1960ల నుంచి అమెరికా ఆర్థిక ఆంక్షల ఊబిలో చిక్కుకున్న క్యూబా ఎలా నలిగిపోతోందో వక్తలు వివరించారు. మొత్తంగా క్యూబా ఆర్థిక వ్యవస్థను, ప్రజల జీవన శైలిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ప్రజల ఇబ్బందులు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయని విమర్శించారు. అమెరికా సామ్రాజ్యవాద దురంహంకారాన్ని తీవ్రంగా ఎదుర్కొనడం ద్వారా క్యూబా ప్రతిఘటనకు ఒక చిహ్నంగా మారిందని బేబీ అన్నారు. క్యూబన్లపై అమెరికా ఆంక్షలు ఆర్థిక యుద్ధం తప్ప మరొకటి కాదని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఏ మాత్రం గౌరవించకుండా అమెరికా వ్యవహరిస్తోందన్నారు. 1992 నుంచి అత్యధిక మెజారిటీతో యూఎన్ జనరల్ అసెంబ్లీ తీర్మానాలు ఆమోదించినా వాటిని పెడచెవిన పెడుతూ వస్తోందని విమర్శించారు. తీవ్రవాద దేశాల జాబితాలో క్యూబాను చేర్చడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ క్యూబన్ల మొక్కవోని దీక్ష, ధృఢత్వాలను ప్రశంసించారు. అగ్ర రాజ్య సామ్రాజ్యవాదం ఉపయోగిస్తున్న అధునాతన ఆయుధాలు, ఆంక్షలన్నీ కూడా క్యూబన్ల నిబద్ధత, మనో ధైర్యం ముందు ఓడిపోయాయని అన్నారు. 15సంవత్సరాలు అమెరికా జైళ్లలో మగ్గిపోయిన క్యూబన్ ఫైవ్‌లో ఒకరైన ఫెర్నాండో గోంజాలెజ్ మాట్లాడుతూ, 1959లో క్యూబన్లు సాధించిన విప్లవంతో అమెరికాకు కంటి మీద కునుకు లేకుండా పోయిందన్నారు. యుద్ధం, తీవ్రవాదం వంటి మార్గాల ద్వారా క్యూబా విప్లవాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించిందని, కానీ ఓడిపోయిందని అన్నారు. క్యూబా ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ప్రజలను ఆకలిదప్పులతో, నిరాశా నిస్పృహలతో చంపేయాలని అమెరికా ప్రయత్నిస్తోందని, కానీ ఆరు దశాబ్దాలుగా ఆ కుయుక్తులను క్యూబన్లు తిప్పికొడుతున్నారని చెప్పారు. లాభాలు ఆర్జించే వ్యక్తులతో కాకుండా మానవత్వంతో కూడిన సమాజాన్ని క్యూబా విప్లవం నిర్మించిందని, అందువల్ల సామ్రాజ్యవాదుల నేరపూరితమైన ఆలోచనలేవీ అమలు కాబోవని గోంజాలెజ్ స్పష్టం చేశారు.

జార్ఖండ్‌లో ఐటీ దాడులు



- రాంచీ, జంషెడ్‌పూర్‌లలో మొత్తం తొమ్మిది చోట్ల సోదాలు
- ఇందులో సీఎం అనుచరుడి ఇల్లు కూడా..
- రాష్ట్రంలో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు
- చర్చనీయాంశంగా మారిన ఆదాయ పన్ను శాఖ చర్య

రాంచీ : జార్ఖండ్‌లో ఆదాయ పన్ను (ఐటీ) శాఖ దాడులు జరిగాయి. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రస్తుతం ఐటీ సోదాలు చోటుచేసుకోవటం రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఐటీ శాఖ ఈ దాడులు జరిపింది. ఇందులో సీఎం హేమంత్ సొరెన్ సన్నిహితుడు సునీల్ శ్రీవాస్తవకు చెందిన ఇంట్లో కూడా అధికారులు సోదాలు నిర్వహించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇదంతా పన్ను ఎగవేతకు సంబంధించిన దర్యాప్తులో భాగమని అధికారులు చెప్పారు. రాష్ట్ర రాజధాని రాంచీతో పాటు జంషెడ్‌పూర్‌లలో మొత్తం తొమ్మిది ప్రాంతాలలో ఉదయం నుంచి సోదాలు జరిగాయి. ఐటీ సోదాలు జరుగుతున్న సందర్భంగా సీఆర్పీఎఫ్ భద్రతా బృందం రక్షణను కల్పించింది. రాష్ట్రంలో అక్రమ లిక్కర్ వ్యాపారం, మైనింగ్‌కు సంబంధించి సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లు ఇటీవల ప్రారంభించిన దర్యాప్తులతో.. ఐటీ సోదాలు ముడిపడి ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి పెట్టే యత్నం : కాంగ్రెస్

ఈ ఐటీ సోదాలపై రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్ స్పందించింది. ఇవి జార్ఖండ్‌కు కొత్త కాదని తెలిపింది. "ఇది (ఐటీ దాడులు) జార్ఖండ్‌కు కొత్త కాదు. ఇవి ప్రతిపక్ష నాయకులు, వారి సిబ్బందిపై తరచూ జరిగేవే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఐటీ, ఈడీ సోదాల ద్వారా బీజేపీ తన ఉనికి చాటుకోవటానికి ప్రయత్నిస్తున్నది. ఇలాంటి చర్యల ద్వారా ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి పెట్టాలని వారు(బీజేపీ) యత్నిస్తున్నారు" అని కాంగ్రెస్ నాయకుడు రాకేశ్ సిన్హా అన్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీలు సోదాలను ఎన్నికలతో ఎందుకు ముడిపెడతారో తనకు అర్థం కావటం లేదని బీజేపీ అధికార ప్రతినిధి ప్రతుల్ షాదేయో తెలిపారు.

'బీజేపీ రాజకీయ చర్య'

భూకుంభకోణంలో మనీలాండరింగ్‌కు సంబంధించి కొద్ది నెలల క్రితం హేమంత్ సొరెన్ అరెస్టయిన విషయం విదితమే. దీంతో సీఎం పదవికి రాజీనామా చేసిన ఆయన.. ఇటీవల బెయిల్ రావటంతో తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఐటీ దాడులు జరగటం, అందులో సీఎం సన్నిహితుడి పైనా అధికారులు దృష్టి పెట్టటం కేంద్రంలోని బీజేపీ చేపట్టిన 'రాజకీయ చర్య'గా మరికొందరు విపక్ష నాయకులు, విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

రాష్ట్రంలో ఎన్నికల హీట్.. అధికారం కోసం జేఎంఎం-కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ

జార్ఖండ్‌లో ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరిగింది. ఈ తరుణంలో ఐటీ దాడులు జరగటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో ఈనెల 13న, 20న రెండు దశల్లో అసెంబ్లీ ఎలక్షన్స్ జరగనున్నాయి. ఈనెల 23న ఓట్ల లెక్కింపు జరిగి తుది ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), కాంగ్రెస్‌ల సంకీర్ణ ప్రభుత్వం తిరిగి అధికారాన్ని చేపట్టటానికి ప్రయత్నిస్తుండగా.. బీజేపీ కూడా ఎలాగైనా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి విశ్వ ప్రయత్నాలను చేస్తున్నది.

బిజినెస్

నవంబర్‌లోనూ రూ.20వేల కోట్ల ఎఫ్ఐఐలు ఔట్



ముంబయి : భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు తమ పెట్టుబడుల తరలింపును కొనసాగిస్తున్నారు. అక్టోబర్ నుంచి విక్రయాలకు దిగిన ఎఫ్ఐఐలు ప్రస్తుత మాసంలోనూ అదే బాటలో పయనిస్తున్నారు. గత నెలలో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లిన ఎఫ్ఐఐలు.. నవంబర్ మొదటి వారంలోనూ రూ.23,398 కోట్లను తరలించుకుపోయారు. కేవలం శుక్రవారం ఒక్క రోజే రూ.3,404 కోట్ల ఎఫ్ఐఐలను వెనక్కి తీసుకున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అక్టోబర్ ప్రారంభం నుంచి ఎఫ్ఐఐలు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. చైనా తీసుకున్న ఉద్దీపన చర్యల కారణంగా తమ అమ్మకాలను కొనసాగించారు. దీనికి తోడు కార్పొరేట్ ఫలితాలు నిరాశా జనకంగా ఉండటంతో క్రమంగా తమ పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు.



ఐదో వారం తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి : వరుసగా ఐదో వారంలోనూ భారత విదేశీ మారకం నిల్వలు తగ్గాయి. నవంబర్ 1తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 2.7 బిలియన్ డాలర్లు తరిగి పోయి 682.1 బిలియన్ డాలర్లకు పరిమి తమయ్యాయి. అంతకుముందు అక్టోబర్ 25తో ముగిసిన వారానికి కూడా ఫారెక్స్ నిల్వలు 3.4 బిలియన్ డాలర్లు పతనమై 634.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఫారెక్స్ రిజర్వు నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ 3.9 బిలియన్ డాలర్లు క్షీణించి 589.84 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. పసిడి నిల్వలు 1.2 బిలియన్ డాలర్లు పెరిగి 69.75 బిలియన్ డాలర్లకు చేరాయి.

కప్‌స్టోన్ సర్వీసెస్ అమ్మకాల్లో 31 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో మానవ వనరుల సొల్యూషన్స్ సంస్థ కప్‌స్టోన్ సర్వీసెస్ అమ్మకాలు 30.94 శాతం పెరిగి రూ.168 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.128 కోట్ల అమ్మకాలు జరిగాయి. క్రితం క్యూ2లో నికర లాభాలు 9.01 శాతం తగ్గి రూ.3.94 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4.33 కోట్ల లాభాలు ప్రకటించింది.

లాభాల్లోకి సిగ్నేచర్ గ్లోబల్

న్యూఢిల్లీ : రియల్ ఎస్టేట్ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో రూ.4.15 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.19.92 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. అదే సమయంలో రూ.121.16 కోట్ల మొత్తం ఆదాయం ఉండగా.. గడిచిన క్యూ2లో రూ.777.42 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఇదే సమయంలో ముందస్తు అమ్మకాలు 184శాతం పెరిగి రూ.5780 కోట్లుగా నమోదయ్యాయి.

రేపు సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతల స్వీకరణ

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం
- నేటితో ముగియనున్న సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీజేఐ చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగియనుంది. దీంతో శుక్రవారం చివరి వర్కింగ్‌డే కావడంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు నూతన సీజేఐగా సంజీవ్ ఖన్నా బాధత్యలు చేపట్టనున్నారు. సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అనంతరం సుప్రీంకోర్టుకు చేరుకోనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా... కోర్టు నెంబర్ 1లో సీజేఐగా హోదాలో కేసులను విచారించనున్నారు. కాగా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ సిఫారసుల మేరకు సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నాను నియమిస్తూ గత నెల 25న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.




మార్నింగ్ వాక్ వదులుకున్న నూతన సీజేఐ

నూతన సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా తనకు అత్యంత ఇష్టమైన మార్నింగ్ వాక్‌ను వదులుకున్నారు. భద్రతా, ఇతర కారణాల దృష్ట్యా రోజువారిగా లోధీ గార్డెన్ లో చేసే మార్నింగ్ వాక్‌కు దూరం కానున్నారు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, ఢిల్లీ యూనివర్శిటీలో లా పూర్తి చేశారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తరువాత ఏడాదినే శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. అలా సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఎదిగారు. ప్రస్తుత సీజేఐ చంద్రచూడ్, ఇతర సీనియర్ న్యాయమూర్తులతో కలిసి చారిత్రాత్మకమైన తీర్పులు ఇచ్చారు. ఇందులో ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు, ఈవీఎంల వినియోగం వంటి తీర్పులు వెలువరించారు.

రిమోలియన్ అవినాశ్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఆర్మీ కాలేజీలో చదివి వివిధ విభాగాల్లో ప్రతిభను కనబర్చిన రిమోలియన్ అవినాశ్‌కు రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు దక్కింది. హైదరాబాద్‌కు చెందిన సీహెచ్ అవినాశ్.. 2013లో డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీకి ఎంపికయ్యాడు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అర్హత పరీక్షల్లో నెగ్గి సీటును ఆర్ఐఎంసీలో సీటును పొందాడు. కాగా, 2024లో నగర శివారులోని మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటును దక్కించుకున్నాడు. ఆర్ఐఎంసీలో శిక్షణ పొందుతూనే జాతీయ స్థాయి రాష్ట్రీయ రైఫిల్ కాంపిటీషన్‌లో మంచి ప్రతిభను కనబర్చి, పతకాన్ని పొందాడు. అలాగే, వివిధ ఆర్మీ జూనియర్, సీనియర్ స్థాయి క్రీడల్లో సైతం మంచి ప్రతిభను చూపి పతకాలు సాధించాడు. కాగా, ఆర్ఐఎంసీలో చదివిన విద్యార్థులను రిమోలియన్స్‌గా పిలుస్తారు.

ఇది ఇండ్లను కూల్చడం కాదు, రాజ్యాంగపు హక్కులను కూల్చడం. విలువల్ని కూల్చడం. ప్రజాస్వామిక సంప్రదాయాన్ని కూల్చడం. ఈ కూల్చడాల వెనుక మతం, కులం ఉండటం మరింత ఘోరమైన విషయం. పై విషయాలతో పాటుగా సుప్రీంకోర్టు మరో అంశంపైనా తీవ్రంగానే స్పందించింది. గోరక్షణ పేరుతో మూక హత్యలకు పాల్పడుతున్న దళాలపై ఆందోళన వ్యక్తం చేసింది. వీరి దాడులు పెరుగుతున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయని నిలదీసింది. మోడీ అధికారంలోకి వచ్చాక, బీఫ్ తింటున్నారనే నెపంతో అక్లాక్‌ను చంపిన సంఘటన నుండి, వివిధ రాష్ట్రాలలో గోరక్షణ పేరుతో దాడులకు తెగబడటం, అరాచకం సృష్టించటం బాగా పెరిగిపోయింది. ఇది కూడా 75 ఏండ్లుగా పెంపొందించుకున్న లౌకిక విలువల్ని కూల్చడమే. ఆహారపు హక్కులను ధ్వంసం చేయటమే.



సంపాదకీయం

అధికారపు అరాచకం

రౌడీలు, గుండాలు, దొంగలు, దోపిడీదారులు మొదలైన వారు అరాచకాలకు పాల్పడటం మనకేమీ ఆశ్చర్యం అనిపించదు. ఎందుకంటే వాళ్లలా చేస్తారు కాబట్టే రౌడీలు, గుండాలు అంటున్నాం, అసలైన ఆశ్చర్యం ఏమంటే, రాజ్యాంగం ప్రకారం ఎన్నికయిన ప్రజా ప్రభుత్వాలనబడే సర్కార్లే అరాచకానికి దిగితే, ఇంకా ఎవరిదగ్గర మొరపెట్టు కుంటారు ప్రజలు! అయితే చివరికి అత్యున్నత న్యాయస్థానం దగ్గర మొరపెట్టుకోక తప్పలేదు బాధితులకు. అహం కారంతో అనేక దుర్మార్గాలకు పాల్పడతారు నియంతలు. అలాంటి అహంకారం ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రదర్శించటమే నేటి విడ్డూరం! ప్రభుత్వాలు ప్రజలవైపు నుండి ఆలోచిస్తాయని సాధారణంగా మనం భావిస్తాము. రాజ్యాంగ హక్కులను, విలువలను పాటిస్తాయనీ అనుకుంటాం! కానీ అవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నాయి? ప్రభుత్వాలలో మతవివక్షతలు, కులవివక్షతలు, కార్పొరేట్లకు వంతపాడే వివక్షతలు పెరిగిపోయి, ఈ అరాచకానికి పాల్పడుతున్నాయి.

అందుకు నిలువెత్తు ఉదాహరణే ఈ మధ్య సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికలు, తీర్పులు. గత కొంతకాలంగా ఉత్తరప్రదేశ్‌లో 'బుల్డోజర్‌రాజ్' పరిపాలన సాగుతోందన్న విషయం అందరికీ తెలుసు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని, ముఖ్యంగా ముస్లిం సమూహాన్ని, హక్కులకోసం పోరాడేవారిని టార్గెట్ చేసుకుని, వారి ఇండ్లను బుల్డోజర్‌లతో కూలగొట్టడం, అక్రమంగా నిర్మించారని ఆరోపించడం జరుగుతోంది. 2019లో ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్ గంజ్‌కు చెందిన మనోజ్ తిబ్రెవాల్ ఇంటిని కూడా ఇలానే కూలగొట్టింది ప్రభుత్వం. దానిపై అతను కోర్టుకు వెళ్లాడు. విచారించిన ధర్మాసనం సంచలనమైన వ్యాఖ్యలు చేసింది. 'ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. రాత్రికి రాత్రే బుల్డోజర్లు పంపి అక్రమ నిర్మాణాల పేరుతో ఇల్లును కూల్చివేయడం తప్పు' అని స్పష్టం చేసింది. కేవలం 3.7 చదరపు మీటర్ల స్థలాన్ని ఆక్రమించారన్న కారణంతో ఇల్లును కూల్చివేసి నందుకు, బాధితునికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. రోడ్డు విస్తరణ సమయంలో ఎలా వ్యవహరించాలో అన్ని రాష్ట్రాలకూ మార్గదర్శకాలను జారీ చేసింది. యూపీలో ఇప్పటికి 123 ఆవాసాలను కూల్చివేశారని, నోటీసు లేకుండా కేవలం చాటింపు వేసి కూల్చడం అహంకారంతో చేసిన చర్య తప్ప చట్టబద్ధమైనది కాదని, ఇది పూర్తి అరాచకమని వ్యాఖ్యానించింది.

ఇది ఇండ్లను కూల్చడం కాదు, రాజ్యాంగపు హక్కులను కూల్చడం. విలువల్ని కూల్చడం. ప్రజాస్వామిక సంప్రదాయాన్ని కూల్చడం. ఈ కూల్చడాల వెనుక మతం, కులం ఉండటం మరింత ఘోరమైన విషయం. పై విషయాలతో పాటుగా సుప్రీంకోర్టు మరో అంశంపైనా తీవ్రంగానే స్పందించింది. గోరక్షణ పేరుతో మూక హత్యలకు పాల్పడుతున్న దళాలపై ఆందోళన వ్యక్తం చేసింది. వీరి దాడులు పెరుగుతున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయని నిలదీసింది. మోడీ అధికారంలోకి వచ్చాక, బీఫ్ తింటున్నారనే నెపంతో అక్లాక్‌ను చంపిన సంఘటన నుండి, వివిధ రాష్ట్రాలలో గోరక్షణ పేరుతో దాడులకు తెగబడటం, అరాచకం సృష్టించటం బాగా పెరిగిపోయింది. ఇది కూడా 75 ఏండ్లుగా పెంపొందించుకున్న లౌకిక విలువల్ని కూల్చడమే. ఆహారపు హక్కులను ధ్వంసం చేయటమే. ప్రభుత్వాలు ప్రజల హక్కులను, ప్రాణాలను కాపాడాల్సి ఉండగా, దానికి భిన్నంగా ప్రాణాలు తీసే పాత్రను పోషించడం, హక్కులను కాలరాయడం చాలా దారుణమైన విషయం. డబుల్ ఇంజన్ సర్కార్‌ల పేరుతో బుల్డోజర్‌రాజ్ కొనసాగటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అప్పుడప్పుడైనా కోర్టులు ఇలా హెచ్చరించినపుడే ప్రభు త్వాల నిజస్వరూపాలు బయటపడుతున్నాయి. ఈ హెచ్చరికలను ప్రభుత్వాలు, నాయకులు పట్టించుకుంటాయా లేదా అనేది తేలాల్సి ఉంటుంది.

మన తెలంగాణలో కూడా ఆక్రమణల పేరుతో ఇండ్లను కూల్చేటప్పుడు ముందుగా నోటీసులివ్వడం, నిబంధనలు పాటించడం చేయాలి. పేదవారికి ప్రత్యామ్నాయాన్నీ చూపించాలి. ఏదిఏమైనా అహంకారంతో అరాచకంగా వ్యవహరించే ప్రభుత్వాల తీరును ప్రధాన న్యాయస్థానం గుర్తించి నిలదీయడం, హెచ్చరించడం మంచి పరిణామం. ఈ విషయాలను ప్రజలు అవగాహన చేసుకుని, అలాంటి ప్రభుత్వాలను ప్రజాస్వామ్య విధానం ద్వారానే కూల్చడం సరైన ప్రతిచర్య అవుతుంది.

లౌకిక విధానమే దేశానికి శిరోధార్యం



తెలకపల్లి రవి

భారతదేశంలో భిన్నమతాల ఉనికి, లౌకిక రాజ్యాంగ సూత్రాల గురించి, మతతత్వ రాజకీయ పార్టీలు ఇటీవల కాలంలో పదే పదే అనేక విధాల చర్చలు, వివాదాలు లేవనెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయ స్థానం గత నెలరోజుల్లోనూ మూడుసార్లు దీనిపై సానుకూల స్పష్టతనివ్వడం స్వాగతించదగింది. గతంలో రాజ్యాంగ పీఠిక, తర్వాత యూపీ మదరసాల చట్టం, తాజాగా ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ, ఈ మూడు కేసుల్లోనూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇదే సంకేతాలిచ్చారు. ఈ కేసుల తుది తీర్పులు రాలేదనుకున్నా రాజ్యాంగ నిర్దేశాలను మాత్రం వారు తేల్చిచెప్పారు. దక్షిణాదిన అందులోనూ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇటీవల కేవలం బీజేపీ మాత్రమే గాక దానితో జట్టుకట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వంటివారు కూడా లౌకిక సూత్రాల అన్వయం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే.వీటన్నిటి కారణంగా ఆరోగ్యకరంగా ఆలోచించేవారిలోనూ అనవసరమైన అనుమానాలు అవాంఛనీయమైన సందేహాలు లేవనెత్తే ప్రయత్నం జరుగు తున్నది. ఇలాంటి ఆలోచనా ధోరణి వున్నవారే వివిధ కారణాలతో, పేర్లతో లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించేందుకు పరిపరి విధాల ప్రయత్నం చేయడం నిత్యకృత్యంగా మారింది. సరిగ్గా ఈ కారణంగానే పదవీ విరమణ చేసిన సిజెఐ చంద్రచూడ్, రాబోయే సిజెఐ సంజీవ్ ఖన్నాలతో సహా లౌకిక విలువల విషయంలో సానుకూల వ్యాఖ్యలు, తీర్పులివ్వడం ఆసక్తికరమవుతున్నది. సరళీకరణతో సహా వివిధ విషయాల్లో వివాదాస్పదంగా, విమర్శాపాత్రంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులు దేశ భవిష్యత్తు రీత్యా కీలకమైన లౌకిక సూత్రాల వరకైనా గట్టిగా సమర్థించుతూ మాట్లాడటం మంచిదే. అదే సమయంలో పాలక వర్గాలు మతాల మధ్య సంబంధాలను తమ రాజకీయస్వార్థం కోసం ఉపయోగించుకునే తీరును కూడా ఈ కేసులు విదితం చేస్తాయి.

మదరసాల చట్టం

రాజ్యాంగం 30వ అధికరణం మైనార్టీ మతాల భాషల వారికి, సొంత విద్యా వికాసాల కోసం సంస్థలు స్థాపించుకునే అవకాశం ఇస్తున్నది. అయితే అక్కడ మత సామరస్యం కోసం విద్యాభివృద్ధి కోస ం పాఠ్యాంశాలు వుండాలని , మతపరమైన విద్యకు అవి పీఠాలు కారాదని పేర్కొంటున్నది. ఉదాహరణకు యూపీ మదరసాలు ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌ను బోధించాలని వుంది.ముస్లిం మైనారిటీల విద్యావికాసం కోసం ఏర్పాటైన మదరసాల మీద మొదటినుంచి సంఘ్‌పరివార్ దాడి చేస్తూనే వుంది.మరో వంక ముస్లిం మతఛాందసాల బోధనకు కూడా ప్రయత్నించే శక్తులు వాటి కోణంలో అవి పనిచేస్తుంటాయి. 2004 యూపీ మదరసాల చట్టం ఈ సంస్థలను నియంత్రించేందుకు కొన్ని నిబంధనలు జారీ చేసింది. వాటిని అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. ఈ చట్టం భారత రాజ్యాంగ మౌలిక స్వభావమైన లౌకికతత్వ వ్యతిరేకం గనక చెల్లదని పేర్కొంది. అయితే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం పదవీ విరమణకు ముందురోజు దీనిపై తీర్పునిస్తూ ఒక చట్టం కేవలం రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమనే కారణంతో కొట్టివేయడం సరైందికాదని, అందులోని నిబంధనలు రాజ్యాంగంతో ఎలా విభేదిస్తున్నాయో చెప్పాలని అభిప్రాయపడింది. ఆ కారణంతో హైకోర్టు మదరసాల బిల్లును కొట్టివేయడం కుదరదంది. అయితే అదే సమయంలో వాటిలో విద్య నాణ్యత గురించి తగు నిర్ణయాలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుందని, ఈ రెంటినీ వేరుగా చూడాలని స్పష్టం చేసింది. పాఠ్యాంశాలు, బోధన తీరు వంటి విషయాలల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని పేర్కొంది.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం పదవీ విరమణకు ముందురోజు దీనిపై తీర్పునిస్తూ ఒక చట్టం కేవలం రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమనే కారణంతో కొట్టివేయడం సరైందికాదని, అందులోని నిబంధనలు రాజ్యాంగంతో ఎలా విభేదిస్తున్నాయో చెప్పాలని అభిప్రాయపడింది. ఆ కారణంతో హైకోర్టు మదరసాల బిల్లును కొట్టివేయడం కుదరదంది. అయితే అదే సమయంలో వాటిలో విద్య నాణ్యత గురించి తగు నిర్ణయాలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుందని, ఈ రెంటినీ వేరుగా చూడాలని స్పష్టం చేసింది. పాఠ్యాంశాలు, బోధన తీరు వంటి విషయాలల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని పేర్కొంది.

లౌకికతత్వం వద్దా?

ముందుగా అక్టోబరు 24న కాబోయే సిజెఐ సంజీవ్‌ఖన్నా నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పీఠిక నుంచి లౌకికతత్వాన్ని తొలగించాలనే కోర్కెను తప్పుపట్టింది. బీజేపీ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, ఆ నేపథ్యంలో ప్రజాప్రయోజన వాజ్యాలు వేసే అశ్విన్ ఉపాధ్యాయ తదితరులు వేసిన పిటిషన్‌ను విచారించే సందర్భంలో తీవ్రవ్యాఖ్యలే చేసింది. 'లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగం మౌలిక స్వభావాల్లో ఒకటి. రాజ్యాంగం ఎప్పుడూ ఈ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నదని, ఈ కోర్టు అనేక తీర్పుల్లో చెప్పింది. సమానత్వహక్కు, రాజ్యాంగం మూడో భాగంలో పేర్కొన్న సౌహార్దత అనే పదం, హక్కులు చూస్తే లౌకికతత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమని స్పష్టంగా తెలుస్తుంది' అని జస్టిస్ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరిషత్తు చర్చలలో ఈ పదం లేదనీ,1976లో లౌకికతత్వం,సోషలిజం అనే పదాలను 42వ సవరణ ద్వారా చేర్చారని పిటిషనర్లు వాదించారు. అయితే రాజ్యాంగ చర్చల సమయానికి మనకు ఫ్రెంచి రాజ్యాంగ నమూనా మాత్రమే వుందని, తర్వాత కాలంలో మన స్వంత నమూనా రూపొందించు కోగలిగామని జస్టిస్ ఖన్నా వివరించారు.ఇతర హక్కులు కూడా జోడించి మనం దాన్ని సమతుల్యం చేశామన్నారు. 'మీరు భారతదేశం లౌకిక దేశంగా ఉండాలనుకోవడం లేదా?' అని ప్రశ్నించారు. దేశం లౌకిక దేశంగానే ఉండాలని, అయితే ఈ పదాన్ని చేర్చడాన్ని మాత్రమే తాము సవాల్ చేస్తున్నామని పిటిషనర్లలో ఒకరైన బలరాంసింగ్ తరపున హాజరైన విష్ణుశంకర్‌జైన్ వాదించారు. అయితే సామ్యవాదం, లౌకికతత్వం అనే పదాలకు మనం ఇచ్చుకున్న అర్థం వేరని న్యాయమూర్తులు జవాబిచ్చారు. సమాన అవకాశాలు, దేశంలో సంపదను సమానంగా పంపిణీచేయడం అన్న అర్థంలో కూడా తీసుకోవచ్చని జస్టిస్‌ఖన్నా అన్నారు. ఆ రెండు పదాలు మన రాజ్యాంగ మౌలిక స్వభావంలో భాగమని కోర్టులు పదేపదే ప్రకటించాయని గుర్తు చేశారు. 1949 నవంబరు 26న ఆమోదించిన పీఠిక ప్రకారం భారత ప్రజలు సోషలిస్టు లౌకిక రిపబ్లిక్‌గా అంగీకరించారని చెప్పడం తప్పవుతుందని స్వామి వాదించారు.వాటిని 1976లో కలిపారు గనకనే ప్రత్యేకంగా బ్రాకెట్లలో వుంచారని సమైక్యత, సమగ్రత అనే పదాలు కూడా సవరణతోనే చేర్చారని జస్టిస్‌ఖన్నా చెప్పారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తికాలేదు గానీ ముందే స్పష్టంగా చెప్పడం ద్వారా న్యాయ మూర్తులు తమ ఆలోచనను వ్యక్తం చేశారనుకోవచ్చు

అక్టోబరు 24న కాబోయే సిజెఐ సంజీవ్‌ఖన్నా నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పీఠిక నుంచి లౌకికతత్వాన్ని తొలగించాలనే కోర్కెను తప్పుపట్టింది. బీజేపీ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, ఆ నేపథ్యంలో ప్రజాప్రయోజన వాజ్యాలు వేసే అశ్విన్ ఉపాధ్యాయ తదితరులు వేసిన పిటిషన్‌ను విచారించే సందర్భంలో తీవ్రవ్యాఖ్యలే చేసింది. 'లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగం మౌలిక స్వభావాల్లో ఒకటి. రాజ్యాంగం ఎప్పుడూ ఈ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నదని, ఈ కోర్టు అనేక తీర్పుల్లో చెప్పింది. సమానత్వహక్కు, రాజ్యాంగం మూడో భాగంలో పేర్కొన్న సౌహార్దత అనే పదం, హక్కులు చూస్తే లౌకికతత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమని స్పష్టంగా తెలుస్తుంది' అని జస్టిస్ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్యానించారు.



ఆలీఘర్ విశ్వవిద్యాలయం కేసు

ఇక సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ చివరి ఘట్టంలో ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం (ఎంఎంయు) తీర్పు వెలువడింది.ఈ విశ్వవిద్యాలయం మైనార్టీ సంస్థనా, కాదా?అన్నదే ఇక్కడ వివాదం, బ్రిటిష్ పాలకుల హయాంలో చట్టం ద్వారా ఏర్పడింది గనక ఎఎంయు మైనార్టీ సంస్థ కాదనేది పిటిషనర్ల వాదన. ఈ కేసు దీర్ఘకాలంగా వాయిదా పడుతున్నది, చాలా చరిత్ర కూడా వుంది.స్వాతంత్ర్య పోరాట కాలంలో 1877లో సయ్యద్ అహ్మద్ ఖాన్ మహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజీ పేరిట దీన్ని ఏర్పాటు చేశారు.1920లో దాన్ని కేంద్ర చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. స్వాతం త్రానంతర కాలంలో ప్రతిష్టాత్మక విద్యాలయంగా ఆలీఘర్ విశ్వవిద్యాలయం విస్తరించింది. అయితే ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని మైనార్టీ సంస్థగా పరిగణించడం చెల్లదని 1967లో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఎస్‌అజీజ్ వర్సెస్ కేంద్రం కేసులో తీర్పునిచ్చింది. ఎమర్జన్సీ ఓటమి తర్వాత తిరిగొచ్చిన ఇందిరాగాంధీ 1981లో దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా ప్రకటిస్తూ సవరణ చేసింది. అయితే అదే సమయంలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశం వుంటుందని ఆ చట్టం పేర్కొంది.ఈ సవరణను 2006లో అలహాబాదు హైకోర్టు కొట్టివేసింది, అప్పటి యుపిఎ ప్రభుత్వం ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది. 2009లో ఎంఎంయు యాభై శాతం పీజీ సీట్లను ముస్లింలు రిజర్వు చేస్తూ కేంద్రం నిర్ణయించడం చర్చకు దారితీసింది. దీర్ఘకాల చరిత్ర గల కేంద్ర విశ్వవిద్యాలయంలో ఈ విధంగా మత ప్రాతిపదికన రిజర్వే షన్లు కల్పించడం సరికాదని లౌకికవాదులు భావించారు. 1967 తీర్పు ప్రకారమైతే ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీ, వెల్లూరు మెడికల్ కాలేజీ వంటి చాలా మైనార్టీ సంస్థల ఉనికికి ముప్పు కలుగుతుందంటూ కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే 2016లో మోడీ ప్రభుత్వం మైనార్టీ హోదాపై వైఖరి మార్చుకుంది దీనిపై విచారణలో సుప్రీం కోర్టు 2019లో ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి అప్పగించింది. ఇప్పుడు 4-3 తేడాతో వెలువడినతీర్పు 1967నాటి తీర్పును కొట్టివేసింది.

కేవలం కేంద్రచట్టం ప్రకారం ఏర్పడిందనే కారణంతో- మైనార్టీ పెద్దలు ఏర్పాటు చేసిన సంస్థ మైనార్టీ స్వభావం కోల్పోదని తేల్చింది. మైనార్టీల హక్కులకు సంబంధించిన 30వ అధికరణం లౌకిక విద్యకు కూడా వర్తిస్తుందని తీర్పు రాసిన సిజెఐ చంద్రచూడ్ పేర్కొన్నారు.30(10) అధికరణం వివక్షకు వ్యతిరేకం గానూ,ప్రత్యేక హక్కుల కోసమూ ద్విముఖ స్వభావం కలిగి వుంటుందన్నారు.అయితే తాము తమ సంస్కృతిని కాపాడుకోవడానికే దాన్ని ఏర్పాటు చేశామనేది మాత్రం ఆ వర్గానికి చెందిన వారే చెప్పవలసి వుంటుందని, ఇందుకోసం అప్పటి ఉత్తర ప్రత్యుత్తరాలు, పత్రాలు పరిశీలించాలని ధర్మాసనం అభిప్రాయపడింది. సంస్థ ఏర్పాటు తర్వాత నిర్వహణ ఎవరి చేతుల్లోకి వెళ్లింది? ఈ ప్రకారం ఎఎంయుకు మైనార్టీ హోదా వుంటుందా, లేదా? అనేది సాధారణ ధర్మాసనం నిర్ణయించాలని నిర్దేశించారు. అంటే ఈ కేసులో తుది నిర్ణయం జరగాల్సి వుంటుందన్నమాట. (అదే సమయంలో ముగ్గురు న్యాయమూర్తులు ఇందుకు భిన్నంగా మైనార్టీ తీర్పులిచ్చారు) సుప్రీంకోర్టు తీర్పుపై అలీఘర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నైమా ఖటూన్, అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు హర్షం వెలిబుచ్చాయి. తమ మైనార్టీ హోదాను కాపాడుకోవడానికి అవసరమైన పత్రాలు తమ దగ్గర వున్నాయని అన్నారు. మరో వంక బీజేపీ నాయకులు ఈహోదా సమస్య విచారణకు వచ్చినపుడు కేంద్రం తన వైఖరిని కచ్చితంగా చెబుతుందని ప్రకటించారు. జెఎన్‌యు వంటి చోట్ల నిర్బంధానికి పాల్పడిన కేంద్రం ప్రతి సందర్భంలోనూ ఎంఎంయును వివాదాస్పదం చేస్తూ బీజేపీ-ఆరెస్సెస్‌లు మత వివాదాలు రెచ్చగొట్టడానికి సహకరించింది. మొత్తంగానే యుజిసి నిధులు కోతకోయడంతో పాటు ఈ విశ్వవిద్యాలయానికి మరింత ఇబ్బందులు కలిగించింది. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు మళ్లీ ఈ అంశాన్ని ఎప్పుడు ఏ విధంగా విచారిస్తుందనేది ఒకటైతే, బీజేపీ- ఆరెస్సెస్‌ల పాత్ర ఎలా వుంటుందనేది చూడాల్సిందే. మౌలికంగా లౌకికతత్వ సూత్రాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నొక్కిచెప్పడం మంచిదైనా, తుది వాక్యం చెప్పబడలేదని గుర్తుంచుకోవలసి వుంటుంది. ■

మత ప్రాతిపదికపై దేశ నిర్మాణమా? ప్రశ్నించిన మౌలానా




ఎస్. వినయ కుమార్
9989718311

"మనల్ని ఈ దేశంలో ఉండనిచ్చారు. కనుక మనం ఈ దేశ రక్షణ కోసం పోరాడాలి." ఇదొక షార్ట్ ఫిలింలోని డైలాగ్. మృత్యుశయ్య పైనున్న తండ్రి, సైన్యంలో పనిచేసే కొడుక్కి ఇచ్చే సందేశం. హిందువులు భారతదేశంలో ఉండాలి. ముస్లింలు పాకిస్తాన్ వెళ్లాలన్న భావనలోంచి వచ్చిన డైలాగ్ అది. భారతదేశం కేవలం హిందువుల దేశం అన్న అవగాహన రాజ్యాంగ విరుద్ధమని ఆ షార్ట్ ఫిలిం తీసిన వారికి చెప్పినప్పుడు, అవునా! మాకు తెలియదే అంటూ ఆశ్చర్యపోయారు. సంఘ్‌పరివార్ దుష్ప్రచారం వల్ల చాలామంది, ప్రత్యేకించి యువత ఈ తప్పుడు అవగాహనతో ఉన్నారు. పాకిస్తాన్ మాత్రమే మత ప్రాతిపదికన ఏర్పాటయిందని వారికి తెలియదు. బ్రిటిష్ పాలకుల దుష్ట పన్నాగం వల్ల, వారి ప్రోద్బలంతో సాగిన మత విద్వేష ప్రచారం వల్ల జాతీయోద్యమ నాయకులు దేశ విభజనను ఆపలేకపోయారు! స్వాతంత్ర్యమా? దేశ విభజనా? అన్న ప్రశ్న వలస పాలకుల నుండి వచ్చిపడింది. సావర్కర్, గొల్వాల్కర్, మహ్మద్‌అలీ జిన్నాల రెండు జాతుల వాదనను కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించపోయినా ఆ వాదనే దేశ విభనకు కారణమైంది.

విభజన కోసం పట్టుపట్టిన జిన్నా ఒక రాజకీయ నాయకుడు, మతం పట్ల ఆసక్తి లేనివాడు. ఆహార్యంలో, ఆలోచనల్లో ఆంగ్లేయుడు. కాగా ఆనాటి కాంగ్రెస్ ముఖ్య నాయకుల్లో ఒకరైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ పండితుడు. పాకిస్తాన్ ఏర్పాటును ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మత ప్రాతిపదిక పై దేశ సరిహద్దులు నిర్ణయించరాదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అలా చేయడం ఖురాన్‌కు వ్యతిరేకం అన్నారు. మౌలానా నవంబర్ 11, 1888లో మక్కాలో పుట్టారు. ఆయన తండ్రి ప్రముఖ ఇస్లామిక్ పండితుడు, బెంగాల్ నుండి 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా మక్కా వెళ్లి స్థిరపడ్డారు. మౌలానాకు బాల్యంలో ఆయనే చదువు చెప్పారు. ఆ తర్వాత వివిధ సబ్జెక్టుల్లోని పండితులు చదువు చెప్పారు. మౌలానా ఇండియాకు వచ్చి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. అరబీతో పాటు ఇంగ్లీషు, పార్సీ, ఉర్దూ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం గడించాడు. కలకత్తా నుండి ఉర్దూలో 'అల్ హిలాల్' వార పత్రిక నడిపారు. అది స్వాతంత్ర్య పోరాటానికి మద్దతునిస్తూ, హిందూ ముస్లిం ఐక్యతను ప్రబోధించేది. బ్రిటిష్ పాలకులు ఆ పత్రికను మూయించారు. స్వాతంత్ర్యం తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా ఉంటూ యుజిసి, ఐఐటి, ఐసిఎస్ఆర్ వంటి ఎన్నో గొప్ప సంస్థలను విశ్వవిద్యాలయాలను నెలకొల్పి దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారు. ఆధునిక విద్యావ్యాప్తికి కృషి చేశారు. పలు పుస్తకాలు రాశారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ప్రకటించింది. మౌలానా అంటే పండితుడు కాగా ఆజాద్ (స్వాతంత్ర్యం) ఆయన కలం పేర్లు.

యునైటెడ్ ప్రావిన్స్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయిన మౌలానా సభ ఏర్పాటు చేసిన ఐదు కమిటీల్లో చురుకైన పాత్ర పోషించారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వ హించారు. రౌండ్ టేబుల్ సమావేశంలోనూ, బ్రిటిష్ పాలకులతో పలుదశల్లో జరిగిన చర్చల్లోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించారు. పాకిస్తాన్ ఏర్పడటానికి ముందు 1946లో లాహోర్ నుండి వెలువడే ఉర్దూ పత్రిక 'చట్టాన్' కు ఇంటర్వ్యూ ఇస్తూ పాకిస్తాన్ ఏర్పడితే అది ఎంతటి దుస్థితిలోకి దిగజారుతుందో చెప్పారు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకొంటే ఆయన చెప్పిందే నిజమైంది. "పాకిస్తాన్ ఏర్పడినా దాని తూర్పు భాగం (ప్రస్తుతం బంగ్లాదేశ్) దాని వెంట ఉండదు. అసమర్థ పాకిస్తాన్ పాలకులు దేశాన్ని సైనిక నియంతృత్వం వైపు తీసుకెళ్తారు. పాకిస్తాన్ ఏర్పాటుతో ముస్లింలకు గాని ఇస్లాంకు గానీ ఏ ప్రయోజనముండదు. పాకిస్తాన్ డిమాండ్ రాజకీయపరమైందే తప్ప మతపరమైంది కాదు. మతం ఆధారంగా దేశాల సరిహద్దులు నిర్ణయించేట్ల యితే ఇస్లాం ఇండియాలోకి ప్రవేశించేదే కాదు." అని మౌలానా చెప్పారు.

మతం నమ్మకంపై తప్ప వంశపారంపర్యంగా రాకూడదని ఆయన అభిప్రాయం "యూదులు, పార్సీలు, హిందులవుల తరహాలో భారతీయ ముస్లింలు కూడా ఇస్లాంను వారసత్వంతో సంక్రమించేదిగా మార్చారు. పాకిస్తాన్ ఏర్పడితే అది మత స్వభావం గల ఘర్షణలను నిరంతరం ఎదుర్కొంటుంది. ఈరోజు చాలామంది ఉలేమాలు జిన్నా వెంట ఉన్నారు. అన్ని యుగాల్లో, అన్ని కాలాల్లో ఉలేమాలు ఇస్లాంకు తలవంపులే తెచ్చిపెట్టారు." అని విమర్శించేవారు.



బీజేపీ బలపడగానే కాంగ్రెస్ చాటున ఉన్న మతతత్వ వాదులు బీజేపీలోకి జంప్ చేశారు. విడ్డూరమేమిటంటే ముస్లిం ప్రముఖులు కూడా అదే పని చేశారు. వరుసకు మౌలానా మునిమనవరాలైన రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షురాలు నజ్మా హెప్తుల్లా. కాంగ్రెస్ ఎంపీ ఎంజె అక్బర్, మరో నాయకుడు ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదవుల కోసం బీజేపీలో చేరారు. 'చట్టాన్' ఇంట ర్వ్యూను వెతికి పట్టుకొని నేటితరం ముందుంచిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇప్పుడు కేరళ గవర్నర్‌గా ఉంటూ బీజేపీకి పనిముట్టుగా మారి కేరళ ప్రభుత్వానికి పదే పదే మోకాలడ్డుతున్నారు. వివిధ సందర్భాల్లో ఎస్‌పి, బిఎస్‌పి, జెడియు, జెడిఎస్, అకాలీదళ్, వైసిపి, తెలుగుదేశం, జనసేన, ఏఐడిఎంకె వంటి పార్టీలు కూడా అవకాశవాదంతో బీజేపీ కొట్టం కింద చేరిన సందర్భాలున్నాయి.

"పాకిస్తాన్ ఏర్పాటు ముస్లింలకు మంచి చేసేదే అయితే నేను కూడా పాకిస్తాన్ ఏర్పాటును సమర్థించే వాణ్ణి. నేను పాకిస్తాన్ డిమాండ్ వెనుక ఉన్న ప్రమాదాన్ని స్పష్టంగా చూస్తున్నాను. ఆ దుష్ట సంకల్పం పాకిస్తాన్నే కాదు, భారతదేశానికి కూడా నష్టం చేస్తుంది. దేశంలోని ముస్లింలంతా పాకిస్తాన్ వెళ్తే అక్కడ చోటే ఉండదు. పశ్చిమ పాకిస్తాన్ లో హిందువులు ఉండలేరు. వారిని బయటికి నెట్టేస్తారు. లేదా వారే బయటికొస్తారు. దాని దుష్ఫలితాలు ఇండియాలో కన్పిస్తాయి." ఆయన చెప్పారు.

దేశ విభజన తర్వాత ఇండియాలో ఉండే ముస్లింలు ఇబ్బందుల పాలవుతారని మౌలానా అభిప్రాయ పడ్డారంటే అందుకు ఒక సెక్షన్ కాంగ్రెస్ నాయకులపై ఆయనకు నమ్మకం లేకపోవడమే కారణమని భావించవచ్చు. కాంగ్రెస్ నాయకత్వం అవకాశవాదంతో మత శక్తులతో పలు సందర్భాల్లో రాజీపడింది. మత సామరస్యం మీద పైపై మాటలు తప్ప నిర్దిష్ట వైఖరి కాంగ్రెస్ దగ్గర లేకుండా పోయింది. బీజేపీ బలపడగానే కాంగ్రెస్ చాటున ఉన్న మతతత్వ వాదులు బీజేపీలోకి జంప్ చేశారు. విడ్డూరమేమిటంటే ముస్లిం ప్రముఖులు కూడా అదే పని చేశారు. వరుసకు మౌలానా మునిమనవరాలైన రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షురాలు నజ్మా హెప్తుల్లా. కాంగ్రెస్ ఎంపీ ఎంజె అక్బర్, మరో నాయకుడు ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదవుల కోసం బీజేపీలో చేరారు. 'చట్టాన్' ఇంట ర్వ్యూను వెతికి పట్టుకొని నేటితరం ముందుంచిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇప్పుడు కేరళ గవర్నర్‌గా ఉంటూ బీజేపీకి పనిముట్టుగా మారి కేరళ ప్రభుత్వానికి పదే పదే మోకాలడ్డుతున్నారు. వివిధ సందర్భాల్లో ఎస్‌పి, బిఎస్‌పి, జెడియు, జెడిఎస్, అకాలీదళ్, వైసిపి, తెలుగుదేశం, జనసేన, ఏఐడిఎంకె వంటి పార్టీలు కూడా అవకాశవాదంతో బీజేపీ కొట్టం కింద చేరిన సందర్భాలున్నాయి.

పశ్చిమ పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ మధ్య ఎలాంటి సామీప్యత లేదు. రెండు దేశాల ప్రజలు తమను తాము ముస్లింలనుకోవడం మినహా ఇద్దరిని కలిపి ఉంచగలిగేదీ లేదు తూర్పు పాకిస్తాన్ తనతో ఉన్నంత వరకు ఏదోలా గడుస్తుంది కానీ అది విడిపోగానే పశ్చిమ పాకిస్తాన్ అంతర్గత కలహాల్లో కూరుకుపోతుంది." అని మౌలానా హెచ్చరించారు. పాకిస్తాన్ ఏర్పాటుతో భారతదేశంలో ముస్లిం లీగు కథ ముగుస్తుందని మౌలానా భావించారు. కానీ ఏదో ఒక పేరుతో అది కొన్ని ప్రాంతాల్లోనయినా నిలదొక్కుకుంటుందని ఆయన అంచనా వేయలేదు. హిందూ మతశక్తులు ఎదగాలంటే ముస్లిం మతశక్తుల ఉనికి ఎంతో అవసరం కదా! ముస్లిం రాజులను కూడా ఆయన ఘాటుగా విమర్శించారు.

"నవాబులకు ఇస్లాం పట్ల నిబద్ధత లేదు. ఇస్లాంతో వారికున్నది నామమాత్ర సంబంధమే. భారతీయ ముస్లింలు ఎవరికైనా రుణపడి ఉన్నారంటే అది సూఫీలకు మాత్రమే. రాజులు, నవాబులు చాలామంది సూఫీల పట్ల క్రూరంగా ప్రవర్తించారు. చాలామంది నవాబులు తమ చుట్టూ ఉలేమా గుంపులను సృష్టించుకున్నారు. ఇస్లాం విలువలకు, దాని నైతికత వ్యాప్తికి ఉలేమాలే అడ్డుగోడలుగా నిలిచారు.

"పాకిస్తాన్ కోసం డిమాండ్ చేయడమంటే ముస్లింలను దేశం నుండి తరిమేయాలనే వారి కోరిక నెరవేర్చినట్లే. 1940లో జిన్నా పాకిస్తాన్ కోసం డిమాండ్ చేశారు.ముస్లింలు విశ్వజనీన సందేశాన్ని తీసుకెళ్లే వారు, ముస్లింలు తమని తాము రాడికల్ గ్రూపుగా భావించడాన్ని మౌలానా ఆక్షేపించారు."

"ఇండియాలో తాము బానిసల్లా బతకాల్సివస్తుందని ఏ ముస్లిం అయినా భయపడితే అతనికి ధైర్యం, విశ్వాసం కల్పించమని దేవుడిని ప్రార్థించవచ్చు. కానీ స్వభావరీత్యానే పిరికిపందలైతే వారిని ఏమీ చేయలేం. అలా జరిగితే మొత్తం ముస్లిం సమాజమే పిరికిగా మారిందని భావించాలి. వారు దేవుడికి కాకుండా మనిషికి భయపడుతున్నారని అనుకోవాలి." అని మౌలానా వ్యాఖ్యానించారు. ఇస్లాం విదేశీ మతం ముస్లింలు దేశం వదలి వెళ్లాలని లేదా ద్వితీయశ్రేణి పౌరులుగా జీవించాలని సంఘ్ పరివార్ చెబుతోంది. భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజకీయ పార్టీల వైఫల్యం ఇందుకు కారణమని చెప్పక తప్పదు. ముస్లింల్లో అభ్యుదయ శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకెళ్లే ప్రయత్నం జరగపోవడం కూడా ఒక పెద్ద లోపం.

బ్రిటిష్ పాలకులు కాంగ్రెస్ నాయకులను దీర్ఘకాలం జైళ్లలో ఉంచారు. దానివల్ల ముస్లింలకు జిన్నా తిరుగులేని నాయకుడు అయ్యారు. ముస్లిం లీగుతో పాటు హిందూ మహాసభపై బ్రిటిష్ పాలకులు నిర్బంధం అమలు చేయలేదు. రెండు సంస్థలు స్వాతంత్రోద్యమం నుండి దూరంగా ఉండిపోయాయి. తన పార్టీలోని సాంప్రదాయవాదుల ప్రమాదాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది. మతశక్తులకు మద్దతు ఇచ్చేవారు కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానాల్లోనే ఉన్నారు. ఈ విషయంతో దూరదృష్టిని ప్రశంసించాల్సిందే. 1931లో ఉరిశిక్షకు గురైన స్వాతంత్ర్య వీరుడు భగత్‌సింగ్ మతశక్తుల పట్ల స్పష్టమైన హెచ్చరిక చేశారు. కాంగ్రెస్‌కు మాత్రం మహాత్మా గాంధీ హత్య తర్వాతే కొంత కనువిప్పు కలిగింది. సమాజాన్ని మతతత్వం, విషతుల్యం చేసిన నేపథ్యంలో ఒక పిచ్చోడు చేసిన చర్యగా గాంధీజీ హత్యను నెహ్రూ పేర్కొన్నారు. అదే పటేల్ కూడా చెప్పారు. ప్రతి సందర్భంలోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన మౌలానా మాతృదేశంలోనే ఉందామనుకున్న ముస్లింలకు స్ఫూర్తిదాత అయ్యారు. దేశ విభజన తర్వాత కూడా ముస్లింలు దేశంలో ఉండిపోయారు. కాని ప్రధాన స్రవంతిలో భాగం కాలేక పోయారు. దానికి అవసరమైన సంస్కరణలు వారి నుండే రావాలి. ముస్లింలను రాజకీయ పార్టీలు ఓటర్లుగా కాదు దేశ పౌరులుగా చూడాలి.

(నవంబర్ 11న మౌలానా జయంతి)

గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి ఎత్తు పెంచాలి

- బ్రిడ్జి వద్ద రైతుల ధర్నా



నవతెలంగాణ-పెనుబల్లి

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి ఎత్తు పెంచాలని రైతులు ధర్నా చేశారు. బ్రిడ్జి తక్కువ ఎత్తులో ఉండటంతో పొలాలకు వెళ్లడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారంతా బ్రిడ్జి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకొని అక్కడికి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆయన గ్రీన్ ఫీల్డ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. దీంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజబోయన కోటేశ్వరరావు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు.

కల్వర్టును ఢీకొట్టిన కారు

- తల్లీ కూతురు మృతి



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రమాదవశాత్తు కారు కల్వర్టును ఢీకొట్టడంతో తల్లీకూతురు ప్రాణం కోల్పోయారు. మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం క్రాసింగ్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వరలక్ష్మి తన కూతురు అదితి, తమ్ముడు ఉదయ్‌రాంతో కలిసి కారులో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్నారు. బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాదంలో తల్లీకూతురు అక్కడికక్కడే మృతిచెందారు. డ్రైవింగ్ చేస్తున్న ఉదయ్ రాంకు తీవ్ర గాయాలయ్యాయి. ఏసీపీ మధు, సీఐ శ్రీను, ఏఎస్ఐ శంకర్ రావు సంఘటనా స్థలానికెళ్లి పరిశీలించారు. ఉదయ్‌రాంను కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై ఏఎస్ఐ శంకర్‌రావు కేసు నమోదు చేయగా.. సీఐ శ్రీను దర్యాప్తు చేపట్టారు.

యువకుడి వేధింపులతో మహిళ ఆత్మహత్య

- ఎర్రవల్లిలో సంఘటన
- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- గ్రామస్తుల ధర్నా.. సర్దిచెప్పిన పోలీసులు



నవతెలంగాణ-మర్కుక్

యువకుడు లైంగిక వేధింపులకు మానసికంగా కుంగిపోయిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఇద్దరు పిల్లలు తల్లిని కోల్పోయి అనాథలయ్యారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో జరిగింది. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఇస్తారి రమేశ్‌కు, కామారెడ్డికి చెందిన ప్రియాంకతో మూడు సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు భవ్యశ్రీ(2), శరణ్య (5 నెలలు) సంతానం. కొన్ని నెలల కిందట అదే గ్రామానికి చెందిన కుంట భాస్కర్ ప్రియాంకతో పరిచయం పెంచుకున్నాడు. అప్పటి నుంచి లైంగికంగా వేధించాడు. దాంతో మానసికంగా కుంగిపోయిన ఆమె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ ఘటనా స్థలానికెళ్లి పరిశీలించి.. పంచానామా నిర్వహించి మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.తల్లి ఆత్మహత్య చేసుకోవటంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. ప్రియాంక మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి బంధువులు, గ్రామస్తులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా కల్పించడంతో ఆందోళన విరమించారు. పోలీసుల బందోబస్తు మధ్య ప్రియాంక అంత్యక్రియలు నిర్వహించారు.

టెట్‌కు 6,888 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రాష్ట్రవ్యాప్తంగా 6,888 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 2,317 మంది, పేపర్-2కు 3,950 మంది, రెండింటికీ 621 మంది కలిపి మొత్తం 6,888 మంది దరఖాస్తు చేశారని వివరించారు. శుక్రవారం 775 మంది, శనివారం ఒక్కరోజే 6,113 మంది దరఖాస్తు చేసిన వారిలో ఉన్నారని తెలిపారు. టెట్ దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 20 వరకు ఉన్న విషయం తెలిసిందే. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

టీజీపీఎస్సీకి 142 పోస్టులు మంజూరు

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ని బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా 142 పోస్టులను మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం ఉత్తర్వులు (జీవోనెంబర్ 134) విడుదల చేశారు. అదనపు కార్యదర్శి పోస్టులు ఒకటి, జాయింట్ సెక్రెటరీ పోస్టులు రెండు, డిప్యూటీ సెక్రెటరీ పోస్టులు ఐదు, అసిస్టెంట్ సెక్రెటరీ పోస్టులు ఐదు, సెక్షన్ ఆఫీసర్ పోస్టులు ఎనిమిది, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 31, జాయింట్ అసిస్టెంట్ పోస్టులు 41, డీఎస్పీ పోస్టులు ఒకటి, చీఫ్ అనలిటికల్ ఆఫీసర్ పోస్టులు ఒకటి, అనలిటికల్ ఆఫీసర్ పోస్టులు రెండు, డిప్యూటీ అనలిటికల్ ఆఫీసర్ పోస్టులు నాలుగు, అసిస్టెంట్ అనలిటికల్ ఆఫీసర్ పోస్టులు ఎనిమిది, లా ఆఫీసర్ పోస్టులు ఒకటి, ప్రొఫెసర్ పోస్టులు మూడు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఒకటి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఐదు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ పోస్టులు రెండు, ప్రాజెక్టు మేనేజర్ పోస్టులు ఒకటి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పోస్టులు ఒకటి, ప్రోగ్రామర్ పోస్టులు ఐదు, జూనియర్ ప్రోగ్రామర్ పోస్టులు ఎనిమిది, స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులు నాలుగు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులు రెండు చొప్పున మొత్తం 142 పోస్టులను మంజూరు చేశామని తెలిపారు. ఇందులో డిప్యూటేషన్, పదోన్నతి ద్వారానే ఎక్కువ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల్లో 26తోపాటు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 41 మాత్రమే నేరుగా భర్తీ చేయాలని తెలిపారు.

న్యూజిలాండ్ చేరుకున్న స్పీకర్ బృందం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కామన్వెల్త్ 67వ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఆస్ట్రేలియా సిడ్నీ వెళ్లిన తెలంగాణ శాసనసభా బృందం శనివారం న్యూజిలాండ్‌కు చేరుకుంది. న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆక్లాండ్‌లో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రవాసీలు రాంమోహన్, కళ్యాణ్‌రావు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాలతో వారిని సన్మానించారు.

14 నుంచి 'ప్రజా విజయోత్సవాలు'

(మొదటిపేజీ తరువాయి)



పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేని ఎన్నో విప్లవాత్మక, ఊహకందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమాలను షోకేస్ చేస్తూ, ప్రభుత్వ విజన్‌ను తెలియచేసేలా రూపొందిస్తున్నామని వివరించారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళాశక్తి తదితర పథకాలతోపాటు, ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చైతన్య పరుస్తామని చెప్పారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇచ్చామనీ, దాదాపు రూ.18 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడంతోపాటు మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. మూతపడిన కమలాపూర్ రేయన్స్ పరిశ్రమను రూ.నాలుగు వేల కోట్లతో పునరుద్ధరించబోతున్నామని అన్నారు.

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రారంభమయ్యే ఈ ప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని భట్టి చెప్పారు. చివరి రోజైన డిసెంబర్ తొమ్మిదిన హైదరాబాద్ నగరంలో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, బాణాసంచా ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్దఎత్తున ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-4 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తామన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన తదితర కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవిగుప్తా, క్రిస్టినా జెడ్ చోంగ్తు, ఎం శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్ సంపదను దోచుకున్నది

- రాష్ట్రాన్ని నిమ్మకాయలా పిండేసింది
- పేద రాష్ట్రాల వెన్నెముకను విరిచేసింది : బీజేపీపై సీఎం హేమంత్ సొరెన్ ఆగ్రహం
- కాషాయపార్టీ చర్యలు అనుమతించకూడదని పిలుపు



రాంచీ : బీజేపీ తీరుపై జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆ పార్టీ జార్ఖండ్ సంపదను దోచుకున్నదనీ, గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రాన్ని నిమ్మకాయ పిండినట్టు పిండేసిందని విమర్శించారు. కాషాయపార్టీ పేద రాష్ట్రాల వెన్నెముకని విరిచేసిందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హేమంత్ సొరెన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలను తమవైపునకు తిప్పుకుని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలను సృష్టిస్తూ.. దేశ సమాఖ్య వ్యవస్థ నిర్మాణాన్ని నాశనం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'గత 20 ఏండ్లలో బీజేపీ జార్ఖండ్‌ను నిమ్మకాయలా పిండేసింది. బీజేపీ తీరును ఎండగట్టాలి. ఆ పార్టీ చేసే చర్యలకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలి. మేము ఆవుకు ఆహారం ఇస్తే.. వారు పాలు పోస్తారు. బీజేపీ చర్యలు ఇకపై అనుమతించకూడదు. ఆ పార్టీ జార్ఖండ్ సంపదను దోచుకుంది. ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉన్న జార్ఖండ్‌ను ఇప్పుడు పేద రాష్ట్రాల జాబితాలో చేర్చింది" అని ఆయన చెప్పారు. "మాకు బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్ డోలమైట్ వంటి వనరులు సమృద్ధిగా ఉన్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ విధానంతో ఆదాయ సేకరణకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఇది జార్ఖండ్ వంటి రాష్ట్రాల వెన్నెముకలను కేంద్రం విరిచేసింది. ఈ విధానంతో మా రాష్ట్రాల అవసరాలు ఏమీ తీరలేదు. ప్రధాని మోడీకి పలుసార్లు లేఖలు రాసినప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన రూ. 1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలు ఇంకా చెల్లించలేదు" అని సొరెన్ బీజేపీ, కేంద్రంపై ఆరోపణలు చేశారు."బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతుంది. హిందూ-ముస్లిం అంటూ మత విభజన సృష్టిస్తూ.. కేవలం హిందూ అజెండాతో వ్యవహరిస్తున్నది. మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలోకి వస్తుంది. బీజేపీ పాలనలో ఆరోగ్యకరమైన రాజకీయపోటీ లేకపోవడం దురదృష్టకరం" అని ఆయన అన్నారు. అభివృద్ధి, నిరుద్యోగం, ఆర్థిక శ్రేయస్సు వంటి అజెండాలు బీజేపీకి లేవు. కేవలం విభజన అనే ఒకేఒక్క అజెండానే ఉన్నది. బీజేపీ నేతలు విభజన రాజకీయాల గురించే మాట్లాడతారు. మత విద్వేషాన్ని పెంపొందించటం, హిందూ- ముస్లిం అని మత విభజనను ప్రోత్సహించడమే వారు చేసే పని" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఒక గిరిజన ముఖ్యమంత్రి ఐదేండ్ల పదవీకాలంలో ఉండటం బీజేపీ జీర్ణించుకోలేకపోతున్నది. తన ప్రభుత్వాన్ని అణగదొక్కేందుకే గడువు కంటే ముందే ఎన్నికలు నిర్వహిస్తున్నది. అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలను,ఎంపీలను తమవైపునకు తిప్పుకుని.. వారిని వెంటాడుతూ..అధికార ప్రభుత్వాన్ని పడగొట్టి.. మళ్లీ కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఎమ్మెల్యేలు, ఎంపీల పట్ల కేంద్రం ఓ పోచింగ్ మాస్టర్ (వేటాడే మాస్టర్)లా వ్యవహరిస్తున్నది. కుట్రలు, దుష్ప్రచారాలతో మా ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు వారు ప్రయత్నించారు. కానీ ప్రజల ఆశీర్వాదం మాకు ఉంది. వారి రాజకీయాలు మాపై పారలేదు" అని హేమంత్ సొరెన్ అన్నారు. ఇటీవల అసోం ముఖ్య మంత్రి హిమంత బిశ్వ శర్మ.. 'జార్ఖండ్‌లో ముస్లిం జనాభా ఎందుకు పెరుగుతుంది? రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడటమే ప్రధాన కారణం' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై హేమంత్ సొరెన్ స్పందించారు. "తమ రాష్ట్రాల్లో జరుగుతున్న వాటి గురించి ఎందుకు పట్టించుకోరు? రాష్ట్రాల రాజకీయ నిర్మాణాన్ని నాశనం చేయటానికి బయట వ్యక్తులను తీసుకువస్తారు. కొన్ని రాష్ట్రాల సీఎంలు ఇక్కడ నెలల తరబడి క్యాంపులు చేస్తారు. బూటకపు కథనాలను వ్యాప్తి చేస్తారు. వీరికి ప్రధాన ఆయుధం సోషల్‌మీడియా. దీనికోసం బీజేపీ భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. మోడీ పక్క రాష్ట్రాల సీఎంలే కాదు.. అవసరమైతే జార్ఖండ్ రాష్ట్రాల్లో గెలవటానికి విదేశాల్లో ఉన్న స్టార్ క్యాంపెయినర్స్‌ని కూడా రప్పిస్తారు. వారు అధికారంలో ఉన్న మణిపూర్ ఎందుకు అట్టుడుకు తున్నది. అక్కడెందుకు ఇప్పటికీ హింస చెలరేగుతూనే ఉన్నది. ఆ రాష్ట్రంపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? ఎందుకంటే వారు ఎక్కడికక్కడ విభజనలు సృష్టిం చటంలో బిజీగా ఉన్నారు. డబుల్ ఇంజిన్ స్థితిలో ఏం జరుగుతుందో కూడా వారు గమనించరు. వారు చెప్పుకుంటున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏం సాధించింది? విభజన, హింస తప్ప మరేమీ లేదు. జార్ఖండ్‌లోకి ముస్లింలు అక్రమంగా చొరబడు తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విస్తృతమైన ప్రచారం చేస్తున్నారు. వారు చొరబాటు పెరుగుతుందని పదేపదే చెబుతున్నారు. అలా అయితే.. దానికి ఎవరు బాధ్యత వహిస్తారని నేను అమిత్‌షాను ప్రశ్నిస్తున్నాను"అని సీఎం అన్నారు. "బీజేపీ వ్యాపారుల పార్టీ. సీబీఐ,ఈడీ కేంద్ర ఏజెన్సీలను కాషాయ దళం నియంత్రిస్తున్నది. తన స్వంత పార్టీ నేతల అవినీతిని, అక్రమాలను విస్మరి స్తున్నది. ఈ రాష్ట్రంలో యునిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అవసరం లేదు. గిరిజనులను రక్షించటానికి మాకు బలమైన నిబంధనలున్నాయి. వారు ప్రతిసారీ యూసీసీ, ఎన్నార్సీ వంటి గురించి మాట్లడతారు. కానీ సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించటంలో విఫలమయ్యారు" అని సొరెన్ తెలిపారు.

ధాన్యానికి మద్దతు ధర చెల్లించాల్సిందే

- హైబ్రిడ్ రకం సన్న ధాన్యానికి అదనంగా చెల్లించాలి : మిల్లర్ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందేనని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన సన్న ధాన్యాన్ని మద్దతు ధర రూ.2320కు తగ్గకుండా రూ.2420 ధర వరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులు అధికంగా హైబ్రిడ్ రకం సన్న ధాన్యాన్ని పండిస్తున్నారని, మద్దతు ధర కంటే ఎక్కువగా చెల్లించి కొనుగోలు చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని నాణ్యతతో తీసుకొస్తే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర అందుతుందని తెలిపారు. మిల్లుల వద్ద రైతులకు మద్దతు ధర రాకపోతే ధాన్యాన్ని ఆరబెట్టి ఐకేపీ కేంద్రాలకు తీసుకొస్తే మద్దతు ధర రూ.2320 చెల్లించడమే కాకుండా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తామని వివరించారు. ఐకేపీ కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. రైతులు కోత మిషన్లతో వరి చేలు కోయడం వల్ల ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉంటుందని, 17శాతం తేమ ఉండేలా ఆరబెట్టి ఐకేపీ కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. జిల్లాలో 340 ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఐకేపీ కేంద్రాల్లో 38వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా రూ.14కోట్లను రైతులకు చెల్లించామని వివరించారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీసీఎస్‌వో వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం హరీష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంటా సంతోష్‌రెడ్డి, బండారు కుశలయ్య పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం
13న ఢిల్లీలో ధర్నా

టీపీఆర్‌పీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టీపీఆర్‌పీఏ) అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రధాని, కేంద్ర మంత్రులు, అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గతేడాది సెప్టెంబర్ 25న రాష్ట్ర కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించామనీ, ధర్నాలు చేశామనీ, అధికారులకు వినతిపత్రాలను సమర్పించామనీ, అయినా కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదని అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం కోసం ఈనెల 13న ధర్నాను చేపట్టాలంటూ నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎన్‌సీసీపీఏ) పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. దానికి అనుబంధ సంఘమైన తాను ఆ ధర్నాను విజయవంతం చేయాలని పెన్షనర్లకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెన్షనర్ల వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరారు. ఎనిమిదో వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ కేంద్రాలను ప్రభుత్వ ప్రయివేటు పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిపై ప్రయివేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆస్పత్రుల్లో, వెల్‌నెస్ కేంద్రాల్లో నిపుణులైన వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని వెంటనే నియమించాలని టీపీఆర్‌పీఏ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల విభాగం కన్వీనర్ ఎన్ సోమయ్య చెప్పారు. సీజీహెచ్ఎస్‌కు ఉద్యోగులు ప్రతినెలా జీతంలో చందా చెల్లిస్తున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా 120 నెలల సబ్‌స్క్రిప్షన్ చెల్లించారని వివరించారు. కానీ ఇప్పుడు ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానం చేసి వైద్య సదుపాయాలను కుదించాలనే నిర్ణయాన్ని రద్దు చేయాలని సీసీజీజీఓఓ జాతీయ చైర్మెన్ వి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాప ఉపాధ్యక్షులు ఎల్ అరుణ, హైదరాబాద్ అధ్యక్షులు పి శివలింగా, నాయకులు కె వెంకయ్య, జాఫరుల్లా తదితరులు పాల్గొన్నారు.

జాతీయవాద నేత మౌలానా అబుల్ కలాం ఆజాద్

- దేశవిభజనను తీవ్రంగా వ్యతిరేకించారు
- ఆయన వేసిన పునాదుల మీదే నేటి విద్యావ్యవస్థ ఎస్వీకే వెబినార్‌లో ప్రొఫెసర్ రాం పునియాని

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతదేశ చరిత్ర, పునర్నిర్మాణంలో జాతీయవాద నేత మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర చాల గొప్పదని ఐఐటీ ముంబై విశ్రాంత అధ్యాపకులు, బహుగ్రంధరచయిత ప్రొఫెసర్ రాం పునియాని అన్నారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో 'స్వాతంత్ర్య పోరాటం, దేశ నిర్మాణంలో మౌలానా పాత్ర' అంశంపై శనివారం జరిగిన వెబినార్‌లో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ మతసామరస్యం, హిందూ ముస్లిం ఐక్యత కోసం విశేష కృషి చేశారని చెప్పారు. బహుభాషాకోవిదుడిగా ఆయన అనేక విషయాలపై పూర్తి స్పష్టతతో ఉండేవారని తెలిపారు. ఖురాన్‌లోని జిహాద్, కాఫిద్ పదాలను మంచికోసమే వినియోగించాలి తప్ప, హింసకోసం కాదని గట్టిగా వాదించేవారని పేర్కొన్నారు. కేవలం 23 ఏండ్ల వయసులోనే జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారనీ, విశేష దూరదృష్టితో మహాత్మాగాంధీ అహింసా ఉద్యమానికి ఆయన పూర్తి ఆకర్షితులు అయ్యారని చెప్పారు. ఆయన స్థాపించిన 'అల్ హిలాల్' పత్రిక ద్వారా గాంధేయవాదానికి మద్దతుగా నిలిచారన్నారు. అప్పట్లో భారతదేశంలో భారత జాతీయ, ముస్లిం జాతీయ, హిందూ జాతీయవాదాలు ఉండేవనీ, కానీ జాతీయ కాంగ్రెస్ భారత జాతీయవాదాన్ని ముందుకు తీసుకెళ్లి, ప్రజలందర్నీ ఐక్యం చేయడంలో విజయం సాధించిందనీ, దానిలో మౌలానా పాత్ర అత్యంత శక్తివంతమైందని విశ్లేషించారు. గాంధీతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్, నెహ్రూ వంటివారితో అత్యంత సాన్నిహిత్యం ఉన్నా, దేశ విభజన సమయంలో వారితో మౌలానా విభేదించారని తెలిపారు. బ్రిటీషర్లు దేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికంటే ముందు నెహ్రూ ప్రధానిగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ హోంమంత్రిగా ఉన్నప్పుడు దేశ విభజన విషయంలో మౌంట్‌బాటన్ ప్రతిపాదనను వారు అంగీకరించక తప్పలేదన్నారు. కానీ ఆ విభజనను మహాత్మాగాంధీతో పాటు తీవ్రంగా వ్యతిరేకించింది మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని స్పష్టంచేశారు. దేవుడే దేశ విభజన చేస్తే, అప్పుడు కూడా తాను దాన్ని వ్యతిరేకిస్తానని ఎలుగెత్తి చెప్పే ప్రయత్నం ఆయన చేశారన్నారు. 1941లో మరోసారి మౌలానా ఆజాద్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారనీ, క్విట్ ఇండియా నినాదాన్ని కాంగ్రెస్ నినాదంగా గుర్తింపు తేవడంలో ఆయన పాత్ర కీలకమని చెప్పారు. దాని ఫలితంగా బ్రిటీష్‌వారి ఆగ్రహానికి గురై, జైలు పాలయ్యారని తెలిపారు. బ్రిటీష్ పాలకులు దేశంలోని రాజ్యాలను ఏబీసీ కేటగిరిలుగా విభజిస్తూ, 1947లో క్రిప్స్ మిషన్‌ను అమల్లోకి తెచ్చారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే ఇక్కడి ప్రజల జీవనంలో బృహత్తరమార్పులు వస్తాయని ప్రగాఢంగా విశ్వసించారనీ, దేశ విభజన సమయంలో జరిగిన హింస పట్ల ఆయన తీవ్రంగా ఆవేదన చెందారన్నారు.

స్వాతంత్ర్యానంతర ప్రభుత్వంలో ఆయన ఉన్నత విద్యాశాఖ మంత్రిగా నియమితులయ్యారనీ, దేశంలో అక్షరాస్యత పెంచేందుకు వయోజన విద్యను ప్రవేశపెట్టి విశేష కృషి చేశారని వివరించారు. అప్పట్లోనే దేశంలో ఐఐటీలకు నిర్మాణాలకు పునాదులు వేశారనీ, విద్యా విధానం మతానికి దూరంగా ఉండాలని ప్రగాఢంగా విశ్వశించేవారని తెలిపారు. దేశ సాంస్కృతిక పరిరక్షణ కోసం ఐసీఎస్ఎస్ఆర్, యూజీసీ వంటివి ఆయన హయాంలోనే ఏర్పాటయ్యాయని చెప్పారు. మౌలానా ఆజాద్ వేసిన పునాదులు, నెహ్రూ దార్శనికతతో ఇప్పటి భారతదేశం నిర్మితమైందనీ, కానీ ఆయనకు రావల్సినంత గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ వెబినార్ సమన్వయకర్తగా వ్యవహరించగా, జగదీశ్ అనువాదం చేశారు.

అరుదైన ఘనత సాధించిన సిటీ కాలేజీ

- కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి వెల్లడి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని సిటీ కాలేజీ నాక్ అక్రెడిటేషన్‌లో భారతదేశంలోనే అత్యున్నత గ్రేడ్ పొంది అరుదైన ఘనత సాధించిన ప్రభుత్వ కళాశాలగా పేరు సాధించిందని కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాక్ బెంగళూరు శనివారం విడుదల చేసిన ఫలితాల ప్రకారం సిటీ కళాశాల 3.67 సీజీపీఏ సాధించి అరుదైన చరిత్ర స ష్టించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సంబరాలు జరిగాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మార్గదర్శనంలో, ఐక్యూఏసి సమన్వయ కర్త డాక్టర్ నీరజ కృషి, అధ్యాపక బృందం సమష్టి ప్రయత్నం, బోధనేతర సిబ్బంది సహకారం, విద్యార్థుల క్రియాశీలకమైన భాగస్వామ్యం వల్ల కళాశాల జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని సంయుక్త సంచాలకులు రాజేంద్ర సింగ్ తెలిపారు. గత ఐదేండ్లలో పాలనలో, బోధనలో, విద్యా సంస్కరణల్లో సిటీ కళాశాల మార్గదర్శకమైన ప్రమాణాలు పాటించిందని విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు. కళాశాల విద్యాశాఖ పూర్వ కమిషనర్ దార్శనికతతో తీసుకున్న నిర్ణయం ఉత్తమ ఫలితాలకు ప్రధాన కారణమని తెలిపారు. స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ కళాశాలలకు అత్యున్నత అర్హతలు కలిగిన అధ్యాపకులను బదిలీ చేయటం వల్ల పరిశోధన విభాగం పటిష్టమైందని తెలిపారు. తాము చదువుకున్న సిటీ కళాశాల దేశంలోనే ప్రతిష్టాత్మక గ్రేడ్ సాధించటం పట్ల పూర్వ విద్యార్థులుగా సంతోషపడుతున్నామని ఆచార్య హరగోపాల్, డాక్టర్ విద్యాధర్ భట్, అనంత మోహన్ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా, బిల్డింగ్ ఇంచార్జీ డాక్టర్ యాదయ్య, మాధవి కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ డ్యాంపై మళ్లీ రెండు రాష్ట్రాల జలవివాదం

- వాటర్ రీడింగ్‌కు వెళ్లిన తెలంగాణ అధికారులను వెళ్లిపొమ్మన్న ఆంధ్ర అధికారులు
- ఇరురాష్ట్రాల ఉన్నతాధికారుల చొరవతో సద్దుమణిగిన వివాదం



నవతెలంగాణ- నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాంపై మరోసారి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు తెలంగాణ ఇరిగేషన్ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. కొంత కాలంగా కుడి కాలువ పరిధిలో నీటి విడుదల రీడింగ్ కోసం వెళ్తున్న తెలంగాణ అధికారులను ఆంధ్ర ఇరిగేషన్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శనివారం కూడా కుడి కాలువ నీటి విడుదల రీడింగ్‌ను తీసుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ అధికారులను ఆంధ్ర ఇరిగేషన్ జేఈ వెంకటసుబ్బయ్య అడ్డగించారు. 'తెలంగాణ ఇరిగేషన్ అధికారులు మా ప్రాంతానికి ఎందుకు వచ్చారు.. ఇక్కడ మీకు ఏం పని.. మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి.. రీడింగ్ తీయడానికి లేదు.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి' అని దురుసుగా ప్రవర్తించడంతోపాటు తమ విధులకు ఆటంకం కలిగించారని తెలంగాణ ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని కృష్ణానది యాజమాన్య బోర్డు అధికారులకు, తెలంగాణ ఇరిగేషన్ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం పరిధిలోని ఇరిగేషన్ అధికారులే చూస్తున్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఆంధ్ర ఇరిగేషన్, పోలీస్ అధికారులు నాగార్జున సాగర్ డ్యాంపై మోహరించి ప్రాజెక్ట్ సగ భాగాన్ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి డ్యాం 13 గేట్లపై ఆంధ్ర ప్రాంతంలోని కేంద్ర పోలీస్ బలగాలు, తెలంగాణ వైపున్న ప్రాజెక్టును తెలంగాణ పరిధిలోని కేంద్ర పోలీస్ బలగాలు పహారా కాస్తున్నాయి. శనివారం నీటి రీడింగ్ విషయంలో మళ్లీ ఉద్రిక్తత ఏర్పడే పరిస్థితి రావడంతో ప్రాజెక్టు పరిధిలోని ఇరు రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లు, ఉన్నత స్థాయి ఈఎన్‌సీ అధికారులు చర్చించుకుని సమస్య జటిలం కాకుండా చేశారు. తెలంగాణ ఇరిగేషన్ అధికారులు యథేచ్ఛగా కుడి కాలువ పరిధిలో వాటర్ రీడింగ్ తీసుకోవచ్చని ఆంధ్ర ఇరిగేషన్ అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకపరచరని ఆంధ్ర అధికారులు హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఘటనలో దోషులను

కఠినంగా శిక్షించాలి

- సీబీఐ విచారణను వెంటనే పూర్తి చేయాలి
- నిందితులను రక్షించే యత్నంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు
- కోల్‌కతా డాక్టర్ల పోరాటం అభినందనీయం
- మహిళా రక్షణ చట్టాలు, శిక్షలపై ప్రచారం చేయాలి
- ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ ధర్నాలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో జరిగిన జూనియర్ డాక్టర్ అభయపై లైంగికదాడి, హత్య ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు, లైంగికదాడులకు నిరసనగా శనివారం దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జీ.అనసూయ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకులు జ్యోతి, చైతన్య మహిళా సంఘం నాయకులు శ్రీదేవి, పీఓడబ్ల్యు అధ్యక్షులు స్వరూప మాట్లాడారు. కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ అభయ దారుణ హత్యాచార ఘటన జరిగి నేటికీ మూడు నెలలైందన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం దోషులను గుర్తించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. సాక్ష్యాలను రూపుమాపడంలో, నిందితులను కాపాడటంలో, ఆందోళన చేస్తున్న డాక్టర్లపై దాడి చేయడంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులు పరస్పరం సహకరించుకుంటున్నాయని ఆరోపించారు. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన కోర్టు సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. ప్రాథమికంగా సాక్ష్యాలను బట్టి ఇది సామూహిక లైంగికదాడి, కుట్ర కోణం ఉన్నాయని చెప్పినప్పటికీ ఇంతవరకు వాస్తవాలు బయట పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ గోష్‌ను అరెస్ట్ చేసినప్పటికీ ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చలేదని తెలిపారు. కుట్ర కోణం ఎక్కడా నమోదు కాలేదన్నారు.

ఇదంతా ఎవరిని కాపాడటానికి అని ప్రశ్నించారు. దుర్ఘటన జరిగిన ఆగస్టు 9 నుంచి నేటి వరకు కోల్‌కతా డాక్టర్లు నిరవధికంగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారని చెప్పారు. వారి మీద పోలీసులు దాడి చేసినా వెనక్కి తగ్గకుండా నిరసన తెలుపుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా 50 మంది డాక్టర్లు రాజీనామాలు చేయగా. మరో 70 మంది డాక్టర్లు తమ పదవులకు రాజీనామా చేశారని తెలిపారు. ప్రభుత్వానికి జూనియర్ డాక్టర్లకు మధ్య జరిగిన చర్చల మూలంగా 42 రోజుల తర్వాత నిరసనను పాక్షికంగా విరమించారన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చనందుకు డాక్టర్స్ అక్టోబర్ 22 నుంచి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారని చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అభయ తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఆమరణ దీక్షను విరమించారని తెలిపారు. 'దీక్ష మాత్రమే విరమిస్తున్నామని.. పోరాటం కాదని' జూనియర్ డాక్టర్ల సంఘం ప్రకటించిందని గుర్తు చేశారు. అభయకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, మహిళలపై పెరుగుతున్న లైంగికదాడులను, హింసను అరికట్టడానికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, అభయ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో, ఆస్పత్రుల్లో, కార్యస్థలాల్లో మహిళలకు కట్టుదిట్టమైన రక్షణ కల్పించాలన్నారు. పోలీసు, మహిళలపై హింసకు కారణమవుతున్న మద్యం, డ్రగ్స్, ఫోర్న్ సైట్స్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు సంబంధించిన చట్టాలను, శిక్షలను విరివిగా ప్రచారం చేయాలన్నారు.

దేశంలో రోజుకు 86 లైంగికదాడుల కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు, సీఎంఎస్, పీవైఎల్, పీడీఎస్‌యూ, డీవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ తదితర సంఘాల నాయకులు అరుణజ్యోతి, నాగలక్ష్మి, వెంకటేష్, ప్రదీప్, మహేష్, నాగరాజు, రామకృష్ణ, ఝాన్సీ, సంధ్య జూనియర్ డాక్టర్లు, విజయలక్ష్మి పండిట్, డాక్టర్ సమీరా, అశోక్ రెడ్డి, లక్ష్మీదేవి, అనురాధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది ?

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ధాన్యం కొనుగోళ్లలో రైతాంగం ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం గోస్కొండ మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మంత్రి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి దాదాపు నెల రోజులకుపైగా అవుతున్నా కొనుగోళ్లు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి 45 రోజులు కావొస్తున్నా ఇంకా 5 శాతం కూడా కొనుగోలు చేయలేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని చెప్పారు. రైతులంటే ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్రంపై భారం పడబోదని, కేంద్రమే చెల్లిస్తుందని, ఈ విషయమై డాక్యుమెంట్‌లోని పలు అంశాలను చదివి వివరించారు. అయినా, ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి ఏం నొప్పి అని ప్రశ్నించారు. 2014లో 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, నేడు మోడీ ప్రభుత్వం హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. కిలో బియ్యానికి 34రూపాయలు ఖర్చు భరించి, ఐదేండ్లుగా 83కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యం ఇస్తున్నట్టు తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రైతాంగానికి వరంగల్‌లో ఇచ్చిన డిక్లరేషన్ డాక్యుమెంట్‌ను వివరిస్తూ ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, నాయకులు గూడూరు నారా యణ రెడ్డి, గోరంటి సుదర్శన్‌రెడ్డి, పడమటి జగన్మోహన్‌రెడ్డి, కర్నాటి ధనుంజయ, సురకంటి రంగారెడ్డి, కాసం వెంక టేశ్వర్లు, పాశం భాస్కర్ పాల్గొన్నారు.

2025లో 27 సాధారణ సెలవులు, 23 ఐచ్ఛిక సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2025 సంవత్సరంలో ప్రభుత్వ సాధారణ సెలవులు, ఐచ్ఛిక సెలవుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏడాది మొత్తం 27 సాధారణ సెలవులు కాగా, 23 ఐచ్ఛిక సెలవులు. జనవరి1 సాధారణ సెలవుగా ప్రకటించిన ప్రభుత్వం ఫిబ్రవరి 8 రెండో శనివారాన్ని వర్కింగ్ డే గా పేర్కొంది. అది మినహా అన్ని సెకండ్ సాటర్‌డేలు, ఆదివారాలను సెలవుగా పేర్కొంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం జీవో నెంబర్ 1479 విడుదల చేశారు.

ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారు

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం
- తాము చెప్పిన దానికన్నా 90శాతం అధికంగా చేశాం
- ప్రజలకు సేవ చేయదానికే బాధ్యతలు : మాజీ సీఎం కేసీఆర్
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-మర్కుక్

వచ్చే ఎన్నికల్లో వంద శాతం తామే అధికారంలోకి వస్తామని, ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో గల తన ఫామ్‌హౌస్‌లో శనివారం కేసీఆర్ సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిందని, ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకి ప్రస్తుతం అర్థమైందని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఉన్నారని నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని, అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. అధికారంలో ఉంటే కత్తులు తిప్పి యుద్ధాలు చేస్తామంటారా అని కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల చండాలపు మాటలను ప్రజలు ఛీత్కరించు కుంటున్నారన్నారు. అధికారంలో ఉన్న వారు ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ప్రజలకు సేవ చేయడానికే ఇలాంటి బాధ్యతలు ప్రజలు అప్పగించారని నేతలు గుర్తెరగాలన్నారు. ఒక వ్యక్తి కోసం, ఓట్ల కోసం ప్రభుత్వాలు పని చేయకూడదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన దానికన్నా 90 శాతం అధికంగానే అమలు చేసిందని చెప్పారు. అది చేస్తాం, ఇది చేస్తాం అని తామూ పెద్ద పెద్ద మాటలు చెప్పగలమని, కానీ నేల విడిచి సాము చేయలేదని, ప్రజలకు వాస్తవాలే చెప్పామని అన్నారు. ఏ పథకం చేపట్టినా తాము సమావేశాలు ఏర్పాటు చేసుకుని బడ్జెట్ అంచనాలు చూసుకునే దాన్ని ముందుకు తీసుకొచ్చామన్నారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం లాగా రాగానే కత్తులు తిప్పుతాం.. యుద్ధాలు చేస్తామని, కూలగొడతామని చెప్పలేదన్నారు. ప్రజల కోసమే పని చేసిందన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలంతా నమ్మకంగా పని చేయాలని, వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రాణం పోయే వరకూ

దళితబిడ్డల కోసం పోరాడుతా

నా చేయి విరగ్గొట్టినా పర్వాలేదు

- రూ.12 లక్షలిస్తానని మాటిచ్చి.. అడిగితే దాడులు చేయిస్తావా? : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి
- రెండోవిడత దళితబంధు నిధుల కోసం పట్టణంలో ధర్నా
- పోలీసుల తోపులాటలో కౌశిక్‌రెడ్డి అస్వస్థత, చేతికి గాయం



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / హుజూరాబాద్

'నా చేయి విరగ్గొట్టినా పర్వాలేదు. గతంలో మా ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద హుజూరాబాద్‌లో అమలు చేసిన దళితబంధు నిధులు పూర్తి స్థాయిలో ఇవ్వాల్సిందే. అధికారంలోకి వస్తే దళితులకు రూ.12 లక్షలు ఇస్తానని మాటిచ్చిన నువ్వు.. అడిగితే ఇలా మాపై దాడులు చేయిస్తావా? నా ప్రాణం పోయే వరకూ దళితబిడ్డల నిధుల కోసం పోరాడుతూనే ఉంటా' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. దళితబంధు రెండో విడత నిధుల కోసం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో లబ్దిదారులతో కలిసి శనివారం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిరసనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయగా.. తోపులాట జరిగింది. కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయబోతున్న క్రమంలో ఆయన చేతికి గాయమై అస్వస్థతకు గురయ్యారు. బీఆర్ఎస్ నాయకులు ఆయన్ను వెంటనే కరీంనగర్‌లోని అపోలో ఆస్పత్రిలో చేర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'నీవు ఇచ్చిన హామీని అమలు చేయాలని అడిగితే ఈ విధంగా లాఠీచార్జీలతో దాడులు చేయిస్తావా?' అంటూ సీఎంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తనను హత్య చేసేందుకు కుట్ర చేశారని, పోలీసుల కుట్రలను తన దళిత సోదరులు అడ్డుకున్నారని అన్నారు.

తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాతే ఆస్పత్రికి తీసుకొచ్చారని అన్నారు. దళిత సోదరులే ఇవాళ తన ప్రాణాలను కాపాడారని చెప్పారు.

దళితుల నిధులను ప్రభుత్వమే ఫ్రీజ్ చేసింది



'హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండో విడత దళితబంధు కోసం దళితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపిన పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నాం. పోలీస్ యంత్రాంగం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పని చేస్తోంది' అని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దళితులకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వం ఫ్రీజ్ చేసిందని, దళితబంధు పథకం హుజూరాబాద్ సెగ్మెంట్‌లో పైలెట్ ప్రాజెక్టుగా తమ ప్రభుత్వం అమలు చేసిందని వివరించారు. దళితబంధు లబ్దిదారులు ఆహ్వానిస్తేనే పాడి కౌశిక్ రెడ్డి ధర్నాలో పాల్గొన్నారని, లాఠీచార్జీలతో పోరాటాన్ని ఆపలేరని అన్నారు.

–మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

'ఎస్‌డిఎస్ వీసా' ను రద్దు చేసిన కెనడా

- భారత విద్యార్థులకు ఎదురుదెబ్బ

టొరంటో : భారత్, మరో 13 దేశాలకు చెందిన విద్యార్థులను ప్రభావితం చేసేలా స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ (ఎస్‌డిఎస్)వీసా పథకాన్ని కెనడా నిలిపివేసింది. ఈ కార్యక్రమం కింద విద్యార్థులకు సత్వరగతిని విద్యార్థి పర్మిట్ ప్రాసెసింగ్ జరుగుతుంది. జాతీయత ప్రాతిపదికన ఫాస్ట్ ట్రాక్ ఆప్షన్లను తొలగించడం ద్వారా విద్యార్థులకు సమాన అవకాశాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుంది. ఇక భవిష్యత్‌లో దరఖాస్తు చేసుకోబోయే విద్యార్థులు రెగ్యులర్ స్టడీ పర్మిట్ దరఖాస్తు ప్రక్రియను అనుసరించాల్సి వుంటుంది. విద్యనభ్యసించడానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తులు పెట్టుకునేందుకు త్వరగా పూర్తయ్యే ఈ ప్రక్రియను భారతీయ విద్యార్థులు ఎక్కువగా అనుసరిస్తారు. నేటికి, భారత్, మరో 13 దేశాల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. ఇక వీరందరూ కెనడా రెగ్యులర్ స్టడీ పర్మిట్ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఎస్‌డిఎస్‌ను 2018లో ప్రవేశపెట్టారు. భారత్, చైనా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, వియత్నాం, ఇతర అర్హత గల దేశాలకు చెందిన విద్యార్థులు కెనడాలో చదువుకోవడానికి ఎక్కువ ప్రయాసపడకుండా అవకాశాలను ఈ పథకం కల్పించేది ఏటా వేలాదిమంది విద్యార్థులు ఈ పథకం వల్ల లబ్ధి పొందే వారు. ముఖ్యంగా భారత్ విద్యార్థులకు బాగా ఉపకరించేది. కెనడాలో చదవుకునే వారిలో భారత విద్యార్థుల సంఖ్య అత్యధికంగా వుంటుంది. కాగా ఈ నిర్ణయాన్ని కెనడా ప్రభుత్వం సమర్ధించుకుంది. ఎస్‌డిఎస్‌ను తొలగించడం వల్ల విద్యార్థులందరికీ సమాన అవకాశాలకు కల్పించినట్లవుతుందని పేర్కొంది. ఈ మేరకు కెనడా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రకటన పేర్కొంది. నవంబరు 8 మధ్యాహ్నం 2గంటల వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ పథకం నిబంధనలు వర్తిస్తాయి. ఇక ఆ తర్వాత దరఖాస్తు చేసుకునేవారు రెగ్యులర్ పథకం కిందకే వస్తారని పేర్కొంది.

11,12 తేదీల్లో సంక్షేమ భవన్‌లో డెడికేటేడ్ కమిషన్

- బహిరంగ విచారణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల నిష్పత్తి విషయమై స్పష్టత ఇచ్చేందుకు నియమించిన డెడికేటేడ్ కమిషన్ ఈనెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని సంక్షేమభవన్‌లో బహిరంగ విచారణ నిర్వహించనుంది. ఈ మేరకు డెడికేటేడ్ కమిషన్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ బహిరంగ విచారణలో కమిషన్ చైర్మెన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర్ రావు పాల్గొననున్నారు. ఈనెల 11న సంక్షేమ భవన్ ఈ అంశంపై వినతులు, సలహాలు, సూచనలు, అభ్యంతరాలను తెలియజేసే అవకాశం ఉంది. దీనికి ఎవరైనా రావచ్చు. అలాగే ఈనెల 12న అదే సంక్షేమభవన్‌లో ఎన్జీవోలు, సంస్థలు, కుల, సంక్షేమ సంఘాలు వచ్చి తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మెన్‌కు చెప్పవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు కమిషన్ సూచించింది.

పోస్టుమార్టం

(మొదటిపేజీ తరువాయి)

నిఘా పెట్టింది. దీనిలో భాగంగా ఏపీ మంత్రి నారా లోకేష్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు పెట్టారంటూ నిజామాబాద్‌కు జిల్లా మెండోర గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ బద్దం అశోక్‌రెడ్డిపై ఏపీ పోలీసులకు ఆ రాష్ట్ర టీడీపీ నాయకుడొకరు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ సైబర్ క్రైం పీఎస్ పోలీసులు అండర్ సెక్షన్ 79, బీఎన్ఎస్ 353 (2), 356 (2) ఐటీ యాక్ట్ 2008 సైబర్ క్రైం కింద కేసు నమోదు చేసి ఆయా గ్రూపుల్లో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశారు. రెండ్రోజులుగా వారు విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు హాజరవుతున్నారు. అక్కడ ఇచ్చిన ప్రొఫార్మాను నింపి ఈ పోస్టుతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని వివరణ ఇచ్చి వస్తున్నారు. తెలంగాణ నుంచి రోజుకు 30 మంది చొప్పున రెండ్రోజులుగా వెళ్లి వివరణ ఇస్తున్నారు. అయితే, సంబంధిత పోస్టు తామున్న వాట్సాప్ గ్రూపులో పోస్టు అయిన విషయమే వీరిలో చాలా మందికి తెలియకపోవడం గమనార్హం. ఆ గ్రూపుల్లో ఉన్నందుకు తమపై కేసు నమోదు చేశారని తెలిశాక పలువురు ఆయా గ్రూపుల్లో నుంచి లెఫ్ట్ అవుతున్నారు.

నాకు ఎలాంటి సంబంధమూ లేదు.. రామకృష్ణనాయక్, సీనియర్ జర్నలిస్టు

ఆ పోస్టుతో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. నేను సభ్యుడిగా ఉన్న వైఎస్ఆర్ కుటుంబం వాట్సాప్ గ్రూపులో ఆ పోస్టు పెట్టిన విషయమే నాకు తెలియదు. కానీ నన్ను శుక్రవారం విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు రప్పించి వివరణ తీసుకున్నారు. గ్రూపు అడ్మిన్‌గా ఉన్న వ్యక్తితోనూ పరిచయం లేదు. నేను ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రలోని అనేక గ్రూపుల్లో మెంబర్‌గా ఉన్నా. అందులో ఎవరో ఒకరు ఏదో ఒక వ్యతిరేక పోస్టు చేశారని అందర్నీ బాధ్యులను చేస్తూ కేసులు పెట్టడం సరికాదు.

గాజా దాడుల్లో 26 మంది మృతి

- లెబనాన్‌లో కొనసాగుతున్న దాడులు



గాజా/ బీరుట్ : ఇజ్రాయిల్ ఆర్మీ కొనసాగిస్తున్న దాడుల్లో గాజాలో శనివారం 26మంది మరణించారు. వీరిలో మహిళలు, పిల్లలు వున్నారు. కాగా గత ఐదు వారాల నుండి ఉత్తర గాజాను పూర్తిగా దిగ్బంధించి, దాడులు కొనసాగిస్తున్న తరుణంలో తొలి సాయం ఆ ప్రాంతానికి చేరింది. గాజాలోని తూర్పు తుఫా ప్రాంతంలో ప్రజలకు ఆవాసంగా మారిన స్కూలుపై జరిగిన దాడిలో ఆరుగురు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. మృతి చెందిన వారిలో ఇద్దరు స్థానిక జర్నలిస్టులు, గర్భవతి అయిన మహిళ, బిడ్డ వున్నారు. కాగా పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మిలిటెంట్ గ్రూపు లక్ష్యంగా తాము దాడులు జరిపామని ఆర్మీ ప్రకటించింది. అంతకుమించి వివరాలు వెల్లడించలేదు. ఖాన్ యూనిస్ నగరంలోని శిబిరంపై జరిగిన మరో దాడిలో ఏడుగురు మరణించారు. ఆ శిబిరంలో నిర్వాసితులు తలదాచుకున్నారు. చనిపోయిన వారిలో ఇద్దరు మహిళలు, ఒక పిల్లవాడు వున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సురక్షిత ప్రాంతంగా ప్రకటించిన అల్ మావసి ప్రాంతంపై జరిగిన దాడిలో 9మంది మరణించగా, అనేకమంది గాయపడ్డారు.

రోజుల వ్యవధిలోనే సరైన చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు దారుణంగా తయారవుతాయని కరువు పరిస్థితులపై స్వతంత్ర సమీక్షా కమిటీ హెచ్చరించింది. ఇప్పటివరకు గాజా దాడుల్లో మరణించిన వారి సంఖ్య 43,552కి చేరగా, గాయపడిన వారి సంఖ్య 1,02,765కి పెరిగింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని అకాబా పట్టణంలో భవనాలకు సైనిక బలగాలు నిప్పంటించాయి. ఈ ఘటనలో ఒకరు మరణించారు. బీరుట్ నగరంపై 12కిపైగా దాడులు జరిగాయి.. ఈ దాడులతో పెద్ద పెద్ద భవంతులు కూడా నేలమట్టమై పోయాయి. ప్రాణాలు కాపాడుకోవాలంటే ఈ ప్రాంతాలను వదిలి పారిపోండి అంటూ ఆర్మీ ఆదేశాలు జారీ చేసిన కాసేపటికే దాడులు చోటు చేసుకున్నాయి. బీరుట్‌లోని లెబనాన్ యూనివర్శిటీ చుట్టుపక్కల తీవ్ర స్థాయిలో విధ్వంసం చోటు చేసుకుంది. లెబనాన్‌లో తీర ప్రాంత నగరమైన టైర్ నగరంలో తాజా దాడుల్లో ఏడుగురు మరణించారు. 46మంది గాయపడ్డారు. 2500ఏళ్ళ నాటి ప్రాచీన నగరమైన టైర్‌ను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించింది. అలాంటి నగరం ఇప్పుడు శిథిలాల దిబ్బలతో కనిపిస్తోంది.

ట్రంప్ రాకతో భారత్‌పై అధిక సుంకాల భారం !

- హెచ్చరిస్తున్న వాణిజ్య నిపుణులు
- హెచ్-1 బి వీసా నిబంధనల్లో మార్పు ?
- భారత ఐటీ పరిశ్రమకు పెద్ద దెబ్బ

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ అధికారంలోకి రానున్న వేళ భారత ఎగుమతిదారులు అధిక కస్టమ్స్ సుంకాలను ఎదుర్కొనే పరిస్థితులు వుండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఫస్ట్ ఎజెండాను అనుసరించాలని కొత్త ప్రభుత్వం భావిస్తే.. ఆటోమొబైల్స్, జౌళి, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల ఉత్పత్తులకు అధిక సుంకాల బెడద తప్పదని వాణిజ్య నిపుణులు భావిస్తున్నారు. అలాగే హెచ్-1బి వీసా నిబంధనలను కూడా ట్రంప్ కట్టుదిట్టం వేస్తారని అంటున్నారు. దీనితో భారత ఐటి సంస్థలకు వ్యయం, అభివృద్ధి వంటి అంశాలు ప్రభావితమవుతాయని పేర్కొంటున్నారు. భారతీయ ఐటి ఎగుమతుల ఆదాయాల్లో 80శాతానికి పైగా మొత్తం అమెరికా నుంచే వస్తుంది. వీసా నిబంధనల్లో మార్పులు వస్తే ముందుగా ప్రభావితమయ్యేది ఈ కంపెనీలే. భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా వుంది. వార్షిక వాణిజ్యం 19వేల కోట్ల డాలర్లు పైమాటే. చైనాకే కాకుండా, భారత్, ఇతర దేశాలకు కూడా టారిఫ్‌లను ట్రంప్ పెంచవచ్చని భావిస్తున్నట్టు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ వ్యాఖ్యానించారు. 2020లో భారత్‌ను పెద్ద మొత్తంలో టారిఫ్‌లను దుర్వినియోగం చేసే దేశంగా విమర్శించిన ట్రంప్.. టారిఫ్ కింగ్‌గా భారత్‌ను అభివర్ణించారు.

ఈ వ్యాఖ్యలు చూస్తుంటే రెండో పదవీ కాలంలో ట్రంప్ కఠినమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ట్రంప్ అనుసరించాలనుకుంటున్న 'అమెరికా ఫస్ట్' అజెండాతో రక్షణాత్మక చర్యలు ఎక్కువవుతాయన్నారు. అయితే చైనా పట్ల అమెరికా కఠిన వైఖరి అనుసరించే అవకాశాలు వుండటంతో భారత ఎగుమతిదారులకు కొత్త అవకాశాలు కూడా లభ్యమవుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (ఎంఏజీఏ)' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవటంతో వివిధ రంగాల్లో ట్రంప్ టారిఫ్‌లను పెంచుతారని కూడా భావించాల్సి వస్తోందని అంతర్జాతీయ వాణిజ్య నిపుణుడు విశ్వజిత్ ధర్ చెప్పారు. ట్రంప్ అధికారంలోకి రావటంతో రక్షణవాదానికి సంబంధించి భిన్నమైన శకం లోకి ప్రవేశిస్తున్నామన్నారు.

దేశం తెలంగాణను గమనిస్తున్నది

కలెక్టర్లు ఎన్యుమరేటర్లతో విస్తృతంగా మాట్లాడాలి

- మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వాములను చేయాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వీసీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తున్నదనీ, ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యుమరేటర్లతో విస్తృతంగా మాట్లాడాలని సూచించారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉన్నతాధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వేకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయనీ, కలెక్టర్లు ఎన్యుమ రేటర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు వెనువెంటనే తెలుసుకునే అవకాశం కలుగు తుందని తెలిపారు. ప్రజల అనుమానాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దష్టికి తీసుకొచ్చి ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమమనీ, ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ప్రశ్నలను పకడ్బందీగా రూపొందించారు, ఎన్యుమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్‌లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే పద్ధతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహిం చాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇదనీ, మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయ వంతం అవడం ఆధారపడి ఉంటుంది వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళుతూ, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, తదితర ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏఈఓలతో ప్రణాళికా సంఘం వైస్‌చైర్మెన్ చిన్నారెడ్డి భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వ్యవసాయ విస్తరణ అధికారుల(ఏఈఓ) సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జీ చిన్నారెడ్డి ప్రజాభవన్‌లో వారితో భేటీ అయ్యారు. ఏఈఓలు తరచూ సమ్మె బాట పడుతున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. పని ఒత్తిడి, వ్యవసాయ ఉన్నతాధికారుల వైఖరితోనే తమకు సమస్యలు ఏర్పడుతున్నాయని ఈ సందర్భంగా ఏఈఓలు తెలిపారు.

క్రాప్ డిజిటల్ సర్వే పనుల్లో తమకు సహాయకలను నియమించాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా స్వయం సహాయక సంఘాల ఉద్యోగులను క్రాప్ డిజిటల్ సర్వే పనుల్లో తమకు సహకారం అందిస్తే పనిఒత్తిడి తగ్గుతుందని అభ్యర్థించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ హామీ ఇచ్చారు. త్వరలో మరికొందరు ఏఈఓల అభిప్రాయాలు కూడా తెలుసుకుంటామన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మెన్ బొమిరెడ్డి కృపాకర్‌రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈఓ సంఘం ప్రతినిధులు ఆనంద్, వెంకటేష్, రాజు, వెంకన్న, సురేష్, రాధమ్మ, రాజేశ్వరి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య



నవతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కులగణనలో భాగంగా టెస్కాబ్ వైస్ చైర్మెన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య ఇంట్లో శనివారం సర్వే నిర్వహించారు. తన నివాసానికి సర్వే నిమిత్తమై విచ్చేసిన అధికారులకు ఆయన తన కుటుంబ సభ్యుల వివరాలను అందజేశారు.

రుద్రయాగ మహోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

నవతెలంగాణ- నాగోల్



నాగోల్ అల్కాపూర్‌లో శ్రీ విద్యా శక్తి పీఠంలో లోక కళ్యాణార్థం సంకల్పించిన కార్తీక మాస రుద్ర యాగ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును శనివారం పీఠం వ్యవస్థాపకులు దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ నారాయణ చక్రవర్తి శర్మ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ సుధాకర్ శర్మ, బసవరాజు శ్రీనివాస్, ధడిగం రామ్ సుధాకర్ శర్మ, రాయప్రోలు రాఘవ శర్మ కొణికి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే

- కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఉద్యమకారులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని కేంద్రమంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని శనివారం పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడిన నాయకులను ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొక్క నర్సింహారెడ్డి, బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, నాయకులు తూళ్ల నర్సింహా గౌడ్, ఉద్యమకారులు పి.బాలయ్యగౌడ్, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రూ.26 వేలు అమలు చేయాలి

- మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి





నవతెలంగాణ-ఎల్బీనగర్

మున్సిపల్ కార్మికులకు రూ.26 వేలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగోల్ ఏఐటీయూసీ డాంగే భవన్‌లో జిల్లా నాయకులు ఎం.మద్దిలేటి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. మున్సిపల్‌ల్లో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ ఎక్కడ అమలు కావడం లేదన్నారు. కార్మికులందర్నీ పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు క్యాజువల్ లీవ్‌లు అమలు చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ పండుగకు సెలవులు ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్యం పనులు చేస్తున్నటువంటి కార్మికులను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తున్నారంటే ముందుగా మున్సిపల్ కార్మికుల చేత అన్ని పనులు చేయిస్తారన్నారు. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మరణిస్తే రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం రూ.30వేలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి 27 మందితో కౌన్సిల్ సభ్యులను ప్రతిపాదించడం జరిగింది. కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జె.యాదమ్మ, కార్యనిర్వాక అధ్యక్షులుగా హంసమ్మ, ఉపాధ్యక్షులుగా వెంకటమ్మ, అంజయ్య, నందు, ప్రధాన కార్యదర్శిగా ఎం.మద్దిలేటి, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మమ్మ, కృష్ణవేణి, నరసమ్మ, కోశాధికారి లక్ష్మి, కౌన్సిల్ సభ్యులుగా సిహెచ్.పద్మ, అండాలు, విజయమ్మ, సుమత, లావణ్య, యాదమ్మ, రవి, రాజు, లలిత, సుజాత, కల్పన, మరో ఆరుగురిని కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

మహేశ్వరం

మీడియా కో ఆర్డినేటర్‌గా పాండు రంగారెడ్డి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం మీడియా కో-ఆర్డినేటర్‌గా కప్పాటి పాండు రంగా రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం అనంతరం పాండురంగా రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా ఇంచార్జిగా సమర్థవంతంగా పని చేయగల సామర్థ్యం ఉన్న నాయకుడు పాండురంగా రెడ్డి అని కొనియాడారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల, ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకు ఉండే అపోహలను నివృత్తి చేస్తూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మీడియా కో ఆర్డినేటర్ ప్రముఖ పాత్ర పోషించాలని పాండురంగా రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మర్యాద మురళీధర్ రెడ్డి, సభావత్ క్రిష్టా నాయక్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, ఎగ్గిడి క్రిష్ణవకురుమ, కౌన్సిలర్ యాదన్న రాజునాయక్, మదన్‌పాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాబురావు, పాండుగౌడ్, సభావట్ గణేష్ నాయక్, మహేందర్ కురుమ కౌన్సిలర్ జంగయ్య, మహిళా నాయకురాండ్లు పద్మక్క, సమతక్క, అమృత నాయుడు, జగదీశ్వర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై

లైంగిక దాడికి పాల్పడిన యువకుడు అరెస్ట్

నవతెలంగాణ-చంపాపేట్

ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, లైంగిక దాడికి పాల్పడ్డ యువకుడిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ పార్థివాడకు చెందిన యువకుడు సైదాబాద్ సింగరేణికాలనీలో నివసించే సమీప బంధువుల ఇంటికి తరుచూ వస్తున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండు రోజులుగా బాలిక ముభావంగా ఉండటంతో కుటుంబ సభ్యులు అడగడంతో జరిగిన విషయం చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కి, గౌడ్, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకటేశ్వరరావులు అందజేశారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తర్వాత క్రీడాకారులతో ఆయన సంభాషించి.. పలు విషయాలు తెలుసుకున్నారు. క్రీడాకారులతో షటిల్ కూడా ఆడారు. అనంతరం ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన ఆయన.. అవసరమైన వసతులు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ రాజశేఖర్, ఆయా డివిజన్ల అధ్యక్షులు మకుటుంబ సదాశివుడు, లింగాల కిశోర్ గౌడ్, బద్దుల వేణుగోపాల్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్, దాము మహేందర్ యాదవ్, కిరణ్, ఖదీర్, కారుకొండ శివ, గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ- చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని యాదిరెడ్డి గార్డెన్ ఎదురుగా చౌరస్తా వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్ ఉల్లం ఘనపై శనివారం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్ మాట్లాడుతూ సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాంగ్ రూట్ వాహనాలపై 32 కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సర్కిల్ వద్ద స్టాప్ లైన్ దాటితే రూపాయలు రూ.100, ఫ్రీ లెఫ్ట్ బ్లాక్ చేస్తే రూ.వేయి, పాదచారులకు అడ్డు కలిగించేలా వాహనాలు నిలిపితే రూ.600, ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే భారీ ఫైన్ విధిస్తున్నట్టు తెలిపారు. పోలీసులు ఎవరూ లేరు కదా అని ఇష్టానుసారంగా వాహనం నడిపితే సీసీ కెమెరాలో దృశ్యాలను బట్టి నిబంధనలు ఉల్లగించిన వారికి జరిమానాలు విధిస్తామని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటప్ప హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129(2) రూ.2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. తల్లీదండ్రులు, వాహన యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటలను కలిసిన సహభావన సి బ్లాక్ యజమానులు

నవతెలంగాణ- నాగోల్



నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్ నగర్‌లో ఉన్న రాజీవ్ స్వగృహ సహ భావన టౌన్షిప్‌లోని సి- బ్లాక్ యజమానులు శనివారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్‌నాథ్ యాదవ్‌తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సి బ్లాక్ యజమానులు తమ బ్లాక్‌లో నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సహభావన టౌన్షిప్‌లోని సి బ్లాక్ లో ప్రధానంగా నీటి బిల్లులు పట్టిపీడిస్తున్నాయని, అదేవిధంగా నీటి సమస్య కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులలో వాటర్ బోర్డు ఎండీతో సమావేశాన్ని నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా నీటి సమస్యను పరిష్కరించేందుకుగాను మూడు బోరు బావులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి-బ్లాక్ ఓనర్స్ నల్ల మునీందర్, వైల రాజశేఖర్, వెంకట్ రెడ్డి, శేఖర్, చెరుకూరి శ్రీనివాస్, విక్రమ్ రెడ్డిలు పాల్గొన్నారు.

మంటలంటుకొని మహిళ సజీవ దహనం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లు, ఇనుములను (వైర్లు) పోగుచేసుకొని తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ మహిళను విధి కాటేసింది. వివరాల్లోకెళ్తే..హయత్‌నగర్ రంగనాయకుల గుట్ట ప్రాంతంలో నివాసం ఉండే బుగ్గుల లలిత(45), రోజు వారి పనిలో భాగంగా అబ్దుల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డులో శనివారం పోగుచేసుకున్న వైరు తీగలను తగల బెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఆ మహిళ సజీవ దహనమైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మహిళ సజీవ దహన ప్రాంతాన్ని పరిశీలించారు. అందుకు గల కారణాలను ఆరాదీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

తెలంగాణ సైకాలజిస్ట్స్

అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హయత్‌నగర్



తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డా.నోముల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. సైకాలజిస్టల డిజిటల్ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుని పర్యవేక్షణలో శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడన్నాడు. ఇతని స్వస్థలం సుర్యాపేట జిల్లా అని చెప్పారు. అదే విధంగా త్వరలో జిల్లా కమిటీని పునర్వ్యవస్తీకరిస్తామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో జిల్లాలో సంఘ సభ్యత్వాన్ని పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులలో పెరుగుతున్న విపరీత పోకడలకు మానసికంగా అపసవ్యంగా ఉండడమే కారణమన్నారు. సైకాలజిస్టలకు రాష్ట్ర స్థాయిలో ఒక సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రతి కళాశాలలో ఒక సైకాలజిస్టని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రపంచంలో అతి పెద్ద ప్రజారోగ్య కార్యక్రమం

యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం



- రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-హయత్‌నగర్

యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ప్రపంచంలో అతి పెద్ద ప్రజారోగ్య కార్యక్రమం అని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎల్బీనగర్‌లో ఉన్న కామినేనిలో రిటీన్ ఇమ్యూనై జేషన్ మాన్యూవల్ 2024 తాజా ఎడిషన్ పరిచయ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం వైద్య అధికారులకు, ప్రోగ్రాం ఆఫీసర్‌లకు అవసరమైన జ్ఞానం, ఆచరణాత్మక మార్గ దర్శకత్వంలో యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ మైక్రో ప్లాన్, లబ్ధిదారులకు బకాయి జాబితాలను అభివృద్ధి చేయడానికి, పట్టణ గ్రామీణ సెట్టింగ్‌లకు అనుగుణంగా ఫార్మేట్‌ల యొక్క వివరణ మెరుగుపడుతుందన్నారు. డేటా రికార్డింగ్, రిపోర్టింగ్ కోసం ఇమ్యూనై జేషన్ డిజిటలైజ్డ్ మెకానిజమ్స్, టీకా డిమాండ్‌ను పెంచడానికి సామాజిక, ప్రవర్తన కమ్యూనికేషన్ వ్యూహాలను హైలెట్ చేయడం, వ్యాధి నిఘా నిర్వచనాలపై నవీకరణలు, సామర్థ్య బిల్డింగ్, అంతర్జాతీయ మార్గదర్శకాల అనుగుణంగా ఈ మాన్యువల్ నవీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య డిప్యూటీ డీఎం హెచ్‌ఓలు, ప్రోగ్రాం ఆఫీసర్స్, జిల్లా పరిధిలోని మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని పెయింటర్ ఆత్మహత్య

నవతెలంగాణ- నాగోల్



ఓ పెయింటర్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తం ప్రదేశ్ గోరఖ్పూర్ ప్రాంతానికి చెందిన దశరథ్, అజయ్ అనే యువకులు గత సంవత్సరం కాలం నుండి నాగోల్ ప్రాంతంలో నివాసం ఉంటూ పెయింటర్ పని చేసుకుంటున్నారు. ఈ నెల 8న అజయ్(27) అనే యువకుడు ఆ రోజు పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండడంతో తోటి స్నేహితుడైన దశరథ్ ఈరోజు పనికి రావడం లేదా అని అడగగా.. ఈరోజు రావడం లేదని సమాధానం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. పని ముగించుకొని దశరథ్ అదే రోజు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నాడు. ఇంట్లో ఉన్న అజయ్ లోపలి నుండి గడియ పెట్టి ఎంత పిలిచినా పలకకపోవడంతో కిటికీలో నుండి చూడగా ఇంటి పైకప్పు రేకులకు సపోర్ట్‌గా ఉన్న ఇనుప రాడ్డుకు కరెంటు వైరుతో ఉరి వేసుకున్నాడని..వెంటనే చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులను పగలగొట్టి కిందకు దింపగా అప్పటికే అజయ్ చనిపోయి ఉన్నాడు. దశరథ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

తండ్రి దాడిచేయడంతో కొడుకు మృతి

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

క్షణికావేశంలో కొడుకుపై తండ్రి దాడి చేయడంతో కొడుకు మృతి చెందిన ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సరూర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన జైపాల్‌పై అతని తండ్రి క్షణికావేశంలో కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన జైపాల్‌ను హాస్పిటల్‌కు తరలించగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సరూర్ నగర్ పోలీసులు తెలిపారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళలు స్వయం ఉపాధితో పురుషులకు ధీటుగా ఆర్థికాభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్‌లోని 9వ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీ ఫేస్ 2 లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ నుండి 40మంది మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకోవడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్, స్వప్న, నవ్య కుట్టు శిక్షకురాలు పద్మావతి, శ్రీలక్ష్మి, అర్చన, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పదవులకే విరమణ.. బోధనలకు కాదు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పదవీ విరమణ పదవులకే, నేర్చుకున్న బోధనలకు విరమణ లేదని సెయింట్ బాయ్స్ టౌన్ డైరెక్టర్ రెవరెండ్.బ్రోదర్. యేసు ప్రభాహరన్ అన్నారు. జాహనుమలోని బాయ్స్ టౌన్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఆశా మిశ్రా, దీపా సింగ్, సిబ్బంది నవీనాల పదవీ విరమణ కార్యక్రమాన్ని స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్.బ్రోదర్. షో రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్.బ్రోదర్. ఎంఎ ఆంథోనీ, ఐటీసీ ప్రిన్సిపాల్ రెవరెండ్.బ్రోదర్. అరుణ్, మోంట్‌ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రోదర్ ఎడ్వర్డ్, బ్రోదర్ కురియన్, మాజీ ప్రొవిన్షియల్ సుపీరియర్ బ్రోదర్ బాలా షోరీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువా పూలమాలలతో వారిని సత్కరించారు. సూచకంగా ప్రేమ, ప్రశంసా బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు.

రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

- పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితారెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

తల సేమియా బాధితుల కోసం ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితారెడ్డి కోరారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద నున్న జీ జీ చారిటీ, నైన్ స్టార్ హెల్త్ కేర్ ఆస్పత్రిలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సహకారంతో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 40 మంది రక్తదానం శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తల సేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు, కళాశాలలు, విద్యార్థులు, ఉద్యోగులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, అధ్యక్షులు బాలకోటి రెడ్డి, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల స్పెషల్ కాంపెయిన్‌ను ప్రజలు సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

భారత ఎలక్షన్ కమిషన్ నవంబర్ 9,10 తేదీలలో చేపట్టిన పోలింగ్ కేంద్రాల స్పెషల్ కాంపెయిన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పురా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. భారత ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన స్పెషల్ కాంపెయిన్ సందర్భంగా ఆయన నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లలో బూత్ లెవెల్, ఆఫీసర్స్‌లని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ 2025 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పోలింగ్ బూత్‌లకి వెళ్లి 29 అక్టోబర్‌న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో తమ పేరును పరిశీలించుకోవాలన్నారు. అలాగే కొత్తగా నమోదు చేయాలనుకున్నా ఓటర్ లిస్ట్ లో మార్పులు చేర్పులు గురించి బీఎల్ఓస్ దగ్గర ఫారంను నింపి అందజేయాలని కోరారు. చార్మినార్, బహదూర్‌పూర, యాకత్‌పూర నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు లేనందున ఆయా నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ తో ఫోన్‌లో మాట్లాడి ఆదివారం తప్పకుండా అన్ని బూత్‌లలో అధికారులు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ సయెద్ ఇక్బాల్, అడ్వకేట్ జాకేర్ హుస్సేన్, శ్రీకాంత్ బోనాలు, నజీర్ ఖాన్, నసీర్ ఫారూకీ తదితరులున్నారు.

కులగణనతో బలహీన వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కులగణన,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ తమకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులకు అందజేయాలని సామాజిక కార్యకర్త తెలంగాణ సేకర చారి సూచించారు. శనివారం అబిడ్స్‌లో ఆయన మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కుల గణన అణగారిన, వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుందన్నారు. గతంలో ఎన్టీఆర్ కాలంలో బీసీలు, బలహీన వర్గాల కు సముచితమైన స్థానం అందించి వారి గౌరవాన్ని పెంపొందించారని తెలిపారు.

డ్రయినేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట గవర్నమెంట్ ఆస్పత్రి ఎదురు వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డ్రయినేజీ పైపులైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి. పద్మ వెంకట రెడ్డి శనివారం పరిశీలించారు. పనులు నాణ్యతతో తొందరగా చేయాలన్నారు. వాటర్ వర్క్స్ మేనేజర్ మహమ్మద్ మజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, బీఆర్ ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, మహేష్, బాలాజీ, బస్తీ వాసులు పాల్గొన్నారు.



వల్వులర్ హెల్త్‌పై 'కిమ్'లో జాతీయ సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహిళల్లో పునరుత్పాదక అంగాల వెలుపల భాగంలో ఉండే చర్మంపై దురద, మంట రావడం చాలా ఎక్కువగా ఉంటుందనీ, అయితే నిర్లక్ష్యం వల్ల గానీ, లేదా వైద్యులకు చూపించుకోవాలంటే ఉండే సిగ్గు వల్ల గానీ చాలా మంది పట్టించుకోరని వైద్య నిపుణులు చెప్పారు. దీనివల్ల భవిష్యత్‌లో అది క్యాన్సర్ లాంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో శని, ఆది వారాల్లో వల్వులర్ హెల్త్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా దాదాపు 8 రాష్ట్రాల నుంచి గైనకాలజిస్టులు, డెర్మటాలజిస్టులు, ఇతర వైద్యులు దీనికి హాజరై.. తమ సందేహాలను నివత్తి చేసుకోవడంతో పాటు.. ఈ రంగంలో వస్తున్న సరికొత్త వైద్య చికిత్సలపై అవగాహన పెంచుకున్నారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్‌కు చెందిన డాక్టర్ హెూప్ కేథరిన్ హేఫ్నర్, నార్త్ వెస్ట్రన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన డాక్టర్ రాజల్ సి.పటేల్ తదితరులు వచ్చి.. యూరోగైనకాలజీ రంగంలో వస్తున్న సరికొత్త సవాళ్లు, వాటిని అధిగమించేందుకు చేయాల్సిన చికిత్సా పద్ధతులపై సమగ్రంగా బోధించారు. కిమ్స్ ఆస్పత్రికి చెందిన యూరోగైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ అనురాధ కోడూరి, లాప్రోస్కొపిక్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ నీనా దేశాయ్, ఉస్మానియా ఆస్పత్రి గైనకాలజీ విభాగం మాజీ అధిపతి, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ పి.బాలాంబ ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్లుగా వ్యవహరించారు. ఈ సదస్సు శని, ఆదివారంలో సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, అస్సాం, పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో గైనకాలజిస్టులు, డెర్మటాలజిస్టులు, ప్లాస్టిక్ సర్జన్లు ఈ సదస్సులో పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో పేరొందిన దిగ్గజ వైద్యులు డాక్టర్ నైనా మద్నానీ, డాక్టర్ జి.వెంకటరమణ, డాక్టర్ కె.భూమేష్‌కుమార్, డాక్టర్ వి.ఆనంద్‌కుమార్, డాక్టర్ ఎస్.హేమంత్ కుమార్, డాక్టర్ ప్రశాంత్ త్యాగి, తదితరులు వైద్యులకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు.

'ఇస్లాంలో మహిళలకు ప్రత్యేక స్థానం'

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఇస్లాంలో మహిళలకు ప్రత్యేక స్థానముందని ముస్లిం ప్రముఖులు, ఉలమాలు అన్నారు. సున్నీ దాషతె ఇస్లామీ ఆధ్వర్యంలో శనివారం జూ పార్కు సమీపంలోని తాడ్ బన్ మీరాలం ఈద్గా మైదానంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఇజెమా (ఆధ్యాత్మిక సమావేశం) ప్రారంభమైంది. ఈ సమావేశం మొదటిరోజు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సున్నీ దావతె ఇస్లామీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు ముహమ్మద్ హామిద్ హుసైన్ హసన్ ఫారూఖ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇస్లాంలో మహిళలకు ప్రత్యేక స్థానముందన్నారు. తల్లిపాదాల క్రింద స్వర్గం ఉందనే చాటిచెప్పిన మతం ఇస్లాం అన్నారు. సమాజంలో నెలకొని ఉన్న అనైతికత, అశ్లీలతల నుండి సమాజాన్ని కాపాడడంతో పాటు ప్రజల్లో సోదరభావం, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ హజ్ కమిటీ చైర్మెన్ మౌలానా సయ్యద్ ఖుస్రో పాషా బియాబాని, ముస్లిం ప్రముఖులు మౌలానా ముఫ్తీ అన్వర్ ఆహ్మద్, అల్లామా మౌలానా హాఫిజ్ ముహమ్మద్ హనఫ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో అంటే సంస్కారం..సభ్యత

- ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

చదువు అంటే కేవలం మార్కులు కాదు సంస్కారాన్ని, సభ్యత, మానవ సంబంధాల్ని, సమాజంలో తనకు తాను కాళ్ళ మీద బతికే ధైర్యాన్ని ఇచ్చేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా దోమలగూడలోని హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ స్కూల్‌లో చదువుతో పాటుగా అనేక రకాల ఎక్స్‌ట్రా కరిక్యులార్ యాక్టివీటిస్ ఉండేవి. పీటీ మాస్టర్, డాన్స్ మాస్టర్, డ్రాయింగ్ మాస్టర్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ సీసీ లాంటి సంస్థలు కూడా ఉండేవి అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్కూల్‌లో అవన్నీ కనుమరుగైపోయాయని ఇంటర్, డిగ్రీలోకి వచ్చిన సొంతంగా ధైర్యంతో ముందుకు పోలేకపోతున్నారన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వసంతాలుగా వేలాదిమందికి సంస్కారమంతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో గొప్పగా ప్రయత్నం చేస్తున్నారు. డైమండ్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సంస్థ రాబోయే కాలంలో మరింత ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన కల్వ సుజాతను బొకేతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు రమేష్ గుప్తా, తదితరులు..



బీసీ విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించాలి

- విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో పెన్షన్ల కంటే స్కాలర్ షిప్ తక్కువ ఇస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అన్నారు. స్కాలర్ షిప్ పెంచి ఇచ్చేదాక ఎవరిని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 14లక్షల బీసీ విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాల్సిందని, ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా నాన్చుతున్నారని విమర్శించారు. మూడేండ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కాంట్రాక్టర్ల బిల్లులు మాత్రం పాస్ అవుతున్నాయి తప్పా, స్కాలర్ షిప్ బిల్లులు పాస్ కావడం లేదన్నారు. స్కాలర్ షిప్ ఇవ్వకుంటే రానున్న రోజుల్లో ప్రతి కళాశాలలో ధర్నాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను గేరావ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్కాలర్‌షిప్, ఫీజు బకాయలు 4వేల కోట్లను తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు. విద్యార్థుల స్కాలర్ షిప్స్ ఎందుకు పెంచడం లేదని ఆయన ప్రశ్నించారు. 12ఏండ్ల క్రితం నిర్ణయించిన స్కాలర్ షిప్ ఇప్పటికీ చెల్లిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ పగిళ్ల సతీష్, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ నీలావెంకటేష్, నాయకులు గుజ్జ సత్యం, రాజేందర్, నందగోపాల్, మోదీ రాందేవ్, రఘుపతి, భాషా, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆర్‌హెచ్‌ఎఫ్, డబ్ల్యూటీసీ సుల్తాన్‌బజార్, ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టాస్క్ ఫోర్స్ బృందం, డ్రగ్స్ స్టోర్‌లను అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శనివారం ఆస్పత్రుల్లో మందుల నిల్వలు ఎలా ఉన్నాయో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న మందుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటి, టాస్క్ ఫోర్స్ టీమ్స్ అనిల్ ,యాదయ్య ,వెంకటేశ్వర్లు. కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీ హెచ్ ఓ డాక్టర్ సాయి బాబా, వైద్యులు డా.వసంత్ కుమార్, డా.స్నేహిక, లెప్రసీ డిప్యూటీ డీపీఎం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసిస్ట్ అలేఖ్య, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

- నాంపల్లి మండల విద్యాశాఖ ఐఓఎస్ విశ్వనాథ గుప్తా

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



సుల్తాన్‌బజార్, ఇసామియా బజార్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన నాంపల్లి మండల విద్యాశాఖ ఐఓఎస్ జీ. విశ్వనాథ గుప్తా శనివారం సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఇసామియా బజార్ ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరుశాతాన్ని పరిశీలించారు. ఈ మధ్య నిర్వహించిన ఎస్‌ఏ-1 పరీక్షల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఎన్ఏ ఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న మూడో తరగతి విద్యార్థులను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పార్ట్ 2 బుక్స్ విద్యార్థులకు అందించారని తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి నెలలో ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల నుంచి విద్యార్థులకు సంబంధించిన అంశాలను ఇంటి వద్ద చదువుతున్న తీరును, హాజరును తల్లిదండ్రులు తమకు తెలియజేయాలని సూచించామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ విధిని సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు.

ఓల్డ్ సిటీ ఐటీఐలో 11న నేషనల్ అప్రెంటిషిప్ మేళా..

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళాను ఈనెల 11న మోచి కాలనీ తాడబన్‌లోని ప్రభుత్వ ఓల్డ్ సిటీ ఐటిఐ లో నిర్వహించినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. ఈ మేళా ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎస్ఎస్‌సి, ఐటిఐ, ఇంటర్ డిప్లమా, డిగ్రీ ఉత్తీర్ణైనటువంటి అభ్యర్థులు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ అప్రెంటి షిప్ మేళాకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీ లను వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు 9701540045కు సంప్రదించాలన్నారు.

బాలోత్సవం ఆడియో గోడ పత్రిక ఆవిష్కరణ

- తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

యశో కృష్ణ స్వరపరిచిన పాటలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటాయని తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ సంగీత దర్శకులు యశో కృష్ణ స్వరపరిచిన తెలంగాణ బాలోత్సవ మాస్ సాంగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు కార్యదర్శి ఎస్.సోమయ్య హాజరై మాట్లాడుతూ సుద్దాల, యశోకృష్ణ జంట బాపు రమణల జంటగా రమణీయం ఉంటాయని వారి పాటలు ఆ శేష ప్రజలను ఆకట్టుకున్నాయని, ఆయన సంగీతం ఓ సముద్రం అనే చెప్పాలన్నారు. సినిమా నుంచి సీపీఐ, సీపీఐ (ఎం) పార్టీ పాటలు, అనేక జానపద గీతాలు నృత్య గీతాలు, బతుకమ్మ తెలంగాణ పాటలు, తెలంగాణ బాలోత్సవ గీతాలతో ఇప్పటికి ఆయన తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేస్తున్నారన్నారు. ఎన్నో అద్భుతమైన సినిమాలకు ఆయన సంగీతం ప్రాణం పోసింది అనడంలో సందేహం లేదు. సినిమాలు ఫ్లాప్ అయ్యుండొచ్చు కానీ యశోకృష్ణ సంగీతం ఎప్పుడూ ఫ్లాప్ అవ్వలేదని ఆయన నేటికీ సుమారు 3వేల పాటలకు సంగీతం అందించారన్నారు. తెలంగాణ బాలోత్సవంనకు రెండు పాటలకు సంగీతాన్ని అందించారు. నవంబర్ 18న పిల్లల సమక్షంలో సుద్దాల అశోక్ తేజ, సీహెచ్ వేణు గోపాల్ రెడ్డి, భారత్ విద్యా సంస్థలు అధినేత విడుదల చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎస్.సోమయ్య, ఉపాధ్యక్షురాలు ఎస్.సూజవతి , బాలోత్సవం నృత్య గురువులు రమణి సిద్ధి, ఇందిరా పరాశరం, లలిత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీనగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఇటీవల మంజూరైన నూతన పైప్ లైన్ ఏర్పాటు పనులను వాల్మీకి నగర్ బస్తీలో శనివారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వరుసగా చేపడుతున్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడుతున్నాయని, అందులో భాగంగా వాల్మీకి నగర్ బస్తీలో సుమారు రూ.3.50లక్షల వ్యయంతో, నూతన సేవరేజీ పైప్ లైన్ పనులను మంజూరు చేయించి, ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రారంభించిన పనులతో పాటు నిర్మాణ దశలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,మొహమ్మద్ మహమూద్, నర్సింహ, సాయి కుమార్, ఆనంద్ రావు, వాటర్ వర్క్స్ ఏరియా వర్క్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, కాంట్రాక్టర్ మహేష్, బస్తీ వాసులు రాములమ్మ, ప్రేమ లత,శ్రీ లత, జగదీశ్వరి పలువురు పాల్గొన్నారు.

మహిళలు సైన్స్ రంగంలో రాణించినప్పుడే దేశ ప్రగతి సాధ్యం

- తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రఖ్యాత సైంటిస్ట్ మేడం క్యూరీ జయంతి సందర్భంగా శనివారం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో విజ్ఞానదర్శిని నాయకురాలు శోభారాణి అధ్యక్షతన జరిగిన సదస్సుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రతిభ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా దేశంలో సైన్స్ పరిశోధనా రంగంలో మహిళాల భాగస్వామ్యం 14 శాతం మాత్రమే ఉండడం విచారకరమని మహిళల భాగస్వామ్యం చాలా పెరగాల్సిన అవసరముందన్నారు. విద్యార్థినులు సైన్స్‌ను ప్రేమించి పరిశోధన రంగంలో విజయాలు సాధించాలని నేడు భారతదేశంలో మహిళా సైంటిస్టులు అనేక రంగాల్లో దూసుకుపోతున్నారు. అనేక పరిశోధనలతో తమ ప్రతిభ సామర్థ్యాలను రోజూ ప్రదర్శిస్తున్నారు. మహిళలు మూఢనమ్మకాలను వదిలి వైజ్ఞానిక దృక్పథం పెంపొందించుకున్నప్పుడు సమాజం ఉన్నత ప్రగతివైపు పయనిస్తుందన్నారు. సదస్సులో ప్రధానవక్తగా పాల్గొన్న విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ..సైన్స్ రంగంలో కూడా మగాధిపత్యం కొనసాగడం విచారకరమన్నారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా పరిశోధన రంగాల్లో మహిళల సంఖ్య తక్కువగా ఉండడం ఆందోళనకరం. భారతదేశంలోని మహిళా సైంటిస్టులు తమ కృషిని తామే చెప్పుకోవాలని లీలావతి డాటర్స్ పేరుతో 100 మందికి పైగా సైంటిస్టుల సైన్స్ విజయాలతో ఒక పుస్తకాన్ని కూడా ప్రచురించారు. విద్యార్థినిల్లో, యువతలో సైన్స్ పరిశోధనల పట్ల సైన్స్ రంగం పట్ల ఆసక్తి పెంపొందించేలా చేయడానికి మేడం క్యూరీ జన్మించిన నవంబర్ నెలను బాలిక సైన్స్ మాసోత్సవంగా విజ్ఞాన దర్శిని నిర్వహిస్తురని బాలిక సైన్స్ మాసోత్సవంలో ఉమెన్ ఇన్ సైన్స్ అనే అంశాలపై సదస్సులు, ఎగ్జిబిషన్లు, చర్చావేదికలు ఏర్పాటు చేస్తుందని వీటిలో అమ్మాయిలు పాల్గొని సైన్స్ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే స్ఫూర్తిని పొంది ఎన్నెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. వుయ్ ఫర్ వుమెన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అశ్విని, తెలంగాణ మహిళా యునివర్సిటీ పీఆర్వో డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు విద్యార్థినిలు మాట్లాడుతూ.. సైన్స్ రంగంలో మహిళల ఆవశ్యకత గురించి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అనేక అంశాలను వివరించారు.

విధిగా విధులు నిర్వహించాలి

- ఫలక్‌నుమా డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి

నవతెలంగాణ-ధూల్‌పేట్

విధి నిర్వహణలో విధిగా విధులు చేయాలని ఫలక్ నుమా సర్కిల్ 10 డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి అన్నారు. జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ ఫలక్‌నుమా సర్కిల్ కార్యాలయంలో ఎన్యూమరేటర్‌కు స్టేషనరీ కిట్ మెటీరియల్‌ను ఆమె సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్యుమరేటర్ సిబ్బంది స్టేషనరీ కిట్ విధిగా వాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



దేశంలోనే సిటీ కళాశాల అరుదైన ఘనత..

- నాక్ అక్రెడిటేషన్‌లో అత్యున్నత గ్రేడ్..
- కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి

నవతెలంగాణ-ధూల్‌పేట్



శత వసంతాల ప్రభుత్వ సిటీ కళాశాల నాక్ అక్రెడిటేషన్‌లో భారతదేశంలోనే అత్యున్నత గ్రేడ్ పొంది అరుదైన ఘనత సాధించిన ప్రభుత్వ కళాశాలగా పేరు సాధించిందని కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాక్ బెంగళూరులో విడుదల చేసిన ఫలితాల ప్రకారం సిటీ కళాశాల 3.67 సీజీపీఏ సాధించి అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మార్గదర్శనంలో, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్. నీరజ కృషి, అధ్యాపక బృందం సమష్టి ప్రయత్నం, బోధనేతర సిబ్బంది సహకారం, విద్యార్థుల క్రియాశీలకమైన భాగస్వామ్యం వల్ల కళాశాల జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని సంయుక్త సంచాలకులు రాజేంద్ర సింగ్ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో పాలనలో బోధనలో, విద్యా సంస్కరణల్లో సిటీ కళాశాల మార్గదర్శకమైన ప్రమాణాలు పాటించిందని విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు. కళాశాల విద్యాశాఖ పూర్వ కమీషనర్ దార్శనికతతో తీసుకున్న నిర్ణయం ఈ ఉత్తమ ఫలితాలకు ప్రధాన కారణమని తెలిపారు. స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ కళాశాలలకు అత్యున్నత అర్హతలు కలిగిన అధ్యాపకులను బదిలీ చేయటం వల్ల పరిశోధన విభాగం పటిష్ఠమైందన్నారు. సమకాలీన ప్రపంచ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక, తక్షణ ఉపాధి కేంద్రకమైన వినూత్న కోర్సులను ప్రవేశ పెట్టడం వల్ల సిటీ కళాశాల విద్యార్థులు అనేక విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు పొందటమే కాక విశ్వవ్యాప్తంగా అత్యున్నత ఉద్యోగులుగా రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ.. గత నాక్ బృందం ఇచ్చిన సూచనలన్నింటినీ సంపూర్ణంగా అమలు చేయటంతో పాటు, కళాశాలకు స్వంత నిధులతో కొత్త భవనాన్ని సమకూర్చుకున్నామన్నారు. ఈ ఐదేళ్లలో అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులు, కార్యశాలలు నిర్వహించడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి నిర్మాణాత్మకమైన విధానాన్ని అమలు పరచడంలో కళాశాల కీలకమైన పాత్ర పోషించిందన్నారు. సిటీ కళాశాల అధ్యాపక బృందం అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మకమైన జర్నళ్ళల్లో 400కి పైగా పరిశోధనా పత్రాలు ప్రచురించటం వల్ల కళాశాల ఘనకీర్తి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ కళాశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీదేవసేన ఈ అపూర్వ ఘనత సాధించిన ప్రిన్సిపాల్ ను అభినందించారు.

ఘనకీర్తి సాధించటం సంతోషం..

తాము చదువుకున్న సిటీ కళాశాల దేశంలోనే ప్రతిష్టాత్మక గ్రేడ్ సాధించటం పట్ల పూర్వ విద్యార్థులుగా సంతోషపడుతున్నామని ఆచార్య హరగోపాల్, డాక్టర్. విద్యాధర్ భట్, అనంత మోహన్ తదితరులు తెలిపారు. ఈ సంబరాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా, బిల్డింగ్ ఇంచార్జీ డాక్టర్.యాదయ్య, మాధవి కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ నేత రుద్ర అశోక్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ ఉద్యమ నాయకులు, ఎమ్మెల్యే కేపి.వివేకానంద్‌కి అత్యంత సన్నిహితులు, జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ప్రజా సేవకులు రుద్ర అశోక్ జన్మదిన వేడుకలు శనివారం జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలోని ఆయన నివాసంలో స్నేహితులు మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు అశోక్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రజా సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సన్నిహితులు రంగారెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, స్నేహితులు చెంచారపు భాస్కర్ రెడ్డి, తెరాల శ్రీనివాస్ గుప్తా, పబ్బోజు వీరచారి,పాండాల శ్రీనివాస్ గౌడ్, కూరపాటి శ్రీరామరాజు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయండి



- ఇంటింటి ప్రచారం విరాళాల సేకరణ
- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. శనివారం షాపూర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం.. విరాళాల సేకరణలో చేయడం జరిగింది. డిసెంబర్ 7, 8 తారీఖులలో సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలు జయప్రదం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ... వచ్చే నెలలో జరిగే పార్టీ జిల్లా మహాసభలను ఆర్థిక సహకారం అందించి జయప్రదం చేయాలని.. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు, ఆహ్వానితులు, పరిశీలకులు, రాష్ట్ర నాయకులతో కలిపి 350 వరకు పాల్గొంటారన్నారు. పార్టీ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని రానున్న కాలంలో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలను రూపొందించుకొనుటకు ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. గతంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో.. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పారిశ్రామిక కేంద్రాల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని.. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని.. కనీస వేతనం అమలు చేయాలని.. పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారం కొరకై పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ.దేవదానం, రావుల స్వాతి పార్టీ కార్యకర్తలు దుర్గా నాయక్, యాదవరెడ్డి ప్రవీణ్, సద్దాం, చాంద్ పాష, శేఖర్ గౌడ్, అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా..





- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బేగంపేట డివిజన్ కార్యకర్తలతో, స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న నాలా సమస్యలను, వీలైనంత వరకు పరిష్కారం చేశామన్నారు. అదేవిధంగా రోడ్లు, డ్రయినేజీలు, మంచినీటి సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసామన్నారు. ఈ ప్రభుత్వం అభివృద్ధి పైన దృష్టిసారించటంలేదని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని, ఎవరు భయభ్రాంతులకు గురికావొద్దని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, రాజయ్య, రఘునాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే...

కూకట్‌పల్లి ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఫతేనగర్ డివిజన్‌కు చెందిన ఎస్.సాయి తేజ, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా.. రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు.

కాలనీలలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తా..

కేపీహెచ్‌బీ : కాలనీలలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కె.పి.హెచ్.బి కాలనీలోని శ్రీలా అపార్ట్‌మెంట్‌కు వెళ్లే మార్గంలోని డ్రయినేజీ నీళ్లు, వరద నీరు నిల్చుకోవడం అదేవిధంగా మలేషియన్ టౌన్షిప్‌లోని అధిక వర్షాలు వచ్చినప్పుడు వర్షం నీరు డ్రయినేజీ నీరు నిలిచిపోవడం వల్ల వాసనలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. కాలనీ అసోసియేషన్ల ఫిర్యాదుల మేరకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి శ్రీలా అపార్ట్‌మెంట్ మార్గాన్ని, మలేషియన్ టౌన్షిప్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీలా అపార్ట్‌మెంట్ వెళ్లే మార్గాన్ని వర్షపు నీరు, డ్రయినేజీ నీరు వెళ్ళుటకు సంబందించిన సమస్య ను స్థలా యజమానులతో మాట్లాడి పరిష్కారం చేస్తా మన్నారు. మలేషియన్ టౌన్షిప్‌లోని పలు అపార్ట్‌మెంట్ల లో డ్రయినేజీ నీళ్ల నిలిచిపోవడంతో వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు కాలనీ వాసులతో సమన్వయం చేసుకొని డ్రయినేజీ నీరు, వర్షపు నీరు వెళ్ళుటకు పరిష్కారం చేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, కాకర్ల సురేష్ ,ఆదినారాయణ, రాజేష్ , కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సొరెగూడెంలో నూతనంగా నిర్మించిన "ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్"ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, డివిజన్ అధ్యక్షులు శంభీపూర్ సుదర్శన్, నాయకులు కె.శ్రీశైలం, శ్రీను, బాల్ రాజ్, నాగార్జున, భాస్కర్, కార్యవర్గం సభ్యులు శేషయ్య కామేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ట..

జగద్గిరిగుట్ట: నల్లపోచమ్మ అమ్మవారి దయతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ దేవాలయం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారాలు అందిస్తారని తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఏ.వేణుయాదవ్, అడ్వకేట్ కమలాకర్, మక్సుద్ అలీ, మెట్ల శ్రీను, ఎర్రలక్ష్మయ్య, వెంకటేష్, ఎర్వ సాయికిరణ్, దేవాలయ చైర్మెన్ సురేందర్ రావు, కమిటీ సభ్యులు బండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని.. ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన డిపి కాలానికి చెందిన విజయ లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000 చెక్కును సదరు మహిళకి మాజీ ఎమ్మెల్యే శనివారం తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, మాజీ ఎమ్మెల్యేకి భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఎస్ మోడల్ స్కూల్‌లో కమ్యూనిటీ సహాయకులపై రోల్ ప్లే..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గ్రీన్ హిల్స్ కాలనీలోని సీపీఎస్ మోడల్ స్కూల్‌లో శనివారం కమ్యూనిటీ సహాయకులపై రోల్ ప్లే యాక్టివిటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమకు ఇష్టమైన సహాయకులు, పోలీసులు, వైద్యులు, సైనికులు, రైతులు, ఉపాధ్యాయులు, నాయకులు, అగ్నిమాపక సిబ్బందిని ఎంచుకున్నారు. వారి సంబంధిత యూనిఫామ్‌లను ధరించారు. ఆధారాలను ఉపయోగించే, వారు ఎన్నుకున్న సహాయకులు ఉపయోగించే సాధనాలు పరికరాలను ప్రదర్శించారు. విద్యార్థులు తమ పాత్రలను నమ్మకంగా ప్రదర్శించారు. సంఘంలో వారి సహాయకుల బాధ్యతలు, ప్రాముఖ్యత గురించి సమాచారాన్ని పంచుకున్నారు. ఈ ఆకర్షణీయమైన కార్యచరణ సృజనాత్మకత, పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలు, కమ్యూనిటీ సహాయకుల పట్ల ప్రశంసలను పెంపొందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ.వీరన్న, కరస్పాండెంట్ నీరజ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈటలను కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీజేపీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కార్యకర్తలకు సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లో బీజేపీ యువ నాయకులు సిరుసాని మహేందర్ వారి టీం 5 వేల సభ్యులను సభ్యత్వం నమోదు చేయించారు. ఈ మేరకు శనివారం ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాస కార్యాలయంలో వారు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది బీజేపీ అని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సభ్యత్వం జోరు పెంచాలని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ మోర్చా కార్యదర్శి అరకాల సుధ నాయకులు సిద్దిరాంరెడ్డి, హనుమంతచారీ, నాగరాజు, శ్యామ్, వినయ్, భానుప్రకాష్ జగదీప్ రాయ్, శివకుమార్, ముకేశ్, భాను తదితరులు ఉన్నారు.

ప్రజా మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకురావాలి..



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్ది బస్తీలో ఏ.ఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ బస్తీలో నెలకొన్న సమస్యలపై శనివారం పర్యటించారు. డివిజన్ పరిధిలో దాదాపు రోడ్లు, డ్రయినేజీ పనులు పూర్తి చేసుకున్నామని.. అందుకు అధికారులకు, స్థానిక కార్పొరేటర్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బస్తీలో గత కొద్దిరోజులుగా చేతి బోరు పంపు చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేయాలని స్థానికులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగు దొడ్లను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని కార్పొరేటర్‌ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో.. యువత కొరకు జిమ్‌ను ఏర్పాటు చేసే విషయంలో కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేయించం కాకుండా కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్ మట్టితో ఉన్న కాంపౌండ్ వాల్ లోపలి భాగంలో సీసీ వేయించామని, తదనంతరం అతి త్వరలో జిమ్ పరికరాల కొరకు కూడా ముందుగా బడ్జెట్ మంజూరు చేశామని తెలిపారు. కాంట్రాక్టర్ కూడా పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాడని.. కాబట్టి అతి త్వరలో జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేసి పార్ధివాడ బస్తీలోని యువత కొరకు జిమ్‌ను అందుబాటులోకి తీసుకు వస్తామని యువకులకు, స్థానికులకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జయమ్మ, గణేష్, శోభన్ బాబు, బబ్లూ, కో- ఆర్డినేటర్ సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్ సమస్యలు త్వరలో పరిష్కరిస్తా..



- పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ వాసులు, పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన నివాస కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై గాంధీ సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే ప్రగతి నగర్ కాలనీలో పర్యటిస్తానని.. ప్రగతి నగర్ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రయినేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే అవసరమున్న చోట యూజీడీ పైప్ లైన్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అతి త్వరలో చేపట్టి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీలో అవసరమున్న చోట వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని, వీధి దీపాలను సక్రమంగా వెలిగేలా చూడాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా పరిష్కరిస్తానని ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ వాసులు తిరుపతిరావు, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, రాము, ముత్తయ్య, ప్రభాకర్, రెడ్డి మోహన్, సారయ్య, వినోద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్‌లో మెకాత్లాన్ 2024 రోబోటిక్స్ యువ ఆవిష్కరణలు..



నవతెలంగాణ-దుండిగల్

సాంకేతిక జీవిత నైపుణ్యాలను పెంపొందిచే రేసర్ రోబో, అతి వేగంతో లైన్ ఫాలోవర్, అబాస్టకిల్‌అవాయిడర్ వంటి అదునాతన రోబోటిక్స్ సవాళ్ళను కలిగి ఉంది. 1500మంది విద్యార్థులు రోబోటిక్స్ స స్టైనబుల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులలో తమ నైపుణ్యాలు, ఆవిష్కరణలు ప్రదర్శించారు. హైదరాబాద్ ఎడిషన్ ఏకోఇన్నోవా సైన్స్ ఎగ్జిబిషన్ బ్రెయిన్ యాక్ బాటిల్ క్విజ్ వంటి పోటీలను కలిగి ఉన్న స్టెమ్ ప్రాజెక్ట్ లపైన దృష్టి సారించి.. 2024 యూత్ కౌన్సిల్ కామన్ వెల్త్ స్టూడెంట్ అసోసియేషన్, గ్లోబల్ ఎ.అండర్బాండింగ్ కామన్ వెల్త్ ఫర్ సస్టెన యిబుల్ డెవలప్ మెంట్ (జియూ ఎస్డి) సహకారంతో నిర్వహించిన ప్రముఖ స్టెమ్ ఫెస్ట్ మేకథెలాన్ 2024హైదరాబాద్ ఎడిషన్ యువ ప్రతిభ స్ఫూర్తి దాయకప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. 1500 మంది విద్యార్థులు పాల్గొని సైన్స్ రోబోటిక్ ఛాలెంజ్ లు వంటి పోటీలను ప్రదర్శించారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్కూల్ ప్రతినిధి, అర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ లోని బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్ జైది యువ ప్రతిభలను ప్రశంసించారు. మెకాత్లాన్ హైదరాబాద్ 2024 ఎడిషన్ మా విద్యార్థులు అద్భుతమైన సృజనతామ సృజనాత్మకత నిబద్ధతను హైలైట్ చేసిందని తెలిపారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను స్టెమ్ విద్య ఎలా పరిష్కరించగలదో నొక్కి చెప్పిందని ఇక్కడ ప్రదర్శించబడిన అసాధారణమైన ప్రాజెక్టులు స్టెమ్ సూత్రాల గూర్చి దృఢమైన అవగాహనే కాకుండ ప్రపంచ సమస్యలను పరిస్కరించగల సామర్థ్యాన్ని కూడా ప్రతిబింబిస్తాయి. అలాగే మెకాత్లాన్ వంటి స్టెమ్ ఫెస్ట్ లు సైన్స్ అండ్ టెక్నాలజీలో ఉత్సహకతను రేకేతిస్తాయని తెలిపారు. జిమ్మీ అహుజా మాట్లాడుతూ కె 12టెక్నో సర్వీసెస్‌లో స్టెమ్ హెడ్ విద్యార్థుల విజయాలు గురించి వాక్యాన్నించారు భవిష్యత్ లో మార్పులు చేసేవారుగా వారిని శక్తి వంతంచేస్తాయి. అర్కిడ్ ది ఇంటర్నేషనల్ స్కూల్ హెడ్ శ్లోక్ శ్రీవాస్తవా మాట్లాడుచు మెకాత్లన్ 2024 ప్రదర్శించబడిన ప్రాజెక్టులు పర్యావరణ స్పృహ, సాంకేతిక నైపుణ్యం యొక్క అద్భుతమైన స్థాయిని వెల్లడిస్తాయి. అనంతరం అర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ జోనల్ హెడ్ రవి నాయక్ మాట్లాడుచు మెకాత్లన్ 2024 స్టెమ్ ఫెస్ట్ విద్యార్థులకు తమ చదువుకు మించిన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. విద్యార్థుల విన్నుత పరిష్కరాలను గమనించిన తరువాత అనేక పరిశ్రమల, సంఘాలకువారు భవిష్యత్‌లో సహకారం అందిస్తారని నేను గట్టిగ నమ్ముతున్నానని తెలిపారు. వివిధ విభాగాల్లో హైదరాబాద్ ఎడిషన్ నుంచి విజేతలు 23, 24, తేదిలలో జరుగనున్న గ్రాండ్ ఫైనాలేలో తమ స్థానాలను కైవశం చేసుకున్నారని తెలిపారు.

కార్మికుల సమస్యలకు న్యాయం చేస్తా..



- హెచ్ఏడబ్ల్యూ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు

నవతెలంగాణ-బాలానగర్

కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హెచ్ఏడబ్ల్యూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్క నాగరాజు అన్నారు. బాలానగర్ హెచ్ఏఎల్ పరిశ్రమలో ఇటీవల జరిగిన యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో భాగంగా.. బీఎంఎస్ యూనియన్‌పై హెచ్ఏడబ్ల్యూ యూనియన్ కూటమిలో విజయం సాధించింది. శనివారం జరిగిన యూనియన్ అన్యూవల్ జనరల్ బాడీ గేట్ మీటింగ్‌లో ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి కర్కనాగరాజుకు గుర్తింపు వచ్చింది. యూనియన్ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించారు. అనంతరం కర్కనాగరాజు మాట్లాడుతూ యూనియన్ కూటమిని గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యంతో చర్చించి కార్మికులకు న్యాయం జరిగేలా కృషిచేస్తామని తెలిపారు.

కాలనీ వాసులంతా కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగంలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీఅధికారులతో, కాలనీ వాసులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జై భారత్ నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని.. వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కాలనీ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దు తామన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటా నని అదేవిధంగా డివిజన్‌లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు కుమార స్వామి, మహేష్, ప్రభాకర్ రావు, సాంబశివ రావు, సురేష్, వెంకటేష్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

సురభి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్ పరిధిలోని పటేల్ కుంట పార్క్‌లో శనివారం ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి సెంటన్నియల్ చార్టర్ ప్రెసిడెంట్ సురభి రవీందర్ రావ్ ఆధ్వర్యంలో.. ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పలువురికి తోడ్పడటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ దుర్గ వాణి సురభి, జోన్ చైర్ పర్సన్ రమేష్, ఇతర క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

ఎన్యుమరేటర్లకు సర్వేలో చేదు అనుభవం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేలో ఎన్యుమరేటరులాకు చేదు అనుభవం ఎదురైంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ కాలనీ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ అరోరా కాలనీలో శనివారం ఒక ఇంటికి నిర్వహించిన సర్వేలో భాగంగా వెళ్లిన ఇద్దరు మహిళ ఎన్యుమరేటరులపై ఇంటి యజమానుల కుక్కలను వదిలి దుర్భాషలాడారు. ఎన్యుమరేటరులు బంజారా హిల్స్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ. వారిని భయానికి గురి చేసి వెంటనే తమ ఇంటి నుంచి వెళ్లి పోవాలని చెప్పినట్లు ఇరువురు ఉన్నత అధికారులకు తెలిపారు.

సమగ్ర సర్వేకు సహకరించండి

- జంపన ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకి ప్రజలందరూ సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ శనివారం కోరారు. సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు జంపన ప్రతాప్ నివాసంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులు అడిగిన వివరాలను తెలపాలని కోరారు. సర్వే ఎన్యుమరేటర్లు ఇళ్లకు వెళ్ళినపుడు ఇంటి యాజమానులతో మర్యాదగా ప్రవర్తించాలని, సర్వే సక్రమంగా చేయాలనీ సూచించారు. తమ కుటుంభ సభ్యులతో పాటు బంధువుల వివరాలు. ఇతర వివరాలను తెలిపామని చెప్పారు. సర్వేలో ధఫేదార్ విజయ్ ఎన్యుమరేటర్లు, పుష్పలత. అనూష పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- మంత్రి పొన్నంకు విజ్ఞప్తి చేసిన సర్పంచుల సంఘం జేఏసీ



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేసి తమను ఆదుకోవాలని సర్పంచ్ల సంఘం జేఏసీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్‌తో పాటు పలువురు సర్పంచ్ సభ్యులు మంత్రుల నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులతో తాము తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా రాజకీయాలకతీతంగా స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన సర్పంచ్లమని తమకు రాజకీయాలు అంటగట్టి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. తాము అభివృద్ధి చేసిన ప్రాంతాలలో అన్ని రాజకీయ పార్టీ ప్రజలు ఉన్నారు అన్న విషయాన్ని మరవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 31 నాటికి బిల్లులు చెల్లించకపోతే తామంతా రోడ్లపైకి వచ్చి నిసర కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సర్పంచ్ సభ్యులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఓయూ

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడి సమావేశం ఓయూలో నిర్వహించారు. ఈ సమావేశంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఓయూ నూతన కమిటీనీ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓయూ అధ్యక్షురాలుగా కె.స్వాతి, ప్రధాన కార్యదర్శిగా రుక్మత్ పాషా, ఉపాధ్యక్షులు సతీష్, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా భువనలతో పాటు మరో 15 మందితో కమిటీనీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.సుమంత్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వాతి, రుక్మత్ పాషాలు మాట్లాడుతూ... అమరవీరుల స్ఫూర్తితో విద్యా రంగ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యా పరిరక్షణకు, ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ కోసం పోరాడుతామని తెలిపారు. పిడిఎస్‌యూ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

స్వచ్ఛతకు ప్రజల సహకారం అవసరం



- కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

నవ తెలంగాణ-బంజారా హిల్స్

సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్' స్వచ్ఛ హైదరాబాదులో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ సర్కిల్ 17, ఏహెచ్ఓ, చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఏలతో కలసి 8 రిక్షాలు, 50 డస్ట్ బిన్‌లు, మరికొన్ని తోపుడు రిక్షాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. సోమాజిగూడ డివిజన్ పరిధిలో స్వచ్ఛతపై అవగాహన సదస్సులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు బస్తీలు, కాలనీలు వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు అనేక స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని వ్యర్థాలు డబ్బాలలో వేసి అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని ఇందులో ప్రజల సహకారం ఎంతో అవసరమని వారి సహకారం లేనిది ఏ పని సఖ్యత కాదని వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే ఆత్మహత్యలే శరణ్యం



- తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఫోరం

నవతెలంగాణ-బంజారా హిల్స్

గత ప్రభుత్వ పాలనలో పనిచేసిన సర్పంచుల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేని పక్షంలో ఎందరో సర్పంచ్ అభ్యర్థులు ఆత్మహత్య చేసుకుని తమ జీవితాలను త్యాగం చేశారని వడ్డీలు కట్టలేని సర్పంచ్ అభ్యర్థులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫోరమ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ నరసింహారెడ్డి ప్రనిల్ చందర్లు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పాటుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించమని రాష్ట్రంలోని సుమారు 12,769 గ్రామ పంచాయతీల సర్పంచ్ల బాధలు వర్ణాతీతమని వడ్డీలకు డబ్బులు తెచ్చి ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వాములైన వారి కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణం వారి నిధులను విడుదల చేయాలని కోరారు. తాము చేసిన అభివృద్ధి పనులకు ప్రస్తుత ఎమ్మెల్యేలు మంత్రులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. కానీ వాటి కొరకు శ్రమించిన నిధులు సైతం కేటాయించిన సర్పంచుల ఆత్మహత్యలు ప్రభుత్వాలకు గుర్తు రావడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి సర్పంచ్ కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తమ వద్ద ఉన్న బంగారం, వ్యవసాయ భూములు అమ్మి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములైన తమకు బకాయిలు విడుదల చేసి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గానికి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బీమా సునీత, ఉపాధ్యక్షులు బలవంత్ రెడ్డి, అడ్వైజర్ అంజని ప్రసాద్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రజిత ప్రవీణ్ నాయక్, బాలయ్య, ప్రకాష్, రాజేందర్‌ను పాల్గొన్నారు.

కేంద్రం కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లు పెంచాలి

- బీసీ యునైటెడ్ ఫ్రంట్
- 2025 జనగణనతో పాటు కులగణనను చేపట్టాలి
- బీజేపీ ప్రధాని బీసీ అని డబ్బా కొట్టడం ఆపాలి
- బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు పాలూరు రామకృష్ణయ్య



నవతెలంగాణ-బంజారా హిల్స్

కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీ రిజర్వేషన్లను పెంచాలని బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు పాలూరు రామకృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్లకు బీసీల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటికైన బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ బీసీ అని డబ్బా కొట్టడం మాని కేంద్రములో కూడా 2025 జనగణనతో పాటు కులగణనను చేపట్టాలన్నారు. అందుకు ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు ఎంపీ డా.లక్ష్మణ్ కేంద్ర నాయకత్వం సానుకూలంగా నిర్ణయం తీసికొనేందుకు తనవంతు ప్రయత్నం చేయాలని లేని పక్షంలో బీజేపీ నుంచి బయటకు రావాలని డిమాండ్ చేశారు. అలానే బిహార్ సీఎం నితీష్ కుమార్, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తమ వంతుగా కులగణన కోసం గట్టి ప్రయత్నము చేయాలని కోరారు. అలా చేయలేని పక్షములో కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రెడ్డిగాండ్ల కులం బీసీ కులం కాదన్నారు. రెడ్డి గాండ్ల బీసీ కులం కాదని, వారు రెడ్లు అంటే కాపు కులానికి చెందిన వానని రామకృష్ణయ్య అన్నారు. నాటి రోశయ్య ప్రభుత్వము, రెడ్డి గాండ్లను బీసీ(బి) క్రమ సంఖ్య 6లో నున్న గాండ్ల, తెలుకుల, దేవతెలికులతో కలిపివారికి కూడా బీసీ బి సర్టిఫికెట్ ఇవ్వాలని ఆర్డర్ తెచ్చాడన్నారు. ఆతర్వాత బీసీ సంఘాలు అనేక ఉద్యమాల నిర్వహించిన తదనంతరం ఆ ఆర్డర్‌ను రద్దు చేయించామన్నారు. ఒకవేళ మళ్ళీ బీసీల్లో వారిని కలిపితే బీసీ యునైటెడ్ మళ్ళీ అన్ని బీసీ కులాలను కలుపుకొని మరొకసారి ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సముద్రాల తిరుపతి, వంతకాని శ్రీనివాస్, ఆత్మకూరి స్వామియాదవ్, నిడిగొండ మైనర్బాబు, వెన్నెంపల్లి మహేష్, విజయగిరి సత్యనారాయణ, మర్క కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఓయూ రిజిస్ట్రార్, ఓఎస్డీలకు వినతి



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రో. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్‌లకు వేరు వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. గతంలో అధికారులు ఓయూ పీహెచ్డీ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించ లేదు దీని మూలంగా విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పీహెచ్డీ ఎంట్రన్స్ టెస్ట్ లో ఓసీ, బీసీ సామాజిక వర్గానికి మధ్య 5శాతం మార్కుల తేడా బీసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 5 శాతం మార్కుల తేడా నిబంధన ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పోటీ పరీక్షలకు ఈ నిబంధన ఉందన్నారు. ఓయూ స్వయం ప్రతిపత్తి గల యూనివర్సిటీ కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ మొదటి తరం విద్యార్థులు చదవడానికి పరిశోధన చేయడానికి వస్తున్న వారికి పరిశోధన చేయడానికి అవకాశం కల్పించాలన్నారు.

యూజీసీ సూచించిన 57 సంవత్సరాల వయస్సు వరకు ప్రొఫెసర్ గైడ్ షిప్ రద్దు చేయాలని నిబంధనను ఎత్తివేయాలని, రిటైర్ అయిన ప్రొఫెసర్లను గైడ్ షిప్ ఇవ్వాలని, ఓయూ పీ.హెచ్డీ ఎంట్రన్స్ టెస్ట్‌లో యూజీసీ సెట్ నిబంధన ర్యాంక్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు. తక్షణం నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను కోరారు. సానుకూలంగా స్పందించినట్లు విద్యార్థులు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ అశ్వాన్, పీడీఎస్‌యూ పాషా నాయకులు కృష్ణ, శర్మ, మల్సార్ రాము సహజ కోటేశ్వర్ వంశీ పాల్గొన్నారు.

బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలి

- బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్‌కు విజ్ఞప్తి చేసిన బీసీ నాయకుడు లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

ఈమధ్య కాలంలో తరచుగా బీసీలపై దాడులు జరిగి కులం పేరుతో కుల వృత్తులను, కులాలను తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాలలో రజకులు తప్పకుండా బట్టలు ఉతకాల్సిందేనని గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం చేసి అలా బట్టలు ఉతకని రజకులను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సబ్ పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



- జిల్లా విద్యా అధికారి వడ్డేన్న
- ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్19 ఖో ఖో పోటీలు

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు విద్యాతో పాటుగా క్రీడల్లో రాణించాలని హైదరాబాద్ జిల్లా విద్యా అధికారి (డిఇఓ) డి.వడ్డేన్న సూచించారు. గత మూడు రోజులుగా హైదరాబాద్ జిల్లా గేమ్స్ పెడరేషన్ అండ్ వెస్లీ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల, బాలికల ఖో ఖో పోటీల ముగింపు కార్యక్రమంలో డి.వడ్డేన్న ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందజేశారు. ఓడిన వారు లోటు పట్లు సవరించుకొని మళ్ళీ రాణించాలని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఆరోగ్యమే మహా భాగ్యం అంటే అది కేవలం క్రీడాకారుల ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. అందుకే క్రీడలు జీవితంలో భాగం కావాలని సూచించారు. ఇదే ఉత్సహంతో రానున్న పరీక్షల్లో సత్తా చాటాలని, అత్యంత చాకచక్యంగా జీవితంలో రాణించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించలని సూచించారు. క్రీడా నిర్వాహకులకు, పిఈటిలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులు క్రీడల నిర్వహణ కోసం గ్రౌండ్, వసతులు కల్పించిన వెస్లీ స్కూల్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. బాలురల విభాగంలో మొదటి బహుమతి వరంగల్ జిల్లా, ద్వితీయ స్థానం హైదరాబాద్, మూడవ స్థానంలో రంగారెడ్డి జిల్లాలు గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి స్థానంలో మహబూబ్ నగర్, రెండవ స్థానంలో హైదరాబాద్, మూడవ స్థానంలో నల్లగొండ జిల్లాకు చెందిన వారు గెలుపొందారు. మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులు డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పియం.యోహాన్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.జక్కన్న, ఆర్గనైజర్స్ డా.నరసింహ యాదవ్, యాదయ్య గౌడ్, శివ రాజ్, పూర్వ విద్యార్థి జాతీయ గోల్డ్ మెడలిస్టు బొగ్గరి. ఇమ్మనియల్, ప్రో.సుబాన్ అల్లా, రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

మధుర నగర్ ఎస్ఆర్ ఆస్పత్రి వెనుక గల్లీలో జరుగుతున్న సీసీ రోడ్ పనులను శనివారం సీతాఫల్ మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ సీసీ రోడ్ పనులను దాదాపు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్థానికులతో మాట్లాడుతూ.. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య పాల్గొన్నారు. తదుపరి సమగ్ర కుటుంబ సర్వే సరళిని కార్పొరేటర్ పరిశీలించారు. నామాలగుండులోని ఉప్పర బస్తీలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సరళిని హేమ పరిశీలించారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని డోర్‌కి స్టికర్ అతికించారు. రెండు రోజుల తరువాత పూర్తి వివరాలకు జీహెచ్ఎంసీ సిబ్బంది వస్తారని వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యూసీడీసీఓ ధనుశ్రీ, ఆర్పి నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు విజయ లక్ష్మి, రేవతి, గగన పాల్గొన్నారు.

ఆకర్షిస్తున్న హస్తకళల ఎగ్జిబిషన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

హస్తకళావృత్తుల వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారి ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది హస్తకళలను..వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్తకళ కళాకారులను, వివిధ రకాల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్లో పొందుపరిచారు. కేవలం హస్తకళలే కాకుండా వినోదపరితమైన కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేసి చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాన్ని అందించే వివిధ క్రీడలను ఈ ఎగ్జిబిషన్‌లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే 171 ప్రాంతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రదర్శనలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రాధన్యత ఇస్తున్నట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా మెక్మా సంఘాలకు ప్రదర్శన మూలంగా ప్రోత్సాహం ఇచ్చేందుకు ఆదర్శకులు ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. అందంగా నైపుణ్యంగా చేతితో తయారుచేసినటువంటి కాటన్ దుస్తులు నైటీలు చేతి అల్లికలు బుట్టలు ఇంకా చెక్క సామాగ్రిలు కాకుండా అనేక చేతి ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శనలో ఉంచడంతో సందర్శకుల తాకిడి పెరిగిందని పేర్కొన్నారు.

బీసీ జర్నలిస్టులు సంఘటితం కావాలి

- తెలంగాణ బీసీ జర్నలిస్టు సంఘాల జేఏసీ



నవతెలంగాణ-బంజారా హిల్స్

సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులలో బీసీ జర్నలిస్టుల సంఖ్యనే ఎక్కువని జేఏసీ ప్రతినిధులు మేకల కృష్ణ యాదవ్, కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీసీ జర్నలిస్టుల మీద రోజు రోజుకు పెరుగుతున్న దాడులు కలవర పెడుతున్నాయని, అలాగే బీసీ జర్నలిస్టుల సంక్షేమం గాలికి వదిలేసిన ప్రభుత్వాలను మేలుకొలపాలని ఉద్దేశంతో ఈ జేఏసీని స్థాపించినట్టు తెలిపారు. ఈ మేరకు జేఏసీ లోగోని ఆవిష్కరించారు. బీసీ జర్నలిస్టుల కోసం ఏర్పడిన ఈజేఏసీ ప్రధానంగా 10 డిమాండ్లతో తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. జేఏసీ చేసిన డిమాండ్స్ ఇలా ఉన్నవి బీసీ కుల జర్నలిస్టు సంఘాల అసోసియేషన్ నుంచి అక్రిడేషన్ కమిటీలో ఒకరు సభ్యులుగా ఉండేలా, బీసీలు జర్నలిస్టు నడిపే పత్రికకు రేటు కార్డు ఛానల్‌కు అక్రెడిటేషన్ మంజూరు చేయలని కోరారు. బీసీ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. బీసీ జర్నలిస్టుల పిల్లల కోసం హైదరాబాదులో ప్రత్యేక హాస్టల్ నిర్మించడం కోసం కృషి చేయాలన్నారు. హైదరాబాదులో బీసీ జర్నలిస్టుల పిల్లలకు శిక్షణ, ఉద్యోగాలు కోసం నియామకాల కోసం కృషి చేయాలనీ బీసీ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కల్పించాలని, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫీస్ ఏర్పాటుకు స్థలం కానీ ప్రభుత్వ భవన కాని కేటాయించాలన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీ అసోసియేషన్ సభ్యత్వం తీసుకోవడానికి కృషి చేయాలన్నారు. బీసీ జర్నలిస్టు ప్రభుత్వ పరంగా ఇంటి స్థలం కేటాయించాలి డిమాండ్ చేశారు. ప్రతి స్కూల్ కాలేజీలో 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల సంఘాల జేఏసీ ప్రతినిధులు నీలకంఠం ముదిరాజ్, నరసింహా రావు ముదిరాజ్, రాజేష్, బొమ్మ అమరేందర్, డాక్టర్స్ రామ్మూర్తి పటేల్, మూదం శంకర్ పటేల్, చిలుకూరి హరిప్రసాద్, వెంకట్ దాదే తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరితో నా ప్రాణాలకు ముప్పు

- గ్రీన్ పార్క్ ఆవాస హెూటల్స్ డైరెక్టర్ ఆదాల దామోదర్ రెడ్డి భార్య రచన రెడ్డి



నవతెలంగాణ-బంజారా హిల్స్

గ్రీన్ పార్క్ హెూటల్స్, ఆవాస హెూటల్స్ సీఈఓ గౌతమ్ రెడ్డి, అత్త గుణపటి పార్వతి, భర్త దామోదర్ రెడ్డి నుంచి తనకు ముప్పు ఉందనీ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రచన రెడ్డి తెలిపారు. కోర్టు అనుమతితో భర్త ఇంట్లో ఉంటున్న తనని ఈ నెల 6న బౌన్సర్లని పంపించి ఇంటి నుంచి బలవంతంగా పంపించడంతో పాటు తన పైన దాడి చేసి తన రెండు మొబైల్స్ కూడా లాక్కున్నారని ఆరోపించారు. తన పైన దాడి చేసి, బౌనర్లు తనని కారులో తీసుకెళ్లడానికి ప్రయత్నించిన సమయంలో పక్క ఇంటి వారు రావటంతో తనను వదిలి పారిపోయారని మా పేరెంట్స్ వచ్చాక అపోలో హాస్పిటల్‌లో అడ్మిట్ అవడం జరిగిందన్నారు. నా పైన జరిగిన దాడి పైన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తన పైన దాడి చేసిన వారిని అరెస్టు చేసి, తన మొబైల్స్ తనకు ఇప్పించాలనీ కోరారు. ప్రస్తుతం తనకు, భర్తకు మధ్య డైవర్స్ కేసు కోర్టులో ఉందనీ కోర్టులో ప్రొడ్యూస్ చేసే చాలా ఆధారాలు నా ఫోన్ లోనే ఉన్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకొని పక్షంలో పోలీస్ స్టేషన్ వద్ద బైటయిస్తాననీ తన భర్త, అత్త నుంచి తనతో పాటు తన కుటుంబ సభ్యులకు చెల్లెళ్ళకు ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తపరిచారు.

11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com



మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమాచారం సేకరించిన ఎన్యుమరేటర్లు, సర్వే బుక్‌లో ప్రశ్నపత్రం నుండి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో వాటిని ఎన్యు మారేటర్లు నమోదు చేసుకున్న దృశ్యం. ఈ సర్వేలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, డీ.సీ. ప్రశాంతి, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాంతో పాటు తదితర అధికారులు. నవతెలంగాణ సిటీబ్యూరో

ఫిల్మ్ నగర్‌లో ఆక్రమణలను తొలిగించిన హైడ్రా

నవతెలంగాణ-సిటీబ్యూరో బంజారాహిల్స్



ఫిల్మ్‌నగర్‌లో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలిగించారు. ఫిలింనగర్‌లోని పధాన రహదారి ఆను కుని కొందరు ఆక్రమార్కులు ఆక్రమించి నిర్మించిన కట్టడంపై హైడ్రాకు స్థానికుల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఫిలింనగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా అధికారులు, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారించారు. అంతేకాకుండా అదే స్థలానికి అనుకుని వున్న ఇంటి ప్రహరీని సైతం ఆక్రమించి నిర్మించినట్టు గుర్తించిన హైడ్రా అధికారులు రేకుల షెడ్డుతో పాటు ప్రహరీని కూల్చేశారు. కూల్చివేతలపై జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు పూర్తి వివరాలను వెల్లడించారు. దాంతో కూల్చీవేసిన స్థలంలో వెంటనే రోడ్డు నిర్మించాలని జోనల్ కమిషనర్‌కు హైడ్రా కమిషనర్ సూచించారు. కూల్చివేతల అనంతరం హైడ్రా సిబ్బంది వ్యర్థాలను తొలగించారు. ఆక్రమణల కూల్చివేయడంతో రహదారి విస్తరణ జరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

'అంబిటస్ వరల్డ్ స్కూల్' వార్షిక క్రీడోత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



బౌరంపేటలోని "అంబిటస్ వరల్డ్ స్కూల్"లో శనివారం వార్షిక క్రీడోత్సవాలను అత్యంత వైభవం గా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పాఠశాల విద్యా ర్థుల కోసం "అంబిలీప్" పేరిట ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మార్చ్‌పాస్ట్‌తో పాటు ప్రారంభ ఆహ్వాన నత్యాలు, పిరమిడ్లు, చిన్నారుల సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను రంజింపజేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీల్లో పాఠశాల అంతర్గత విద్యార్థి విభాగాలైన ఆక్వా, ఆష్ట్రా, జియో, పైరోల మధ్య సాకర్, బాస్కెట్ బాల్, తైక్వాండో, క్రికెట్, స్కేటింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ లాంటి క్రీడలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ బాస్కెట్ బాల్ సమాఖ్య కోచ్ సంతోష్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి తదనంతరం మాట్లాడారు. క్రీడలు విద్యా ర్థుల శారీరక ధారుఢ్యానికి, మానసిక వికాసానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఉప యోగపడుతాయని తెలిపారు. పాఠశాల విద్యార్థుల ందరూ వివిధ ఆటల్లో, విభాగాల్లో పాల్గొని క్రీడో త్సవాల్లో ఉత్సాహాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమం లో విద్యాసంస్థల వైస్ చైర్మెన్ పాండురంగాచారి, అకాడమిక్ హెడ్ డాక్టర్ అనుభూతి శుక్లా, అంబిటస్ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత హరిక్రిష్ణన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవి మోటూరి పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రోత్సాహక పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, దడంగా, చైతన్యవంతంగా ఉండాలని సూచించారు. ఆటల ఆవశ్యకతను, విద్యపై వాటి ప్రభావాన్ని తెలియజేసి ఓవరాల్ చాంపియన్ షిప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన జియో, ఆక్వా విభాగాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత హరిక్రిష్ణన్ వార్షిక నివేదికను సమర్పించగా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవి మోటూరి కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

'ప్రతి ఒక్కరికీ టీకాలు సాధ్యమే'

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రతి ఒక్కరికీ టీకాలు అందించడం సాధ్యమే అని డాక్టర్ ప్రణీతారెడ్డి, కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్ అండ్ పీడియాట్రిషియన్, ఏసీఎల్‌పీ లాక్టేషన్ ట్రైనర్, కిమ్స్ కడల్స్, కొండాపూర్ వారు తెలిపారు. ఈ ఏడాది వ్యాపింపు చేసిన టీకా కార్యక్రమం 50 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భం గా వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 60 ఏండ్లలో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న టీకా కార్యక్రమాలు అనేక వ్యాధులను పూర్తిగా నివారించడంలో సహకరించాయని తెలిపారు. చరిత్రలో అత్యంత ప్రాధాన్య మైన ప్రాణరక్షక చర్య గా ఇది నిలిచిం దని తెలిపారు. టీకాలు శరీరంలో వ్యాధి నిరోధకాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయనీ, ఇవి అనేక రకాల వ్యాధికారకాలను అడ్డుకుంటాయని తెలి పారు. వ్యాధిని ఎదుర్కొనే కన్నా టీకాల ద్వారా వ్యాధిని రోధకాలను అభివృద్ధి చేసుకోవడం మరింత సురక్షితమైనదని తెలిపారు. ఐదు దశాబ్దాల్లో ఒకప్పుడు భయపెట్టిన స్మాల్‌పాక్స్, పోలియో వంటి గంభీర వ్యాధులు అదుపులోకి వచ్చాయని తెలిపారు. 14 రకాల వ్యాధి కారకా లను అడ్డుకునే టీకాలు, ఏడాదిలోపు పిల్లల మరణాలను 40 శాతం తగ్గించాయనీ, ఈ చర్యల వల్ల మన భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే కాకుండా, వారి జీవన వనరుల పరిరక్షణలోనూ సహకరిం చాయని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు టీకాల ప్రాముఖ్యత ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం అని తెలిపారు. టీకాలపై ఎలాంటి సందే హాలను ప్రోత్సహించకూడద న్నారు. టీకాలు ఇవ్వండి- చిన్నారుల ప్రాణాలను రక్షించండి అని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం -6 ద్వార ఓటరుగా నమోదు చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ గోషామహల్ సర్కిల్ -14 జూనియర్ అసిస్టెంట్ నాగ మల్లేశ్వరి తెలిపారు. శనివారం మాట్లాడుతూ.. గోషా మహల్ నియోజకవర్గంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో బీఎల్‌ఓ ద్వారా నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటు ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో ఓటర్లు తమ వివరాలను చెక్ చేసుకోవాలని సూచిం చారు. ఏదైనా లోపం ఉంటే వెంటనే ఫారం-8 ద్వార సరి చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం అన్నింటికీ ఫారం-8 ద్వారా ఆన్‌లైన్‌లో www.voters.eci.gov.i లేదా, ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని సవరణలు చేసుకోవచ్చునన్నారు. సవరణ సహాయం కోసం ఓటరు హెల్ప్ లైన్ నెంబర్ 1950 పని వేళలో సంప్రదించ వచ్చునని సూచించారు.

సెపక్ తక్రా క్రీడాను కేలో ఇండియాలో చేర్చాలి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పెరిక సురేష్ వినతి

నవతెలంగాణ-అంబర్‌పేట



సెపక్ తక్రా క్రీడాను కేలో ఇండియా లో చేర్చి గ్రామీ ణ స్థాయి యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారు లుగా ఎదగడానికి కృషి చేయాలని అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షుడు పెరిక సురేష్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు పెరిక సురేష్ కేంద్ర మంత్రి జీ.కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఏర్పాటు చేసిన కేలో ఇండియా దేశంలో ఎంతో మందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. సెపక్ తక్రా ను కేలో ఇండియాలో చేర్చడంతో పాటు రాష్ట్రంలో కేలో ఇండియా స్టేట్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (కేఐఎస్‌సీఈ), కేలో ఇండియా అక్రిడేటెడ్ అకాడమీలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఫలితంగా తెలంగా ణలో సెపక్ తక్రా క్రీడాభివృద్ధికి దోహద పడుతుందని కిషన్‌రెడ్డిని అభ్యర్థించారు. మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ తరువాత ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన నూతన అధ్యక్షుడు పెరిక సురేష్‌ను కిషన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు ఎదురు ప్రశ్నలు

- ఆస్తుల వివరాలు మీకెందుకు?
- ప్రజాపాలన దరఖాస్తులు ఎమయ్యాయని నిలదీత
- సక్రమంగా సాగని సమగ్ర సర్వే

నవతెలంగాణ-అంబర్‌పేట



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల)కు వచ్చిన ఎన్యూమరేటర్ల కు ప్రజల నుంచి కష్టాలు తప్పడం లేదు. సర్వే చేయడానికి వచ్చిన వారిని కనీసం ఇండ్లల్లోకి కూడా రానివ్వడం లేదు. మేమెందుకు వివరాలు చెప్పాలంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలో మేము పెట్టుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని ఎదురు ప్రశ్ని స్తున్నారు. ఇలాంటి పరిస్థితి అంబర్‌పేట నియోజక వర్గంలో శనివారం సర్వే కోసం వచ్చిన కొందరు ఎన్యూ మరేటర్లకు ఎదురైంది. వివరాల్లోకెళితే.. అంబర్‌పేట నియోజకవర్గం లో కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్ అంబర్‌పేట డివిజన్ ఉన్నాయి. ఈ ఐదు డివిజన్లలో డివిజన్‌కు ఒక నోడల్ అధికారి ఉన్నా రు. అధికారి నేతృత్వంలో ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతి రోజు పది ఇండ్ల కు వెళ్లి సర్వే చేయాలి. సర్వేలో 75 ప్రశ్న లు ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటిగా అడిగి సమాధానాలు తెలుసుకొని ఫారం నింపాలి. ఇందులో భాగంగా సర్వే కోసం ఇంటికి వెళ్లిన ఎన్యూమరేట ర్లకు ప్రజల నుంచి చుక్కలు కని పిస్తున్నాయి. ఎదురు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకు వివరా లు చెప్పాలంటూ ప్రశ్నిస్తు న్నారు. గతంలో తాము ఇచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు ఏమ య్యాయంటూ ఎన్యూమరేటర్లను అడుగుతున్నారు. ఆస్తుల వివరాలు ఎందుకు చెప్పాలంటున్నారు. కొందరైతే ఇండ్లలోకి రానివ్వడం లేదంటున్నారు. నల్లకుంట డివిజను లోని న్యూనల్లకుంట ప్రాంతంలో కొందరు తాము ఏ వివరాలు చెప్పేది లేదంటూ వారు ఇంటి తలుపులు కూడా తెరవడంలేదని సమాచారం. గోల్నాక కూరగా యల మార్కెట్‌లో సర్వే వివరాలు చెప్పేందుకు కొందరు నిరాకరించినట్టు తెలిసింది. కొన్ని ప్రాంతాలలో శనివారం సర్వే చేయాల్సి ఉండగా ఇంకా స్టిక్కరింగ్ మాత్రమే చేశారు. మరికొన్ని ప్రాంతాలలో ఎన్యూమరేటర్లు స్టిక్కర్స్ ను ఇంటికి అతికించాల్సి ఉండగా, ఇంట్లో ఉన్న యజ మాని పేరు రాసి ఇచ్చి స్టిక్కర్ అతికించకుండా వెళ్లారు. గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. మొత్తం మీద మొదటి రోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల నుంచి సరైన సహకారం లభించలేదు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ అవేర్‌నెస్ సెషన్

- బొల్లారం సెంట్ ఆన్స్ జూనియర్ కాలేజీలో నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బొల్లారంలోని సెంట్ ఆన్స్ జూనియర్ కాలేజీలో శనివారం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ అవేర్‌నెస్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాన్ కమిషన్డ్ ఆఫీసర్ సర్జెంట్ ఎం.ఎం.రాజ, నాన్ కమిషన్డ్ ఆఫీసర్ కార్పొరల్ ఎస్.సందీప్, కాలేజీ కో-ఆర్డినేటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పరిశీలన..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోషామహల్ జీహెచ్‌ఎంసీ సర్కిల్-14 యూసీడీ వింగ్ ఏసీ యూసీడీ చంద్ర కాంత్ రెడ్డి, డీసీ విద్యాధర్, సీఓ తుంగ సమ్మయ్య, డీపీవో లక్ష్మీ బాయి పరిశీలించారు. సర్వే విజయవంతంగా కొనసాగు తుందన్నారు.

ఘనంగా మొదలైన భక్తి టీవీ కోటి దీపోత్సవం

నవతెలంగాణ-ముషీరాబాద్

అశేష జనవాహిని భక్త కోటి నడుమ ఘనంగా భక్తి టీవీ కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా మొదలైంది. ఈ దీపోత్సవంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, జస్టిస్ సూరేపల్లి నంద హాజర య్యారు. మొదటి రోజు సమస్త పుణ్య నది జలాలతో కాశీస్పటిక లింగానికి శత అష్టోత్తర శంఖాభిషేకం వేద పండితులు నిర్వహించారు.

IN THE COURT OF THE I ADDITIONAL DISTRICT JUDGE :: KADAPA
I.A.No. 55/2023
M.V.O.P.No.42/2012

Mohammad Saleem. ...Petitioner.

Vs.

D.Veeraiah S/o late D.Ramaiah, aged 57 years, Hindu, Driver of A.P.S.R.T.C. Bus bearing No.AP-28-Z-0893, resident of H.No.20/7/6/F, Chilkanagar, Upal, R.R.District. ...Respondent No.1

NOTICE TO RESPONDENT No.1

The above I.A. and M.V.O.P. is filed by the petitioner against you and another, it is posted on **18.11.2024** for your appearance before the above Court. You may appear on that day by 10.30 A.M. before the above Court and raise objections if any, otherwise orders will be passed against you.

// BY ORDER OF THE COURT //
M. SAI NIRANJAN BABU, B.A., B.L., B. VENKATA SUBBAIAH, B.Com., B.L., Advocates,
Kadapa.

IN THE COURT OF II JUNIOR CIVIL JUDGE CUM II ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI : AT: MALKAJGIRI
O.S.No.484 of 2020

Between:
Bank of Baroda, A.S.Rao Nagar Branch Hyderabad Rep. by its Chief Manager ...Plaintiff
and
M/s.Sree Laxmi Bio Industries and others ...Defendants

1.M/s.Sree Laxmi Bio Industries Rep by its Proprietor Mrs. T.Anasurya, Flat no 202, H.No.2-2-647/188, Sai Shankar Apartment, C E Colony, Bagh Amber Pet, Hyderabad-500 013
2.Mrs.T.Anasurya, W/o. Mr.Tammana Srinivas, age 46 yrs, Flat no.202, H.No.2-2-647/188, Sai Shankar Apartment, CE Colony, Bagh Amber Pet, Hyderabad-500 013

Please take nouce that the above O.S.is filed against you for recovery of money Rs.9,25,953.76 and the same is posted to 27.11.2024 for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date at 10.30 A.M. failing which, the matter will be decided ex-parte.

(By Court Order),
SRINIVAS CHITTURU
ADVOCATE.
3-4-533, BARKATPURA
HYDERABAD-500 027
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT :: AT HYDERABAD
O.S.No. 3306 of 2024

Between :
Union Bank of India, Khairtabad Branch Hyderabad rep. by its Senior Branch Manager ...Plaintiff
Vs.
S.V. Printers & others ...Defendants

SUMMONS:

To
D-1) M/s. S.V. Printers
Rep by it's Prop
Mr Telugu Srinivasulu
6-2-966/ 4/1 /B, 2nd Floor, Opp: Dakshin Bharat Hindi Prachar Sabha, Khairtabad Circle, Hyderabad -500004

Take Notice that the Plaintiff has filed the above suit for recovery of Rs.6,40,649/- along with subsequent interest and costs from you and others. The summons sent to you has been returned un-served. Now the Hon'ble Court orders you either to appear in person or through a pleader on 05-12-2024 by 10.30 AM or show cause as to why the relief claimed should not be granted. In case of non-appearance the Hon'ble Court will set you ex-parte and the suit will be decided as per law.

// BY ORDER//
V. RAGHU
Advocate
4-1-750, J.N. Road, Hyderabad-500001
Mb.9440051529.
COP No.3617/2020
raghuadvocate17@yahoo.in

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా కోర్టు (MACT)
AT : మిర్యాలగూడ
M.V.O.P.NO. 16 OF 2022

Between:
దైద సైదులు ... పిటీషనర్
మరియు
జె. రేణుక మరియు ఇతరులు ... ప్రతివాదులు

To
జె. రేణుక W/o Not known , వయస్సు: మేజర్, నివాసం: ప్లాట్ నెం.5, బ్లాక్ నెం. 5, ఆటోనగర్, హయత్‌నగర్, హైదరాబాద్. రంగారెడ్డి జిల్లా.(R-1) (లారీ నెం. AP-29-TA -5299 గల యజమాని)

ఇందు మూలముగా మొదటి ప్రతివాది అయిన మీకు తెలియజేయునది ఏమనగా! మీరు యజమానిగా ఉన్న లారీ నెం. AP-29-TA -5299 గల వాహనాన్ని మీయొక్క డ్రైవర్ అయిన గంధమల్ల పాండు అతివే గంగా, అజాగ్రత్తగా నడిపి రెండు బర్రెలను ఢీ కొట్టడంతో రెండు బర్రెలు మృతిచెందినాయి. బర్రెల మృతికి గాను నష్టపరిహారం కోరుతూ బర్రెల యజమానియైన దైద సైదులు పై కోర్టులో మీపైన, డ్రైవర్, మరియు ఇన్సూరెన్స్ కంపెనీలపైన కేసు దాఖలు చేసియున్నాడు. ఈ కేసులో లారీ యజమాని అయిన.(R-1) మీరు కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి మీకు అందలేదు. పైన పేర్కొనబడిన కేసు తేదీ : 14-11-2024న మీ హాజరు కోసం పై కోర్టులో వాయిదా ఉన్నది. కావునా ఈ నోటీసును కోర్టు సమనుగా భావించి తేదీ : 14-11-2024న ఉదయం. 10-30 ని.లకు స్వయంగా మీరు గానీ, మీ తరపు న్యాయవాది గాని హాజరు కాగలరు. లేని ఎడల మీరు పరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు,
ఎం.సి. కోటిరెడ్డి,
ఎం. ఉమాశంకర్‌రెడ్డి,
జిల్లేపల్లి శ్రీనివాస్,
న్యాయవాదులు,
మిర్యాలగూడ.

IN THE COURT OF THE HON'BLE IV ADDL.DIST JUDGE AT::SANGAREDDY:: (BEFORE THE MOTOR VEHCILE ACCIDENT CLAIMS TRIBUNAL)
I.A.No. 420 of 2024
In
O.S.No. 142 of 2015

BETWEEN:
D.Padma and others ..PETITIONERS/CLAIMANTS
AND
G.Sunil reddy and another ..RESPONDENTS/DEFENDANTS

NOTICE

To,
1.Sunil Reddy S/o. Yadagiri reddy, major Occup:Business R/o.H.No. 19-2-18,Kishan Bagh Hyderabad.
2.Sri Ram General Insurance Co Ltd, Reptd by its,Br.Manager D.No.1-3-564/1 East Maredpally Secundrabad.

Take notice that the above named Petitioners/Claimants filed the above Petition to condone the delay. The Petition is coming for your appearance and Counter on 20-11-2024 at about 10-30 A.M in the above Hon'ble court. If you are failed to appear on the said date and time before the court either in person or through an Advocate, the matter will be decided on the material available in the file.

//BY ORDER OF THE COURT//
S. N. C H A R Y,
S. A D I T H Y A AND
A.LAXMINARAYANA
ADVOCATES,
D.No.48-559 Ganesh Naar Chintal, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.No. 282 of 2023

Between:-
A. Ravinder Reddy and (2) others ...Plaintiffs
AND
A. Umapathi Reddy and others ...Defendants

To,
Abdul Raheem S/o. Omer Virani, aged about 68 years, Occ: Business, R/o. H.No.12-2-45, Yousufein, Morad Nagar Kunta, Apartment 3rd Floor, Flat No.304, Hyderabad. ...Defendant No.4

Whereas, the plaintiffs filed the suit vide O.S.No.282 of 2023for declaration of title, consequential injunction and declare the Doc.Nos.3298/91, 198/06 and 5956/06 as null and voidagainst you and others in respect of the suit schedule property on the file of Hon'blePrincipal Junior Civil Judgeat Sangareddy and the said suit is now stands posted on **20-11-2024** for your appearance. Hence, you are hereby informed to appear before the Hon'blePrincipal Junior Civil Judgeat Sangareddy on 20-11-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
P. VINOD REDDY
Advocate
Sangareddy District

IN THE COURT OF THE HON'BLE VIII ADDL DISTRICT JUDGE:: RANGA REDDY DISTRICT, AT: L.BNAGAR
I.A.NO.683 of 2021
IN
L.G.C.960 of 2016
IN
(old LGC No.29 of 2006)

Between:
M/s.Bandis Investments Pvt.Ltd. ...Petitioner/Third Party/ Proposed Respondent No.45
AND
The State of A.P., Rep. By Revenue Divisional Officer, Chevella Division& others. ...Respondents/Applicant & Respondents

To,
1.K.Jayaprakash Rao, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao & Co.,Malakpet Hyderabad. (LR of Respondent No.8) (R-27)
2.K.Bharatveer, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao &Co.,Malakpet, Hyderabad. (LR of Respondent No.8) (R-28)
3.Mohd.Abdul Ghani, S/o Mohd. Abdul Raheem, R/o TaleemMalled Hyderabad [impleaded as per order in IA No. 275/2007 dated 2-5-2008] All presently staying at 5-2-576, N.S.Road, Hyderabad, rep. by their GPA holder Sri Mohd. Nizamuddin, S/o Late Mohd. Sardauddin, aged about 74 yrs, Occupation Business, R/o 19-3-107/6, Jahnuma, Hyd. (R-40)
4.Smt.S.Bharathi Murthy, W/o Late S.L.Murthy, Aged about 62yrs, R/o 10-2-10, Matrusri Co-op Housing Society Ltd., Plot No.205, 2nd Floor, A.C.Guards Hyderabad. Proposed respondent Applicant in LGC No.63 of 2007 (R-41)

Take notice that above named Petitioner filed the above interlocutory application No.683 of 2021, pleased under Order I Rule 10 of cpc, to add the Petitioner herein as Respondent No.45 in the above L.G.C.No.960 of 2016 (old L.G.C. No.29 of 2006). The above I. A is stand posted to 22.11.2024, for your appearance. Therefore, you above all are directed to appear in person or through advocates on 22.11.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.M.V.DURGA PRASAD
M.MAHESH
ADVOCATES
Plot No. 332-B, Phase -III, Road No.82, Filmnagar, Jubilee Hills -500096
Phone: 91-9391019754
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
I.A.No.3217 of 2021
In
O.S.No.3217 of 2021

Between:
Sri.Vipparla Samadhanam R/o. H.No.3-273, Road No.3, DLRL Colony, Prashanthi Hills, Meerpet, R.R.Disrict. ...Plaintiff
AND
1.Smt.Malgari Kalpana W/o. Modem Vijay Kumar, R/o.16-2-76 1/D/40, Asmangadh, Malakpet, Hyderabad, T.G.
2.Smt.Talloju Viswagna Lavanya W/o.T.V.Keshava Teartha, R/o. Plot No.87, Abhyudaya Nagar, Vanasthalipuram, Hyderabad, R.R.District.
3.Vishnu Goud S/o.Late A.Narahari Goud, R/o.H.No. 8-5-28, Karmanghat, Saroor Nagar, R.R.District 500079, T.G. ...Defendants

My client has filed the above suit in O.S.No.702 of 2021 for Declaration of Title, Recovery of Possession & Declaration of Regd Sale Deeds vide Doct No.6165/19 91, dt:19-06-1991, Doct No.3008/ 2001, dt: 29-03-2001 & AGPA Doct No.2385/2020, dt: 18-03-2020 as null and void not binding on the plaintiff against the Defendants which is pending before this Hon'ble Court for appearance. The Hon'ble Court has directed the plaintiff herein to served the notice through Publication to Defendant No.1 to 3

As per the order of the Hon'ble Court I am issuing this notice to you for your apperance before this Hon'ble Court either in person or through pleader on 18-11-2024 at 10:30 AM, otherwise the matter may be decided according to law.

// BY ORDER OF THE COURT //
Sd/-
M/s.VARALA SURESH
K.SUBRAMANYAM RAO
ADVOCATE & ASSOCIATES
Office at 17-2-790, Near Madannapet Water Tank, Opp: Shivalayam Temple, Saidabad, Hyderabad-500023, T.S..
Cell: 99892 56352

IN THE COURT OF THE HON'BLE VIII ADDL DISTRICT JUDGE:: RANGA REDDY DISTRICT, AT: L.BNAGAR
I.A.NO.693 of 2021
IN
L.G.C.960 of 2016
IN
(old LGC No.29 of 2006)

Between:
M/s.Hetero Labs Ltd. ...Petitioner/Third Party/ Proposed Respondent No.47
And
The State of A.P., Rep.By Revenue Divisional Officer, Chevella Division& others. ...Respondents/Applicant& Respondents

To,
1.K.Jayaprakash Rao, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao & Co.,Malakpet Hyderabad. (LR of Respondent No.8) (R-27)
2.K.Bharatveer, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao &Co.,Malakpet, Hyderabad. (LR of Respondent No.8) (R-28)
3.Mohd.Abdul Ghani, S/o Mohd. Abdul Raheem, R/o TaleemMalled Hyderabad [impleaded as per order in IA No. 275/2007 dated 2-5-2008] All presently staying at 5-2-576, N.S.Road, Hyderabad, rep. by their GPA holder Sri Mohd. Nizamuddin, S/o Late Mohd. Sardauddin, aged about 74 years, Occupation Business, R/o 19-3-107/6, Jahnuma, Hyd. (R-40)
4.Smt.S.Bharathi Murthy, W/o Late S.L.Murthy, Aged about 62 yrs, R/o 10-2-10, Matrusri Co-op Housing Society Ltd., Plot No.205, 2nd Floor, A.C.Guards Hyd. Proposed respondent Applicant in LGC No.63 of 2007 (R-41)

Take notice that above named Petitioner filed the above interlocutory application No.693 of 2021, pleased under Order I Rule 10 of cpc, to add the Petitioner herein as Respondent No.47 in the above L.G.C.No.960 of 2016 (old L.G.C. No.29 of 2006). The above I. A is stand posted to 22.11.2024, for your appearance. Therefore, you above all are directed to appear in person or through advocates on 22.11.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s. M.V.DURGA PRASAD
M.MAHESH
ADVOCATES
Plot No. 332-B, Phase -III, Road No.82, Filmnagar, Jubilee Hills -500096
Phone: 91-9391019754
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE VIII ADDL DISTRICT JUDGE:: RANGA REDDY DISTRICT, AT: L.BNAGAR
I.A.NO.694 of 2021
IN
L.G.C.960 of 2016
IN
(old LGC No.29 of 2006)

Between:
M/S.HeteroMarbles Private Limited. ...Petitioner/Third Party/ Proposed Respondent /No.46
And
The State of A.P., Rep. By Revenue Divisional Officer, Chevella Division & others. ...Respondents/Applicant &Respondents

To,
1.K.Jayaprakash Rao, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao & Co., Malakpet, Hyderabad.(R-27)
2.K.Bharatveer, S/o Late Seetaiah Gupta, R/o Plot No.167, Sri Krupa Market, M.S.Sri Jayaprakash Rao & Co.,Malakpet, Hyd. (R-28)
3.Mohd.Abdul Ghani, S/o Mohd. Abdul Raheem, R/o TaleemMalled Hyderabad [impleaded as per order in IA No.275/2007 dated 2-5-2008] All presently staying at 5-2-576, N.S.Road, Hyderabad, rep. by their GPA holder Sri Mohd. Nizamuddin, S/o Late Mohd. Sardauddin, aged about 74 years, Occupation Business, R/o 19-3-107/6, Jahnuma, Hyd. (R-40)
4.Smt.S.Bharathi Murthy, W/o Late S.L.Murthy, Aged about 62yrs, R/o 10-2-10, Matrusri Co-op Housing Society Ltd., Plot No.205, 2nd Floor, A.C.Guards Hyderabad. Proposed respondent Applicant in LGC No.63 of 2007 (R-41)

Take notice that above named Petitioner filed the above interlocutory application No.694 of 2021, pleased under Order I Rule 10 of cpc, to add the Petitioner herein as Respondent No.46 in the above L.G.C.No.960 of 2016 (old L.G.C.No.29 of 2006). The above I.A is stand posted to 22.11.2024, for your appearance. Therefore, you above all are directed to appear in person or through advocates on 22.11.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.M.V.DURGA PRASAD
M.MAHESH
ADVOCATES
Plot No. 332-B, Phase -III, Road No.82, Filmnagar, Jubilee Hills -500096
Phone: 91-9391019754
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VI ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY, L.B. NAGAR
O. S. No. 628 of 2024

BETWEEN:
1. Sri Madasu Vijay Kumar, S/o late M. Venkat Rao Madasu, R/o H.No.23-6- 1010/1, Lal Prasad Galli, Shahlibanda, Hyderabad.
2. Sri Madasu Srinivas, S/o late Madasu Venkat Rao, R/o H.No.16-11- 16/207/B, Malakpet, Sripuram Colony, Hyderabad.
3. Sri Madasu Ashok Kumar, S/o late M. Venkat Rao, R/o H.No. 16-11-16/20/B, Sri Puram Colony, Malakpet, Hyderabad. 4. Sri Madasu Arvind Kumar, S/o late Madasu Venkat Rao, R/o H.NO. 16-11- 16/61, Sripuram Colony, near More Super Market, Malakpet, Hyderabad.
5. Sri Madasu Kishore Kumar, S/o late M. Venkat Rao, R/o H.No. 23-6-1010/1, Shali Banda, Hyderabad.
6. Sri M. Madhu Sudhan, S/o late M. Venkat Rao, R/o H.No. 16-11-16/61/4, Sri PUram Colony, Malakpet, Hyderabad. .... Plaintiffs.

All Concerned. ...Defendant

To, All concerned

Please take notice that the Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs of Late Madasu Venkat Rao who passed away on 7- 03-2009 and Madasu Yadamma who passed away on 11-08-2023 in respect of suit schedule property and the same has been posted to **26-11-2024.** If any person (s) having any objection or claims, they may appear on **26-11-2024** at 10.30 AM, before Hon'ble Court VI Additional Junior Civil Judge Cum VI Addl Judicial Magistrate of First Class, Ranga Reddy, L.B. Nagar, either in person or through advocate, other wise the matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY

All that residential land bearing Plot No 477, admeasuring 200.00 Sq Yd or equivalent to 167.20 Sq mt in Sy. No 138,139 known as Thirumal Shrdi estates, situated at Balapur Village and Gram Panchyat, under Saroornagar MAndal, Ranga Reddy Dist, T.S. bounded by
NORTH:PLOT NO 474
SOUTH:PLOT NO 478
EAST:PLOT NO 476
WEST:25 FEET ROAD

"BY COURT ORDERS"
Murlinarayan Bung, Gopesh Narayan Bung Advocates,
Office: 208 & 209, Sherza Estate, 5-3-989, Nizam Shahi Road,Hyderabad-500195
Cell No.98490 16120.

మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ భగాయత్ కాలనీలోని బాలకృష్ణ నగర్ కాలనీల డ్రయినేజీ సమస్య పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం నాయకులు చెల్మా స్వామి, మహేశ్వర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, విజయందర్ రెడ్డిలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరంలో ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయిస్తానని, రామంతపూర్‌లోని బాలకృష్ణ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యను రాష్ట్ర మంత్రులకు వివరించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్‌లో రూ.22లక్షల వ్యయంతో చేపట్టబోతున్న ఆర్‌సీసీ పైపు లైన్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గౌతమ్ నగర్ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ధృఢత్వం కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడాకారులు శరీరధారుడ్యం కలిగి ఉండాలని వీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ మనోహర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఎంయూస్ పీ మాతృ శ్రీఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కబడ్డీ క్రీడలో ద్వితీయ స్థానం సాధించిన వీబీఐటీ కబడ్డీ క్రీడాకారులకు సన్మాన సభకు హాజరై క్రీడాకారులను సన్మానించారు. ఈ టోర్నమెంట్ గతనెలలో ఎంయూఎస్ఆర్ (మాతృశ్రీ ఇంజనీంగ్ కళాశాల)లో సైటాలెవెల్ కబడ్డీ టోర్నమెంట్‌లో 12జట్లు పాల్గొనగా ఎంయుఎస్ఆర్‌పై వీబీఐటీ ద్వితీయ స్థానం సాధించినట్టు వీబీఐటీ ఫిజికల్ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నీలిమ, సివిల్ హెచ్ఓడీ రామకృష్ణ ఫిజికల్ డైరెక్టర్‌ఎం. శ్రీనివాస రెడ్డి, సహాయ పీడీలు మహేష్, వెంకటేష్, పాషా, శివలాల్ పాల్గొన్నారు.

'హర గోవింద ఖురాన 13వ వర్ధంతి'



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ జీవ శాస్త్రవేత్త, నోబుల్ బహుమతి గ్రహీత 'హర గోవింద ఖురాన'13వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. నాయకులు బొమ్మగాని దుర్గయ్య, హర గోవింద ఖురానా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ..హర గోవింద ఖురాన భారతదేశంలో పంజాబ్ రాష్ట్రంలో జన్మించారని తెలిపారు. విద్యాభ్యాసం కోసం అమెరికాకు వెళ్లి పీహెచ్‌డీ పట్టా పొంది భారతదేశానికి వచ్చారని తెలిపారు. ఇక్కడ ఆయనకు సరైన ఉద్యోగం దొరకకపోవడంతో మళ్లీ అమెరికాకు పోయి జీవశాస్త్రంలో పరిశోధనలు జరిపారని చెప్పారు. నూతనంగా రెండు వేరు వేరు జీవకణాల సమ్మేళనంతో కొత్త జీవిని సృష్టించారని తెలిపారు. అప్పటి నుండి సంకరజాతులు కొత్త కొత్త ఆవిష్కారాలకు దోహదపడిందన్నారు. దానితో ప్రపంచంలో నూతన శకానికి ఆరంభం ఏర్పడిందని తెలిపారు. అందుకు హర గోవింద ఖురానకు నోబుల్ బహుమతి వచ్చిందన్నారు. ఆయన మన దేశ సంతతికి చెందిన వ్యక్తి కావడం మనకందరికీ గర్వకారణమని చెప్పారు. విజ్ఞాన శాస్త్రంలో సీవీ రామన్ తర్వాత నోబుల్ బహుమతి వచ్చిన రెండో వ్యక్తిగా నిలిచారని తెలిపారు. అనంతరం గొడుగు యాదగిరి రావు, రుక్కయ్య ప్రసంగించారు. అనంతరం సభికులందరూ హరి గోవింద ఖురాన చిత్రపటానికి పూలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, పి సత్యం, శోభ. శివరామకృష్ణ, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ భగాయత్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరైందని, ఉప్పల్ భగాయత్‌లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉప్పల్ జోన్ కన్వీనర్ బుర్ర అఖిల్, బీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతి



నవతెలంగాణ-ఉప్పల్

ప్రముఖ ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతిని ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గొరిగే మల్లేష్, జెన్ని రఘు, రేవు కృష్ణయ్యలు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చుక్క సత్తయ్య జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలన్నారు. చుక్క సత్తయ్య కళా క్షేత్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒగ్గు కథ అంటేనే చుక్క సత్తయ్య అని తెలిపారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిందం వెంకటేశ్,, బర్ల కృష్ణ, కొంద్ర హనుమంతు కురుమ, బాలమహేష్, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ తదితరులున్నారు.

చీర్యాల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న కీసర ఆర్డీవో సైదులు



నవతెలంగాణ-కీసర

కార్తీకమాసం సందర్భంగా చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారిని కీసర ఆర్డీవో సైదులు, తహశీల్దార్ అశోక్ కుమార్‌లు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపులక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిలు మండపంలో స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం అందజేశారు.

సర్వే ప్రొఫార్మాలో కోడింగ్‌ను జాగ్రత్తగా నింపాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- అలియాబాద్‌లో

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన



నవతెలంగాణ-శామిర్‌పేట

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదులో కోడింగ్‌ను అత్యంత జాగ్రత్తతో నింపాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలలో ప్రత్యేకించి కోడింగ్‌ను సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. శనివారం శామీర్‌పేట్ మండలంలోని ఆలియాబాద్‌లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏవిధంగా ప్రొఫార్మాలను నింపుతున్నారని ఎన్యుమరేటర్లు అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మాలలో నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగులను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. మొదటిరోజు కాబట్టి కొంత నిదానంగా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ప్రొఫార్మాలను పూరించేలా సూచించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమతాబాయి, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ వరం



నవతెలంగాణ-శామిర్‌పేట

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన ఎన్.సరస్వతి రూ.20వేలు, పి రాజు గౌడకు మంజూరైన రూ.48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందచేశారు.

దళారుల చేతిలో మోసపోవద్దని

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

నవతెలంగాణ-శామిర్‌పేట

దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రైతులకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శనివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను పరిశీలించారు. అనంతరం లక్ష్మాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు.

సర్వేను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ - పోచారం

మేడ్చల్ పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఇస్మాయిల్ ఖాన్ గూడలో చేపట్టిన ఇంటింటి సర్వేను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి స్థానిక సంస్థ కలెక్టర్ రాధిక గుప్తా శనివారం పరిశీలించా రు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి మేనేజర్ అంజన్ రెడ్డి కౌన్సిలర్ గొంగల మహేష్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వారి ఇమ్యునేటర్ హైమవతి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్ర రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శనివారం భాగ్యనగర్ కాలనీలోని 17వ వార్డులో చేసిన సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లకు అడిగే ప్రశ్నలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పాస్ బుక్ తదితర సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేయాలి



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

నవతెలంగాణ-కీసర

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేయాలని మేడ్చల్‌జి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా దమ్మాయిగూడ, మున్సిపాలిటీలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్‌ను ఉపయోగించాలని రాధికా గుప్తా ఎన్యుమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ నాగమణి పాల్గొన్నారు.

బిట్స్ పిలానీ క్యాంపస్‌లో 2 రోజుల వర్క్ షాప్



నవతెలంగాణ - జవహర్‌నగర్

జవహర్ నగర్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, నవంబర్ 8-9 తేదీలలో యువ పరిశోధకుల కాన్ క్లేవ్, అధునాతన నానో- మైక్రో ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ రెండు రోజులు విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ మొదటి రోజు నిష్ణాతులైన అధ్యాపకులచే నానో-మైక్రోఫ్యాబ్రికేషన్ టెక్నాలజీలలో తాజా పురోగతులను ఆన్‌లైన్‌లో ఉపన్యాసాలతో ప్రారభించారు. డ్రాప్లెట్-బేస్డ్ మైక్రోఫ్లూయిడ్ సిస్టమ్స్ యొక్క రూపకల్పన, బయో ఇంజినీరింగ్ మైక్రోఫ్లూయిడ్స్ ఫర్ బయో సెన్సింగ్, మైక్రోఫ్యాబ్రికేషన్‌పై వివరించారు. రెండో రోజు విద్యార్థులు ప్రాక్టికల్, ల్యాబ్ ఆధారిత అనుభవాలను పంచుకున్నారు. ల్యాబ్,సాఫ్ట్ మేటర్, మైక్రోఫ్లూయిడిక్స్ ల్యాబ్లో ప్రయోగాత్మక సెషన్లలో పాల్గొన్నారు. CAL1 & CAL2, నానో-స్థాయి విశ్లేషణ కోసం అత్యాధునిక పరికరాలతో కూడిన ప్రత్యేక ల్యాబ్ లో ప్రయోగాలు చేశారు. విద్యార్థులకు ఈ ప్రయోగాత్మక అనుభవం, ప్రముఖ పరిశోధకులతో కలిసి చేయడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్ రంగాలలో ముందుకు వెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ వర్క్ షాప్ లో సంస్థ DST-FIST ప్రాజెక్ట్, విశ్వవిద్యాలయాల నుండి 30 మంది బిటెక్, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

గంగి మల్లేష్‌కు బీఆర్ఎస్ నేతల సన్మానం



నవతెలంగాణ-కీసర

రాంపల్లి దాయర మాజీ సర్పంచ్ గంగి మల్లేష్‌కు హెలీ స్పిరిట్ గాడ్‌సన్ తియొలాజికల్ అకాడమీ సంస్థ డాక్టరేట్ అందజేసినందుకు నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు మీసాల భాస్కర్, మంచాల నర్సింగరావు, మహేందర్‌లు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగి మల్లేష్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ఎన్నో సామాజిక సేవలు చేసినందుకు డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా అన్నారు. గతంలో రాంపల్లి దాయర సర్పంచ్‌గా పనిచేయడం అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సేవలు చేశానన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో ఎంతో కృషి సేవ చేశానని తెలిపారు. డాక్టరేట్ రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించాలి : జోనల్ కమిషనర్



నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులు అన్నారు. శనివారం రామంత పూర్ డివిజన్‌లో ఇంటింటి సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక, విద్య, ఉపాధి కుల వివరాల కోసం వచ్చే ఎన్యూమారేటర్లకు, ప్రజలు సహకరించాలన్నారు. వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఎన్యూమారేటర్లకు ఎలాంటి డాక్యూమెంట్ లు, ఇచ్చే అవసరం లేదు అన్నారు. సమాచారం చెప్తే చాలు, మీ వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

చెట్టు కొమ్మల నరివేత పనులు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఆర్‌కే నగర్‌లో శనివారం టీఎస్ ఎస్.పీ.సీ.డీ.ఎల్ వారు మైంటెనన్స్ కోసం చేపట్టిన చెట్ల నరికివెత పనులను కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ, టీఎస్ ఎస్.పీ.సీ.డీ.ఎల్ వారు సమన్వయంతో పని చేయక పోవడం వల్ల రోడ్ల పైన గ్రీన్ వేస్ట్, కరెంటు పోల్స్ ఇష్టానుసారంగ పడి ఉన్నాయన్నారు. కన్వెర్జెన్స్ మీటింగ్‌లలో అధికారులు సమన్వయంతో ఉండకపోవడంతోనే సమస్య వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ విద్యాసాగర్, శ్రీనివాస్, శివానంద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్ ఉత్సవాలు



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సదర్ ఉత్సవాలు ఐక్యతకు, వారి సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ లో శనివారం బర్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మైనంపల్లి పాల్గొన్నారు. అందంగా అలరించిన దున్నపోతులతో ఊరేగింపుగా చేస్తూ, యువకులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్ ఎస్ఆర్ ప్రసాద్, సంతోష్ రాందాస్,వినోద్ యాదవ్, వెంకటేశ్వర్ రావు,రఘు యాదవ్,సందీప్ గౌడ్,సంపత్ గౌడ్, చరణ్ జిత్ గౌడ్, ఇస్తరి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-ఘట్కేసర్

రెడ్డీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని రెడ్డి సంఘం ఘట్కేసర్ అధ్యక్షుడు కట్ట జనార్ధన్‌రెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న రెడ్డీలకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం ఘట్కేసర్ రెడ్డి సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) గత కొన్ని రోజుల నుండి రెడ్డిలను విమర్శిస్తూ లేనిపోని అణుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ఇది సంమంజసం కాదని సూచించారు. ఇప్పటికైనా తీన్మార్ మల్లన్న రెడ్డీలకు క్షమాపణ చెప్పకపోతే తగిన గుణపాఠం చెప్తామన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి రెడ్డీ కులస్తులను అవమానిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఆయనపై ఘట్కేసర్ రెడ్డీ సంఘం తరపున చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మైపాల్ రెడ్డి , జైపాల్ రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ : బోయపల్లి కొండల్ రెడ్డి



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడలో 178 మంది పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, పంజలు, చీపుర్లు మాస్కలను మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. వీలీన గ్రామాలపై వెంకటాపురం చౌదరి గూడ, కొర్రెముల, కాచివాని సింగారం ప్రతాప్సింగారం గ్రామాల్లోని మొత్తం 178 మంది కార్మికులకు అందజేశారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రిల్ హౌస్ షా వర్మ కేంద్రం సీజ్



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ లోతుకుంట ప్రాంతంలోని గ్రిల్ హౌస్ షా వర్మ కేంద్రంపై శనివారం జీహెచ్ఎంసీ అధికారులు దాడి చేసి సీజ్ చేశారు. శుక్రవారం షా వర్మ కేంద్రంలో తిన్న ఆరుగురు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘ టన శనివారం వెలుగులోకి రావడంతో స్పందించిన జీహెచ్ఎంసీ ఆహార భద్రత అధికారి లక్ష్మీకాంత్ గ్రిల్ హౌస్‌ను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేంద్రంలో అనారోగ్యకరమైన ఆహారాన్ని విక్రయిస్తున్నారని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శుభ్రమైన ప్రదేశాల్లో మాత్రమే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కేంద్రంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఆహారం తిన్న అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని స్థానికులు తెలిపారు.

ఆరోగ్యం జాగ్రత్త తల్లీ...

ప్రియమైన వేణు గీతికకు

నాన్న ఎలా ఉన్నావ్? చలి కాలం మొదలైంది. అసలే నువ్వు చలి ఎక్కువగా ఉండే ఉత్తర భారతదేశంలో ఉన్నారు. కాస్త జాగ్రత్తగా ఉండు. శరీరాన్ని వెచ్చగా స్వెట్టర్‌తో కప్పి ఉంచుకో. కాళ్లకు మేజోళ్లు వేసుకో. ఎముకలు కొరికే చలి అంటారు కదా! అలా ఉంటుంది తీవ్రంగా. కాబట్టి అసలు నిర్లక్ష్యం చేయకూడదు. అమ్మ ఎప్పుడు ఆరోగ్యం గురించి, ఆహారం గురించి చెప్తూ ఉంటుంది అని విసుక్కోకు తల్లీ. ఎందుకంటే నీకు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ ఎక్కువ. గుర్తుండే ఉంటుంది ఇంజనీరింగ్ చదవడానికి వెళ్ళినప్పుడు చదువు మీద దృష్టి పెట్టావు కానీ ఆహారం, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేశావు. 'తినటానికి టైం లేదు, కాలేజీకి వెళ్ళాలి, క్లాసులు మిస్ అవుతాను' అంటూ వెళ్లిపోయే దానివి. ఒక రోజు బీపీ డౌన్ అయ్యి కళ్ళు తిరిగి పడిపోయావు. నీ ఫ్రెండ్స్ చెప్తే కానీ నాకు తెలియలేదు.



అమ్మ లేఖ

నిన్ను చూద్దామని వస్తే గుర్తు పట్టలేని విధంగా మారిపోయావు. నా కండ్ల నుండి నీళ్లు ఆగలేదు. నిన్ను వెంటనే డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లి చూపిస్తే 10 రోజులు విశ్రాంతి అవసరమంటే కాలేజీ వాళ్లకు మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నిన్ను తీసుకొచ్చాను. ఆ తర్వాత అయిన కొంచం శ్రద్ధ పెడతావనుకున్నాను. కానీ ఉద్యోగం వచ్చిన తర్వాత 'పొద్దున్నే వెళ్ళాలి, తినటానికి సమయం లేదు, రాత్రి వచ్చేసరికి బాగా ఆలస్యం అవుతుంది' అంటున్నావు. ఏదో ఒకటి తిని కడుపు నింపుకుంటున్నావు తప్ప ఆరోగ్యానికి కావాల్సిన ఆహారం తీసుకోవడం లేదు. ఇంటికి వచ్చినప్పుడు రక్త పరీక్షలు చేయిస్తే విటమిన్లన్నీ పడి పోయాయి అని రిపోర్ట్ వచ్చింది. అప్పుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఎంత అవసరమో, తీసుకోవాల్సిన ఆహారం, ఏ సమయంలో తీసుకోవాలో వివరంగా చెప్పాను. నేను నీ దగ్గర కొన్నాళ్ళు ఉన్నాను. కొంచం కోలు కున్నావు. ఇప్పుడు కూడా అదే డైట్ కంటిన్యూ చేస్తున్నావు.

ఇన్నాళ్లకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వచ్చినందుకు చాలా సంతోషం. చక్కగా నీకు కావాల్సిన ఆహారం వండు కుంటున్నావు. పళ్ళు, పాలు, పెరుగు, డ్రై ఫ్రూట్స్, తీసుకుంటున్నావు. నీ శరీరానికి కావలసిన విటమిన్స్ అందుతున్నాయి. ఇలాగే శ్రద్ధ వహించు. ఒకటి గుర్తు పెట్టుకో నాన్న... నువ్వు ఆరోగ్యంగా ఉంటేనే ఏమైనా చేయగలవు. పదిమందిని చూసోగలవు. నీ కుటుంబ, ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలంటే ముందు నువ్వు ఆరోగ్యంగా ఉండాలి.


ఇంకొక ముఖ్య విషయం శరీరం మీద ఎక్కడైనా ఒక మచ్చ, కురుపు, దద్దు, రాష్ లాంటివి కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. తరచుగా తలనొప్పి, కడుపునొప్పి, కళ్ల తిరగటం, తిన్న ఆహారం అరగక పోవడం మొదలైనవి ఉన్నా అలక్ష్యం చేయకుండా డాక్టర్ దగ్గరకు వెళ్లి చూపించు కోవాలి. ఒక్కో సారి మన ఊహకు అందనివి జరుగుతూ ఉంటాయి. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ అలక్ష్యం చేయకుండా ఉండాలి నాన్న. ఇవన్నీ నీ మంచికే చెప్తున్న తల్లి. పిజ్జాలు, బర్గర్లు, కూల్ డ్రింక్స్ ఇవేవీ ఆరోగ్యాన్ని ఇవ్వవు. వీటివల్ల ఆరోగ్యం పాడైపోతుంది. ముఖ్యంగా మంచి నీళ్ళు ఎక్కువ తాగాలి. మంచి నీళ్ళు శరీరంలో ఉన్న టాక్సిన్స్‌ని బైటకి పంపిస్తాయి. చర్మాన్ని కాంతి వంతం చేస్తాయి. ఎన్ని నీళ్ల తాగితే అంత మంచిది. వీటన్నింటితో పాటు తగిన నిద్ర, విశ్రాంతి కూడా ఉండాలి. సెలవు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకో. మనిషి చురుకుగా ఉండాలంటే ఇవి చాలా ముఖ్యం. నీ గురించి, ఆరోగ్యం గురించి బాగా శ్రద్ధ తీసుకుని మాకు సంతోషాన్ని కలిగిస్తావని ఆకాంక్షిస్తూ...



ప్రేమతో అమ్మ
- పాలపర్తి సంధ్యారాణి

మొక్కల్లో కంటికి కనిపించని పరాగ రేణువులు ఉంటాయని ఎవరికైనా తెలుసు. కాని వాటి ద్వారా అందమైన వస్త్రాలు డిజైన్ చేయొచ్చని ఎంతమందికి తెలుసు. ఆ అద్భుతాన్నే చేశారు **శివాని నేత.** ఆకర్షణీయమైన ఆకృతులను మైక్రోస్కోప్ ద్వారా గుర్తించి ఆ రూపాలతో వస్త్రాలకనుగుణంగా ప్యాట్రన్స్ తయారుచేశారు. వాటిని దుస్తులపై కొత్తగా డిజైన్స్ రూపొందించి.. 'పరాగ మంజరి' ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. తన ప్రొఫెసర్ డా.అల్లం విజయ భాస్కర్‌రెడ్డి ఆలోచనలకు రూపం తీసుకొస్తూ ప్రాణం పోసిన ఆమె పరిచయం నేటి మానవిలో...







'పరాగ మంజరి'ని డిజైన్ చేసిన శివాని

శివానీకి బాల్యం నుంచి డ్రాయింగ్ అంటే అమితంగా ఇష్టపడేది. అది ఆమెకు కలిసి వచ్చింది. ఆమె అభిరుచిని గ్రహించిన అసోసియేట్ ప్రొఫెసర్.. ప్రాజెక్టును అప్పగించగా దానికి ప్రాణం పోశారు శివాని.

పువ్వుల్లో దాగివున్న పుప్పొడితో..


ఓయూలో ఉన్న వివిధ రకాల మొక్కల నుంచి పుష్పాలు సేకరించి వాటి నుంచి పరాగ రేణువులను వేరు చేసి వాటి ఆకృతులను మైక్రోస్కోప్ ద్వారా శివాని గుర్తించారు. ప్రతి మొక్క ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా వివిధ రూపాల్లో (డిజైన్స్) పరాగ రేణువులను కలిగి ఉంటుందని ఆమె గ్రహించారు. ఆ రూపాలను వివిధ వస్త్రాలకు అనుగుణంగా ప్యాటర్న్స్ తయారు చేసి.. కొత్తగా డిజైన్స్ రూపొందించారు. ఇలా ప్రత్యేకంగా గుర్తించి రూపొందించిన ఈ డిజైన్‌కు "పరాగ మంజరి"గా నామకరణం చేశారు. పరాగ అంటే పుప్పొడి, మంజరి అంటే డిజైన్. సంస్కృత భాష నుంచి ఈ పదాలు తీసుకొని "పరాగ మంజరి" అనే పేరును ఎంపిక చేశారు.

ఇతర వస్త్ర కళారూపాలకన్నా భిన్నం

ఇప్పటికే మన రాష్ట్రంలో పోచంపల్లి, కలంకారి, ఇక్కత్, ధర్మవరం వంటి వస్త్రాల కళారూపాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ ప్రాజెక్టు ద్వారా గుర్తించిన సరికొత్త వస్త్ర కళారూపమే ఈ పరాగ మంజరి.. ఇది సరికొత్తది, అలాగే ఎంతో భిన్నమైనది.

ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్‌టైల్ డిజైనింగ్‌కు ఊతం

ఈ పరాగ మంజరి వస్త్ర కళారూపంలో పలు నూతన భిన్నమైన వస్త్ర కళాకృతులను సృష్టించొచ్చు. కంటికి కనిపించని ఈ సూక్ష్మమైన పరాగ రేణువులు ఎంతో ఆకర్షణీయమైన, భిన్నమైన ఆకృతులను కలిగి ఉండటం వల్ల పరాగ మంజరి వస్త్ర కళారూపం ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్‌టైల్ డిజైనింగ్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ భౌగోళిక ప్రాంతాల్లో ఉండే మొక్కలు ఒకదానికొకటి భిన్నంగా ఉంటూ వేరు వేరు ఆకృతుల పరాగ రేణువులను ఉత్పత్తి చేస్తాయి. ఆ పరాగ రేణువులను పరాగ మంజరి నూతన వస్త్ర రూపం ద్వారా విభిన్న ఆకృతుల్లో వస్త్రాలు రూపొందించటానికి అవకాశం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇది కొత్త ప్రాజెక్టు కావడంతో మేధో సంపత్తి హక్కు (పేటెంట్ హక్కు)కు దరఖాస్తు చేయబోతున్నట్టు ఆమె చెప్పారు.



50 రకాల మొక్కల నుంచి..

ఈ ప్రాజెక్టులో భాగంగా 4 నెలల్లో 50 రకాల మొక్కల పరాగ రేణువులను గుర్తించి వాటి ఆకృతులను ఉపయోగించి 10 రకాల లేఔట్స్ (డిజైన్స్) రూపొందించారు. పలు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన జర్నల్స్‌లో ప్రచురణ కోసం పంపారు.

- శ్రీనివాస్
నవతెలంగాణ ఓయూ విలేకరి.

డ్రాయింగ్ అభిరుచి ప్రోత్సాహానిచ్చింది

పరాగ మంజరి ప్రాజెక్టును నాకు అప్పగించిన విజయభాస్కర్ రెడ్డి సార్‌కు నా ప్రత్యేక కృతజ్ఞతలు. పరాగ రేణువులు కంటికి కనిపించవు. మైక్రోస్కోప్ ద్వారా చూస్తే వాటిలో ఉన్న రకరకాల ప్యాట్రన్స్ ఉంటాయని గుర్తించా. తద్వారా పరిశోధన చేశాను. పుప్పొడి నుంచి టెక్స్‌టైల్ డిజైన్‌ను చేస్తాం. పువ్వుల నుంచి పుప్పొడిని సేకరించి మైక్రోస్కోప్ ద్వారా చూస్తే వచ్చే పలు రకాల ప్యాటన్స్‌ను డిజైన్ చేశాం.


- శివాని


పరాగ రేణు శాస్త్రంలోనే నూతన శాఖ ఆవిర్భావం




"పరాగ మంజరి"తో పరాగ రేణువు శాస్త్రంలోనే ఒక నూతన శాఖ ఆవిర్భవించింది. మొదటి నుంచి పరాగ రేణువు శాస్త్రంపై నాకు ఎంతో ఆసక్తి, అభిరుచి ఉండేది. ఎమ్మెస్సీ కూడా పరాగ రేణు శాస్త్రంలోనే అభ్యసించాను. 2013లో ఓయూలో సహాయ ఆచార్యులుగా చేరిన అనంతరం పరాగ రేణువు శాస్త్రంలో పూర్తిస్థాయిలో పరిశోధన చేస్తూ 60 పేపర్స్ పబ్లిష్ చేశాను. ఈ పరాగ రేణువు అందమైన ఆకృతులను ఉపయోగించి ఏదైనా నూతన కళ వస్త్ర రూపాన్ని తయారు చేయాలని ఆసక్తి ఉండేది. నా విద్యార్థిని శివానికి డ్రాయింగ్‌పై మంచి ప్రావీణ్యం, అభిరుచి ఉండటం గుర్తించా.. దీంతో పరాగ మంజరి నూతన వస్త్ర కళారూపం ప్రాజెక్టు ఆమెకి అప్పగించాను. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సరికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో అందమైన ఆకృతులు రావడం పరాగ మంజరి ఒక కొత్త వస్త్ర కళారూపంగా ఆవిర్భావం పోసుకోవడం సంతృప్తినిచ్చింది.

- డాక్టర్ అల్లం విజయభాస్కర్ రెడ్డి







ఐటీడీఏలు అస్తవ్యస్థం

(మొదటిపేజీ తరువాయి)

సహాయ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలాయి. మరోపక్క నిత్యం పీఓల బదిలీలు చేయటంలో ప్రభుత్వానికి ఒక లక్ష్యం ఉండేదని చెబుతున్నారు. ఐటీడీఏ పీఓగా పనిచేసే అధికారులు గిరిజనుల సంక్షేమంతోపాటు వారి సంస్కృతిని, జీవన శైలి, ఆర్థిక పరిస్థితి తెలుసుకోవాలి. తద్వారా అవసరానికి తగినట్టుగా వారి అభివృద్ధికి పాటుపడాలి. అయితే గిరిజనుల పరిస్థితి తెలుసుకుని, వారికి దగ్గరయ్యేలోపే పీఓలను బదిలీ చేస్తుండటంతో అభివృద్ధికి ఆటంకంగా మారిందనే విమర్శ ఉంది. ఐటీడీఏ గ్రీవెన్స్‌సెల్స్‌ను కూడా నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే చర్చ సాగుతోంది. మరో పక్క పీఓకు బదులు కింది స్థాయి అధికారులు గ్రీవెన్స్ సెల్స్‌ను తీసుకోవడంతో ఆదివాసీలు సైతం అంతగా ఆసక్తి చూపటం లేదని తెలుస్తున్నది. వాటిల్లో ఫిర్యాదులు ఇచ్చినా వాటి పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో సమస్యలను పట్టించుకోవటంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

ఎక్కడి సమస్యలు అక్కడే..

రాష్ట్రంలో ఉట్నూరు. ఏటూరు నాగారం, భద్రాచలం, మన్ననూరు ఐటీడీఏలున్నాయి. వీటి పరిధిలోని పలు గ్రామాల్లో సీజనల్‌గా ఉత్పన్నమయ్యే సమస్యలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. తాగు, సాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోడు రైతులు త్రీఫేజ్ కరెంటు కావాలంటూ కొన్నేండ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. తెగిన రోడ్లు, వంతెనల నిర్మాణం ఆగిపోయింది. ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రహదారులు అభివృద్ధి చేయాల్సినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఏమర్జెన్సీ సమయాల్లో వైద్యం కోసం వెళ్లేవారు వంతెనలు, వాగులు దాటలేక ప్రాణాల కోల్పోయిన ఘటనలు చాలానే ఉన్నాయి. గర్భిణులకు ప్రసవవేదన తప్పడం లేదు. ఇటీవలనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లు, పూర్తి సిబ్బందిని ఏర్పాటు చేయటం, అంబులెన్స్‌లు, ఇప్పటికే ఉన్న ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. ఐదేండ్లుగా ఐటీడీఏలు సక్రమంగా పని చేస్తే..ఈ సమస్యల పరిష్కారం కోసం కొత్తగా కృషి చేయాల్సిన అవసరం ఉండేది కాదు. ప్రతి ఏటా సీజనల్ వ్యాధులు, రక్తహీనత సమస్య వెంటాడుతూనే ఉంది. ముఖ్యంగా పోడు పట్టాలు, వాటికి కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించలేకపోయాయి. మున్సిపల్, గ్రామపంచాయతీల్లో గడువు ప్రకారం సమావేశాలు నిర్వహిస్తుంటే..ఐటీడీఏల్లో మాత్రం పాలకవర్గం సమావేశాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చొరవు తీసుకుని ఐటీడీఏ పాలకవర్గం ఏర్పాటుతోపాటు సమావేశం నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

రాజ్‌భవన్‌లో సమగ్ర ఇంటింటి సర్వే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లోనూ చేపట్టారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతోపాటు ఆయన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా వారి ఆధార్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకాలను పరిశీలించారు. పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకుని ఫార్మాట్‌లో రాశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా, గవర్నర్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ స్నేహ శబరీష్, ప్రణాళికా శాఖ డైరెక్టర్లు రూఫర్స్, ఓంప్రకాష్‌తోపాటు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన అప్పులు

(మొదటిపేజీ తరువాయి)

దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం. చేనేత పని సరిగా లేక.. అప్పులు తీర్చే దారి లేక భార్యాభర్తలు ఇంట్లోనే ఉరేసుకున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కమ్యూనిస్టులు లేకపోతే భారతదేశానికి భవిష్యత్ లేదని, సమస్యలపై ఎప్పటికప్పుడూ ప్రభుత్వాలను నిలదీసి పరిష్కారానికి పాటుపడేది వాళ్లేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కమ్యూనిస్టుల బలోపేతానికి ఇంకా కృషి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 'ఆచరణవాది టీఎస్ వెంకటరమణ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం సభలో తమ్మినేని మాట్లాడుతూ.. ఏ పార్టీ అయినా ప్రజల్లో బలపడాలంటే.. ఆ పార్టీకి సానుకూల వాతావరణంతోపాటు పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే మంచి కార్యకర్తలు ఉండాలని అన్నారు. కమ్యూనిస్టులకు సానుకూల వాతావరణం లేకున్నా, సైనికుల్లా పని చేసే కార్యకర్తలే బలమని అన్నారు. సమస్యలకు సంపూర్ణ పరిష్కారం చూపేది కమ్యూనిస్టులేనని, ప్రస్తుత ప్రభుత్వాలు తాత్కాలిక పరిష్కారాలను చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. పెట్టుబడిదారీ ప్రభుత్వాలు దివాళా తీసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, అప్పుడు ప్రజల చూపు కమ్యూనిస్టులపై పడుతుందని చెప్పారు.

ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలతో తెలంగాణలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ తప్ప ఏ ఒక్కటీ పూర్తిగా నెరవేర్చలేదని తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోరుకున్న వారికి, కోరుకున్నంత విద్యను ఉచితంగా అందించాలని, అన్ని ఆస్పత్రుల్లో కడుపు నొప్పి నుంచి క్యాన్సర్ వ్యాధి అన్ని రకాల వైద్యం ఉచితంగా అందించే సదుపాయం ఉండాలని అన్నారు. భూస్వాముల చేతుల్లో ఉన్న భూమిని పేదలకు పంచే భూ విధానం ఉన్నపుడే సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.ఆశయ్య, యూటీఎఫ్ మాజీ నాయకులు కమలకుమారి, రైల్వే యూనియన్ మాజీ నాయకులు శివకుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, టిఎస్ వెంకటరమణ అభిమానులతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

'నక్సలిజం నాకేం నేర్పింది' పుస్తకావిష్కరణ

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి.రాములు రచించిన 'నక్సలిజం నాకేం నేర్పింది' అనే పుస్తకాన్ని కూడా తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాల్సిన అవసరముందని, రాములు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ పుస్తకాన్ని రచించారని తమ్మినేని చెప్పారు.

ఇది వాయిదాల ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షలో పాల్గొన్న ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు మూసీ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, మూసీ మురికికి కాంగ్రెస్, టీడీపీయే ప్రధాన కారణమని అన్నారు. ఎక్కడైతే మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టినవో, అక్కడి నుంచే పాదయాత్ర చేద్దామని సవాల్ విసిరారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో మెదక్‌కు వచ్చిన రేవంత్‌రెడ్డి డిసెంబర్ 9న పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని ఏడుపాయల దేవస్థానంపై ప్రమాణం చేసి మాట తప్పారని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని మోసం చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల బాగోగుల కోసం అప్పటి సీఎం కేసీఆర్ కృషి చేశారని, మత్స్యకారుల కోసం ద్విచక్ర వాహనాలు వలలు, చేప పిల్లలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమక్రమం గా తొలగించడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా.. ధాన్యం సేకరణలో దళారులకు తావు లేకుండా చేశామని అన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే 30శాతం వడ్లు దళారుల పాలైందన్నారు. రూ.2820కు అమ్మాల్సిన సన్నరకం వడ్లను రూ.1800కు అమ్ముకుంటున్న దుస్థితి ఏర్పడిందన్నారు. దొడ్డు రకం, సన్నరకం అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల వేధింపులు సరికాదని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గమనించాలని అన్నారు. లేదంటే ఆంధ్రాలో జరుగుతున్న పరిస్థితి తెలంగాణ పోలీసులకు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింత ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర నేతలు దేశపతి శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కొందరికి ఆలస్యమైంది..మన్నించాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఎదురుగా నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా ఇచ్చిన తర్వాతే రుణమాఫీ చేద్దామనుకున్నా.. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన దాని ప్రకారం రుణమాఫీని ప్రారంభించామని చెప్పారు. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, ఇంకా 20 లక్షల మందికి చేయాల్సి ఉందని డిసెంబర్ 9లోగా పూర్తి చేస్తామని తెలిపారు.

రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు, పూర్తిగా చెల్లించిన వారికి కూడా రుణమాఫీ వర్తింపజేస్తామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉపసంఘం రిపోర్టు రాగానే ఒక తేదీ ప్రకటించి.. రైతు భరోసా సాగు చేసే రైతులకే చెల్లిస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక రుణమాఫీ పొందిన రాష్ట్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా అని తెలిపారు. రాష్ట్రంలోని మిల్లర్లందరినీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరికి పిలిపించి మాట్లాడామని, వారి సమస్యలను పరిష్కరించి, మిల్లింగ్ చార్జీలను పెంచామని తెలిపారు. రైతులకు అన్ని పథకాలు అమలు చేస్తామని, బీమాను పునరుద్ధరిస్తున్నామని, ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. రైతులు వరి ధాన్యాన్ని, పత్తిని ఆరబెట్టుకొని తేమ తక్కువగా ఉండేలా చూసుకొని మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో రామన్నపేట పాతనియోజకవర్గ కేంద్రమని, ఇది అన్ని రకాలుగా వెనుకబడి ఉందని అన్నారు. దీనిని ప్రత్యేక దృష్టితో చూడాలని మంత్రి తుమ్మలను కోరారు. ఇక్కడ 7, 8 గ్రామాల్లో చేనేత వృత్తిదారులు అత్యధికంగా ఉన్నారని, వారు తయారు చేసిన కోట్ల రూపాయల విలువచేసే వస్త్ర నిల్వలు పేరుకుపోయాయని, వెంటనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి స్పందిస్తూ..సభా ప్రాంగణం నుండే చేనేత జౌళి శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

రామన్నపేట మండలంలో చేనేత వృత్తిదారులు తయారు చేసిన వస్త్రాలన్నింటినీ కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక మార్కెట్‌యార్డును కూడా వలిగొండ నుంచి విభజించి రామన్నపేట ప్రత్యేక మార్కెట్ యార్డ్‌ను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే కోరిన వెంటనే ప్రతిపాదనలు పంపిస్తే ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ అధ్యక్షులు వెంకటిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార బ్యాంక్ సీఈఓ శంకర్‌రావు, డీసీఓ శ్రీధర్, సీఈఓ జంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మేం నిజాలే చెప్తాం..

(మొదటిపేజీ తరువాయి)

గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మాని వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అందుకే తాను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు ముంబయి వచ్చినట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు. తెలంగాణలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చామనీ, మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. ఎవరికైనా వివరాలు కావాలంటే ఇచ్చేందుకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. తెలంగాణ రైతుల విషయంలో మోడీ విమర్శలకు సరైన సమాధానం ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆయన తన ట్వీట్‌ను డిలీట్ చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా రూ.500కే గ్యాస్ అందిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారని చెప్పారు. వరికి రూ.500 మద్దతు ధర అందిస్తున్నామనీ, కోటి 4 లక్షల మంది మహిళలు ఈ పది నెలల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకున్నారని వివరించారు. ఇందుకోసం రూ.3541 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం అందించిందని చెప్పారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టామన్నారు. 2025 జనగణనలో తెలంగాణ కులగణనను పరిగణనలోకి తీసుకోవాలని క్యాబినెట్‌లో తీర్మానం చేశామన్నారు. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉందనీ, దేశ గతిని మార్చిన ఎందరో మహానుభావులకు మహారాష్ట్ర గడ్డ జన్మనిచ్చిందని గుర్తు చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే, బాలగంగాధర్ తిలక్, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపి దేశానికి ఒక దారి చూపారని తెలిపారు. ఇంతటి ఘనత ఉన్న మహారాష్ట్ర ఎవరి చేతుల్లో వెళ్లకూడదన్నారు. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు మోడీ గుజరాత్‌కు తరలించుకుని పోయారని చెప్పారు. మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

పాక్ రైల్వే స్టేషన్‌లో ఆత్మాహుతి దాడి

(మొదటిపేజీ తరువాయి)

సూపరింటెండెంట్ (ఎస్ఎస్‌పీ) మహమ్మద్ బలోచ్ తెలిపారు. బాంబు దాడికి పాల్పడింది తానేనని నిషిద్ధ ఉగ్రవాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ప్రకటించింది. రైల్వే స్టేషన్ బుకింగ్ కార్యాలయం వద్ద పేలుడు జరిగిందని సమాచారం. ఆ సమయంలో పెషావర్ వెళ్లే జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ప్రయాణికులు ప్లాట్‌ఫారం వద్ద వేచి ఉన్నారు. మృతుల సంఖ్య పెరగవచ్చునని ఎస్ఎస్‌పీ బలోచ్ తెలిపారు. పేలుడు జరిగిన సమయంలో ఘటనా స్థలంలో వంద మంది ఉన్నారని ఆయన చెప్పారు. పేలుడు ధాటికి ప్లాట్‌ఫారం పైకప్పు కూడా ధ్వంసమైంది. ఘటన నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిపివేశారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయ సిబ్బంది, పోలీసు బృందాలు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకొన్నాయి. స్టేషన్‌ను తమ అధీనంలోకి తీసుకొని ఆధారాలు సేకరించాయి. మృతదేహాలను, గాయపడిన వారిని క్వెట్టా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వద్ద ఎమర్జెన్సీ ప్రకటించారు. గాయపడిన వారికి చికిత్స అందించేందుకు అదనపు వైద్య సిబ్బందిని రప్పించారు. పేలుడు ఘటనను బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బగ్తీ ఖండించారు. అమాయకులైన పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడి చేశారని, ఇది భయానకమైన చర్య అని ఆయన తెలిపారు. ఘటనపై తక్షణమే విచారణ జరపాలని ఆదేశించారు. ఉగ్రవాదులు పౌరులు, కార్మికులు, మహిళలు, చిన్నారులను లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. 'ఉగ్రవాదులను మనుషులుగా పిలవలేము. వారిలో మానవత్వం లేదు. వారు జంతువుల కంటే హీనం' అని బగ్తీ మండిపడ్డారు. కాగా నెలన్నర పాటు నిలిపివేసిన క్వెట్టా-పెషావర్ రైలు సర్వీసులను గత నెల 11వ తేదీనే ప్రారంభించారు. కోలాపూర్-మచ్ రైల్వే బ్రిడ్జిని బీఎల్ఏ ఉగ్రవాదులు పేల్చివేయడంతో ఆగస్టు 26న పాకిస్తాన్ రైల్వే శాఖ దేశవ్యాప్తంగా సర్వీసులను నిలిపివేసింది. క్వెట్టా సమీపంలోని మస్తంగ్ పట్టణంలో గత వారం జరిగిన బాంబు పేలుడులో 8 మంది చనిపోయారు. వీరిలో ఐదుగురు చిన్నారులు ఉన్నారు.

గుర్తుకొస్తున్నాయి...!



(మొదటిపేజీ తరువాయి)

సన్నాహక చర్యలు తీసుకోకుండానే ప్రభుత్వం హడావిడిగా చేపట్టిన చర్య సమస్యలను సృష్టించింది. ధ్వంసం చేసేందుకు సిద్ధంగా ఉన్న పాడైపోయిన కరెన్సీ నోట్లను ఆర్‌బీఐ తిరిగి చెలామణిలోకి తేవాల్సి వచ్చింది.

ఆర్థికవేత్తలు ఏమన్నారు?

పెద్ద నోట్ల రద్దు కారణంగా అనేక మంది ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. ఆర్థిక వృద్ధి కుంటుపడింది. ప్రారంభంలో రఘురామ్ రాజన్, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, అమర్త్యసేన్ వంటి ఆర్థికవేత్తలు పెద్ద నోట్ల రద్దును గట్టిగా వ్యతిరేకించారు. వివిధ కోణాలలో దానిని విమర్శించారు. కానీ వారిచ్చిన సందేశం మాత్రం ఒకటే. పెద్ద నోట్ల రద్దు వాంఛనీయం కాదని వారందరూ స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఈ చర్యను 'వ్యవస్థీకృత, చట్టబద్ధమైన దోపిడీ' అని అభివర్ణించారు. అమర్త్యసేన్ 'నిరంకుశ చర్య' అన్నారు.

బ్యాంకింగ్ వ్యవస్థపై ఒత్తిడి

పెద్ద నోట్ల రద్దు కారణంగా అనధికారిక రంగం బాగా దెబ్బతిన్నది. చిన్న, మధ్య తరహా సంస్థలన్నీ ఆర్థికంగా నష్టపోయాయి. జీడీపీ వృద్ధి మందగించింది. ఉపాధి కల్పన జరగలేదు. డిమాండ్ లేకపోవడంతో ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఏదేమైనా పెద్ద నోట్ల రద్దు లక్ష్యం నెరవేరలేదు. రద్దయిన నోట్లలో చాలా వరకూ తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ నల్లధనం మాత్రం బయటికి రాలేదు. పెద్ద నోట్ల రద్దు ప్రక్రియ బ్యాంకింగ్ వ్యవస్థపై కూడా తీవ్రమైన ఒత్తిడి తెచ్చింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను బ్యాంకులలో డిపాజిట్ చేసేందుకు లేదా మార్చుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన వ్యవధి తక్కువగా ఉండడంతో బ్యాంకులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేసిన పరిస్థితి. సుమారు రెండు నెలల పాటు ఏ బ్యాంక్ వద్ద చూసిన బారులు తీరిన జనమే కన్పించారు.

డిజిటల్ లావాదేవీలు జరిగినా...

పెద్ద నోట్లు రద్దు చేయాలన్న ఆకస్మిక నిర్ణయం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపింది. ఆర్థిక వృద్ధి రేటు నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయి 6.7 శాతానికి చేరింది. పారిశ్రామిక కార్యకలాపాలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద నోట్ల రద్దుతో నగదు లావాదేవీలు గణనీయంగా తగ్గిపోయాయని ఆర్‌బీఐ చెప్పుకుంది. కానీ ఇది కూడా అర్ధసత్యమే. పెద్ద నోట్ల రద్దు జరిగిన వెంటనే వినియోగ వస్తువుల అమ్మకాలు ఒక్కసారిగా 40 శాతం మేర పడిపోయాయి. గృహోపకరణాల మార్కెట్‌లో 80 శాతం వరకూ నగదు లావాదేవీలే జరిగాయి. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ప్రకటించిన పథకాలు, ప్రత్యేక రాయితీలు, ప్రమోషన్లు వంటి చర్యలు పెద్ద నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించలేకపోయాయి. రుతుపవనాలు ఆశాజనకంగా ఉండడం, ఉద్యోగులకు 7వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయడం వంటి చర్యల కారణంగా గృహోపకరణాల మార్కెట్ 30 శాతం వృద్ధి నమోదు చేసుకుంటుందని అందరూ అనుకున్నా అలా జరగలేదు.

అరకొర నగదుతో అవస్థలు

పెద్ద నోట్ల రద్దు కారణంగా దాదాపు అన్ని రంగాలపై ప్రతికూల ప్రభావం పడింది. ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి. భారీ స్థాయిలో నగలు లావాదేవీలపై ఆధారపడిన సంఘటిత, అసంఘటిత రంగాలు కోలుకోలేని దెబ్బ తిన్నాయి. నగదు కొరత అటు వినియోగదారులను, ఇటు వ్యాపారులను వేధించింది. నోట్ల రద్దు జరిగిన తర్వాత మొదటి నాలుగు నెలలలో చిన్న చిన్న వ్యాపారుల వ్యాపారాలు 50 శాతం వరకూ పడిపోయాయి. నగదు చెలామణి సాధారణ స్థితికి చేరడానికి, వ్యాపారాలు మామూలుగా జరగడానికి ఆరు నెలలు పట్టింది. నగదు లభ్యత తగ్గడం వ్యవసాయ రంగంపై కూడా ప్రభావం చూపింది. ఎందుకంటే వ్యవసాయ ఉత్పత్తి ప్రక్రియలో కీలక పాత్ర పోషించేది నగదే. అనూహ్యంగా ఏర్పడిన నగదు కొరత ఆ రంగంపై అనేక విధాలుగా ప్రభావం చూపింది. వ్యవసాయ ఆదాయాలు పడిపోవడంతో ఉపాధి అవకాశాలు క్షీణించాయి.

భారత్‌లో మాంద్యం..!

పడిపోతున్న పట్టణ వినిమయం

కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం

పెరుగుతున్న కుటుంబ రుణ భారాలు

స్టాక్ మార్కెట్లు కుదేలు..



నవతెలంగాణ - బిజినెస్ డెస్క్

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్నామని బీజేపీ పాలకవర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశంలోని పట్టణ ప్రజల్లో వినిమయం తగ్గడం, కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం చోటు చేసుకుంటోంది. అధిక వడ్డీ రేట్లు, హెచ్చు పన్నులకు తోడు కుటుంబ రుణ భారాలు పెరిగిపోతూ.. వ్యక్తిగత రుణాలు చెల్లించలేని పరిస్థితులు పెరుగుతున్నాయి. వెరసీ ఈ ప్రభావం కార్పొరేట్ కంపెనీల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఇటీవల సెప్టెంబర్ త్రైమాసికంలో అనేక కంపెనీల ఆదాయాలు భారీగా పడిపోయాయి. మరోవైపు దలాల్ స్ట్రీట్ అమ్మకాల ఒత్తిడితో బెంబేలెత్తుతోంది. స్టాక్ మార్కెట్లలో పండుగ వాతావరణం ఆవిరై మదుపర్లు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలన్నీ మాంద్యానికి సంకేతాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీడీపీ డౌన్

ప్రపంచంలోనే వేగంగా పెరుగుతోన్న ఆర్థిక వ్యవస్థగా చెప్పుకుంటున్న భారత్‌లో అన్ని రంగాల కంపెనీల్లో మందగమనం వైరస్ క్రమంగా విస్తరిస్తోంది. బజాజ్ ఆటో, మారుతి సుజుకి, హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే తదితర సహా చిన్న బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఆదాయాలను కోల్పోతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత్ ప్రస్తుత 2024-25 తొలి త్రైమాసికంలో జీడీపీ 6.7 శాతానికి పరిమితమయ్యింది. రెండో త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గిస్తూ ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25లో 7.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. భారత వృద్ధి 6.5 శాతానికి పరిమితం కావొచ్చని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది.

వాహన అమ్మకాలు డీలా..

ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులకు ప్రధాన గీటురాయిగా చూసే వాహన అమ్మకాల్లోనూ పతనం చోటు చేసుకుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అక్టోబర్ 28న వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. ఎఫ్‌ఏడీఏ గణాంకాలను ఉదహరిస్తూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్ధంలో వాహన అమ్మకాలు 2.3 శాతం తగ్గాయని వెల్లడించింది. రెండో త్రైమాసికంలో పట్టణ అమ్మకాల్లో తగ్గుదలే ప్రధాన కారణమని పేర్కొంది. మరోవైపు ఎఫ్‌ఎంసిజి అమ్మకాల పెరుగుదల 2.8 శాతానికి క్షీణించింది. ఈ రంగం గతేడాది ఇదే త్రైమాసికంలో 10.1 శాతం వృద్ధిని సాధించింది.

దలాల్ స్ట్రీట్‌లోనూ నిరాశలు

గడిచిన నెల రోజులుగా దలాల్ స్ట్రీట్‌పై బేర్ పంజా కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో రిటైల్ ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. భారత మార్కెట్ నుండి భారీగా ఎఫ్‌ఐఐలు తరలిపోవడమూ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు నిదర్శనం. బెర్న్‌స్టెయిన్ ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్ ప్రకారం.. "నిఫ్టీ 100లోని కంపెనీలు దాదాపు 48 శాతం తమ అంచనాలను కోల్పోయాయి. ఇది మార్చి 2020 తర్వాత అత్యధికం. ఇప్పుడు మార్కెట్లలో ఉత్సాహం (పార్టీ) ముగుస్తోంది. నిఫ్టీ 50 ఆల్‌టైం గరిష్టాల నుంచి 10 శాతం పతనమయ్యింది. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థతో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ఓ కారణం. భారత్‌లోని హెచ్చు ద్రవ్యోల్బణం, తక్కువ వేతనాల పెరుగుదల మార్కెట్లపైనా ప్రతిబింబిస్తోంది. గతంలో ఏడాదికి 30 శాతం రాబడిని అందుకున్న ఇన్వెస్టర్లు వచ్చే ఏడాది ఒక్క అంకె స్థాయిలోనే రాబడి పొందే అవకాశం ఉంది." అని బెర్న్‌స్టెయిన్ రిపోర్ట్ పేర్కొంది.

రెండంకెల్లో షేర్ల పతనం

ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న బలహీనతల నేపథ్యంలో దలాల్ స్ట్రీట్‌లో దిగ్గజ కంపెనీల షేర్లు బేర్‌మంటున్నాయి. నిఫ్టీ50లో ఆల్‌టైం గరిష్టాలను చవి చూసిన స్టాక్స్ నేల చూపులు చూస్తున్నాయి. కొన్ని స్టాక్స్ అథోపాతాలానికి పడిపోతున్నాయి. దీంతో వీటిల్లో పెట్టుబడులు పెట్టిన సగటు రిటైల్ ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొత్త పెట్టుబడులు పడిపోతున్నాయి. నవంబర్ 4 నాటి మార్కెట్ వివరాల ప్రకారం పరిశీలిస్తే అనేక కంపెనీల షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఈ ఏడాది ఆల్‌టైం గరిష్ట స్థాయి రూ.3,435 వద్ద నమోదు కాగా.. 16 శాతం పతనమై రూ.2,897కు పడిపోయింది. ఆసియన్ పేయింట్స్ స్టాక్ 15 శాతం విలువ కోల్పోయి రూ.2,915 వద్ద నమోదయ్యింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఏకంగా 37 శాతం, మారుతి సుజుకి 19 శాతం, హీరో మోటో కార్ప్ 23 శాతం, టాటా మోటార్స్ 30 శాతం, యాక్సిస్ బ్యాంక్ 15 శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 17 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 11 శాతం, నెస్లే ఇండియా 19 శాతం, టిసిఎస్ 14 శాతం చొప్పున నష్టపోయాయి.

మధ్యతరగతీ కొనలేరు

ఆదాయాలు తగ్గడంతో పట్టణ వినిమయం భారీగా పడిపోతోంది. ముఖ్యంగా అధిక వడ్డీ రేట్లు, హెచ్చు ద్రవ్యోల్బణంతో చిన్న మొత్తాల రుణాలు పొందిన వారు తిరిగి సకాలంలో చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లోనూ పెంపుదల అంతంత మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో విత్తయేతర కార్పొరేట్ కంపెనీలు తమ సిబ్బంది వేతన వ్యయాలను 0.8 శాతమే పెంచాయి. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో 1.2 శాతం పెంపుదల ఉంది. దీని ప్రభావాలు ఇప్పుడు అన్ని రంగాలపై కనబడుతోందని నెస్లే ఇండియా సీఈవో సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. ప్రీమియం వినియోగం బలంగానే ఉన్నప్పటికీ.. మధ్యస్థ విభాగంలో ఒత్తిడి నెలకొందన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో తమ అమ్మకాల్లో కేవలం 1.4 శాతం పెరుగుదల మాత్రమే ఉందన్నారు. గత రెండేండ్లలో ఇదే అత్యల్ప వృద్ధి రేటు అన్నారు. పండగ సీజన్‌లో స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి) విభాగంలో అమ్మకాలు పడిపోయి 7 లక్షల కార్లు నిల్వ ఉండిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ రుణాల జారీలోనూ పతనం పెరిగింది. ఈ పరిణామాలు మధ్యతరగతి ప్రజల్లో ఆదాయాల పతనాన్ని, మందగమనాన్ని స్పష్టం చేస్తున్నాయి.

డిమాండ్ లేమీ..

గడిచిన రెండున్నరేండ్లలో ఆర్‌బీఐ ఒక్కసారి కూడా వడ్డీ రేట్లను తగ్గించలేదు. అంతక్రితం వరుసగా 2.50 శాతం మేర పెంచి రెపోరేటును 6.50 శాతానికి చేర్చింది. దీంతో రుణ గ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. మరోవైపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్ట్ కాలంలో భారత సరుకుల ఎగుమతుల్లో కేవలం 1.1 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది ఉద్యోగాల కల్పనకు ఏమాత్రం సరిపోదు.

గడిచిన రెండు త్రైమాసికాల్లో డిమాండ్ లేమితో సిమెంట్, ఇనుము, ఉక్కు, రసాయనాల లాంటి ప్రధాన రంగాలు ప్రతికూల వృద్ధిని చవి చూడటం ఆందోళనకరం. తయారీ రంగంలోనూ డిమాండ్ సన్నగిల్లింది. ఏడాది క్రితంతో పోల్చితే వినియోగ దారుల్లో విశ్వాసం సన్నగిల్లిందని అనేక సర్వేలు చెబుతున్నాయి. ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థలో తీవ్ర ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని స్పష్టమవుతోంది.

కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా?

- బీజేపీ నేతలకు మంత్రి పొన్నం ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ నేత నేతల మాటలు విన్న తర్వాత ఆశ్చర్యం కలుగుతోందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసలు బీజేపీ పార్టీ కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పాలని బీజేపీ నేత లక్ష్మణ్‌ను డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. వేల ఏండ్ల అసమానతలకు చరమ గీతం పాడుతూ...కాంగ్రెస్ అనేక సంక్షేమ చట్టాలను అమలు చేసిందన్నారు. వెనుకబడిన తరగతులు (ఓబీసీ) అనే పదాన్ని మొదటిసారి పార్లమెంటు వేదికగా ఉపయోగించింది తొలి ప్రధాని నెహ్రూ అని బీజేపీ నేతలకు గుర్తు చేశారు. రిజర్వేషన్లు ఒక్కటే చాలవనీ, అన్ని వర్గాల మధ్య సమానత్వం కోసం విద్యా అవసరమంటూ నెహ్రూ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ నేతలు ఆ లేఖను చదవకుండానే కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని వీపీ సింగ్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ల ప్రతిపాదన చేస్తే బీజేపీ నేత రథయాత్ర చేశారని విమర్శించారు. మండల్‌కు పోటీగా కమండల్ రాజకీయాలు చేసి దేశాన్ని అల్లకల్లోలం చేసిందన్నారు. విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీ విధానాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కమండల్ యాత్ర చేసిన బీజేపీ ఆ తర్వాత ఎన్నికల్లో మతాన్ని వాడుకున్నదని విమర్శించారు. ఎన్నికల కోసం కుల గణన చేస్తున్నారంటూ బీజేపీ మాట్లాడం సరైందికాదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంటు, శాసనసభ ఎన్నికలున్నాయా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలా? వద్దా? బీజేపీ చెప్పాలని డిమాండ్ చేశారు. కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో బీజేపీ అఫిడవిట్ వేసిందని విమర్శించారు. బీహార్‌లో కులగణన చేసిన నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని బీజేపీ కూలగొట్టిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో 90 మంది ఐఏఎస్‌లు ఉంటే ముగ్గురు మాత్రమే బీసీలు ఉన్నారని తెలిపారు. సామాజికంగా మార్పు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేస్తున్నదని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచించి కులగణన సర్వే ఫారాలు పొందించిందనీ, అందు కోసం 87 వేల మంది ఎన్యుమరేటర్స్ నియమించిందని తెలిపారు. సర్వేల విషయంలో ఎలాంటి లోటుపాట్లకు పాల్పడినా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

నవచిత్రం

సంక్రాంతికి వస్తున్నాం..




వెంకటేష్

వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. యూనిక్ ట్రెయాంగ్లర్ క్రైమ్ డ్రామాగా దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. రీసెంట్‌గా ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చిందని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తాజాగా ఫైనల్ షెడ్యూల్ అరకులో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన వీడియోలో స్కూల్ స్టూడెంట్స్ హీరో వెంకటేష్‌కి సాదరంగా స్వాగతం పలకడం, ఆయన ఆప్యాయంగా వారిని పలకరించడం అందరినీ ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, వీటీ గణేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో - రైటర్స్: ఎస్ కృష్ణ, జి.ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్.

'మట్కా' రిలీజ్‌కి రెడీ



వరుణ్ తేజ్

నాలుగు భిన్న గెటప్స్‌తో వరుణ్ తేజ్ కనిపించనున్న చిత్రం 'మట్కా'. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకుడు.

తాజాగా మేకర్స్ 'రామ టాకీస్..' అంటూ సాగే ర్యాంప్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. భవానీ రాకేష్ అదిరిపోయే బీట్స్‌తో ఈ పాటని కంపోజ్ చేశారు. డైరెక్టర్ కరుణ కుమార్ స్వయంగా రాసిన జానపద సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సాయి దేవ హర్ష వోకల్స్ ఈ పాటని మరింత ప్రత్యేకంగా నిలిపింది. హీరో వరుణ్ తేజ్‌తో పాటు సినిమాలోని కీలక నటీనటులు, స్పెషల్ సెట్స్, షూటింగ్ లోకేషన్స్‌ని ప్రజెంట్ చేసిన సాంగ్ మేకింగ్ వీడియో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఇన్‌స్టంట్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది అని చిత్రయూనిట్ తెలిపింది.

మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సలోని, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్.

ఇది మామూలు విషయం కాదు



కిరణ్ అబ్బవరం, దిల్‌రాజు, చింతా గోపాలకృష్ణారెడ్డి

'ఈసారి దీపావళికి బాక్సాఫీస్ దగ్గర భారీ పోటీ నెలకొంది. ఈ పోటీలో కూడా ఐదు సినిమాలు విజయాలు సాధించాయి. ఇలాంటి దీపావళి మరోసారి వస్తుందా లేదా అనేది చెప్పలేం. ఈ పోటీలో 'క' సినిమా తట్టుకుని నిలబడి, ఘన విజయాన్ని అందుకోవడం మామూలు విషయం కాదు' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం నటించిన చిత్రం 'క'. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించారు. దీపావళికి విడుదలైన ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణతో రెండో వారంలోకి అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.

నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కింది. ఎప్పుడో ఒకసారి సినిమా చూసేవాళ్లు కూడా మా మూవీకి వెళ్లి బాగుందని చెబుతున్నారు. నాకు ఎన్నో ఫోన్ కాల్స్ వస్తున్నాయి. మంచి సినిమా చేశామనే సంతృప్తిని ఈ సినిమా మిగిల్చింది' అని తెలిపారు.

'మా మూవీకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు. నాపై ప్రేమ చూపిస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటాను. మా టీమ్ అందరికీ ఈ సక్సెస్ క్రెడిట్ దక్కుతుంది. మీ ప్రోత్సాహంతో మరిన్ని మంచి మూవీస్ చేస్తాను' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు.

దర్శక ద్వయం సుజీత్, సందీప్ మాట్లాడుతూ, 'ఇలాంటి కాంప్లికేటెడ్ స్క్రిప్ట్‌ను నమ్మి, అవకాశం ఇచ్చిన కిరణ్‌కి, మా ప్రొడ్యూసర్ గోపీకి థ్యాంక్స్' అని అన్నారు. ఈ వేడుకలో నిర్మాత బన్నీవాస్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి, డైరెక్టర్లు అనిల్ విశ్వనాథ్, వశిష్ట, హీరో సందీప్ కిషన్ పాల్గొన్నారు.

ఆటలు

జోరు కొనసాగేనా?

తొలి మ్యాచ్‌లో ఏకపక్ష విజయం సాధించిన టీమ్ ఇండియా నేడు సిరీస్‌లో 2-0 ఆధిక్యంపై కన్నేసింది. డర్బన్‌లో బ్యాటర్లకు తోడు స్పిన్నర్లు మాయజాలం చేయటంతో ఆతిథ్య దక్షిణాఫ్రికా చేతులెత్తేసింది. నేడు పోర్ట్ ఎలిజబెత్‌లో ఆతిథ్య జట్టు పుంజుకోవాలని చూస్తుంది. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 పోరు నేడు.

- 2-0 ఆధిక్యంపై భారత్ గురి
- సిరీస్ సమంపై సఫారీల ఆశలు
- భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 నేడు

రాత్రి 7.30 నుంచి స్పోర్ట్స్18లో..

నవతెలంగాణ-పోర్ట్ ఎలిజబెత్



టీ20 ప్రపంచకప్ ఫైనలిస్టులు ఒక్క రోజు విరామంలో మరోసారి ఢీకొట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఏకపక్షంగా సాగిన డర్బన్ టీ20లో టీమ్ ఇండియా పైచేయి సాధించగా.. పోర్ట్ ఎలిజబెత్‌లో లెక్క సమం చేసేందుకు దక్షిణాఫ్రికా సిద్ధమవుతోంది. ఇరు జట్లు బలాబలాల పరంగా సమవుజ్జీలుగా ఉన్నాయి. సఫారీ బ్యాటర్లు నేడు మ్యాచ్‌లో మెరిస్తే.. మ్యాచ్ ఉత్కంఠగా సాగటం ఖాయం. 2-0 ఆధిక్యంపై కన్నేసి టీమ్ ఇండియా నేడు బరిలోకి దిగుతోంది. మరోవైపు 1-1తో సిరీస్‌ను సమం చేసి రేసులోకి వచ్చేందుకు సఫారీలు రెడీ అయ్యారు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 నేడు.

మిడిల్‌పై ఫోకస్

భారత బ్యాటింగ్ లైనప్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి!. సంజు శాంసన్, తిలక్ వర్మ సూర్యకుమార్ యాదవ్ మాత్రమే తొలి మ్యాచ్‌లో ఆశించిన ప్రదర్శన చేశారు. కానీ ఓపెనర్ అభిషేక్ శర్మ అంచనాలను అందుకోవాల్సి ఉంది. తొలి బంతి నుంచీ ధనాధన్ ఆడే అభిషేక్ శర్మ నిలకడగా ఊచకోత ఇన్నింగ్స్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో హార్దిక్ పాండ్య, రింకు సింగ్ స్థాయికి తగ్గ ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. తొలి మ్యాచ్‌లో చివరి ఐదు ఓవర్లలో భారత్ ఐదు వికెట్లు కోల్పోయి 38 పరుగులే చేసింది. డెత్ ఓవర్లలో పరుగుల వేటలో హార్దిక్ పాండ్య, రింకు సింగ్ బాధ్యత తీసుకోవాలి. బౌలింగ్ విభాగం మెరుగ్గా ఉంది. స్పిన్నర్లు రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ మాయను ఎదుర్కొనేందుకు సఫారీలు ఇబ్బంది పడుతున్నారు. పేసర్లు అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్ సైతం మంచి ఫామ్‌లో ఉన్నారు.

పుంజుకుంటారా?

దక్షిణాఫ్రికా పొట్టి ఫార్మాట్‌లో బలమైన జట్టు. భీకర బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉన్నారు. హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి ధనాధన్ ప్లేయర్లు ఎంతటి లక్ష్యాన్ని అయినా ఊదేయగలరు. కానీ డర్బన్‌లో స్పిన్ ఉచ్చులో పడ్డారు. కెప్టెన్ ఎడెన్ మార్‌క్రామ్, రికెల్టన్ సైతం మెరిస్తే దక్షిణాఫ్రికా మెరుగైన స్కోరు సాధించేందుకు వీలుంటుంది. లక్ష్యాన్ని నిర్దేశించేందుకు, లక్ష్యాన్ని ఛేదించేందుకు క్లాసెన్, మిల్లర్ ప్రదర్శన సఫారీలకు కీలకం. భారత స్పిన్నర్లకు చెక్ పెట్టేందుకు కెప్టెన్ ఎడెన్ మార్‌క్రామ్ మిడిల్ ఆర్డర్‌కు డిమోట్ అయ్యే అవకాశాలు సైతం లేకపోలేదు. బౌలర్లు మార్కో జాన్సెన్, కోయేట్జీలు తొలి మ్యాచ్‌లో ఇరకాటంలో పడేశారు. స్పిన్నర్ పీటర్, క్రూగర్‌లు భారీగా పరుగులు ఇచ్చినా.. మంచి లెంగ్త్‌తో బంతులు సంధించారు. నేడు భారత బ్యాటర్లను కట్టడి చేసేందుకు సఫారీలు ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగనున్నారు.


తుది జట్లు (అంచనా):

భారత్ : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అవేశ్ ఖాన్.

దక్షిణాఫ్రికా : ఎడెన్ మార్‌క్రామ్, రియాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, పాట్రిక్ క్రూగర్, మార్కో జాన్సెన్, సిమెలానె, కేశవ్ మహరాజ్, పీటర్, గెరాల్డ్ కోయేట్జీ.

రెండో టెస్టులోనూ ఓటమి


భారత్-ఏ బ్యాటర్ల ఘోర వైఫల్యం



మెల్‌బోర్న్ : భారత్-ఏ బ్యాటర్ల ప్రదర్శన ఏమాత్రం మెరుగవ్వలేదు. ఆసీస్-ఏతో రెండో అనధికార టెస్టులోనూ విఫలమైన మనోళ్లు 0-2తో సిరీస్‌ను వైట్‌వాష్ చేసుకున్నారు. 168 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్-ఏ 47.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. శామ్ (73 నాటౌట్, 128 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), వెబ్‌స్టర్ (46 నాటౌట్, 66 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. దీంతో ప్రసిద్ కృష్ణ (2/37) ఆరంభంలోనే వికెట్లు పడగొట్టి ఒత్తిడి పెంచినా ఫలితం లేకపోయింది. అంతకుముందు భారత్-ఏ రెండో ఇన్నింగ్స్‌లో 77.5 ఓవర్లలో 229 పరుగులకు కుప్పకూలింది. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (68, 122 బంతుల్లో 5 ఫోర్లు), తనుశ్ కొటియన్ (44, 84 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (38) రాణించారు. కెఎల్ రాహుల్ (10), అభిమన్యు (17), సాయి సుదర్శన్ (3), రుతురాజ్ గైక్వాడ్ (11), దేవదత్ పడిక్కల్ (1) విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఏ 161 పరుగులు చేయగా.. ఆసీస్-ఏ 223 పరుగులు చేసింది.

టైటాన్స్ పాంచ్ పటాక

పుణెరి పల్టన్‌పై 34-33తో గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్ : తెలుగు టైటాన్స్ అదరగొట్టింది. డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టన్‌పై 34-33తో ఉత్కంఠ విజయం సాధించింది. ఆఖరు నిమిషంలో ఆధిక్యం దక్కించుకుని ఒక్క పాయింట్ తేడాతో పుణెరి పల్టన్‌ను పల్టీ కొట్టించిన తెలుగు టైటాన్స్ ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11లో ఐదో విజయం ఖాతాలో వేసుకుంది. ప్రథమార్ధం అనంతరం ఇరు జట్లు 20-20తో సమవుజ్జీలుగా నిలిచాయి. ఇరు జట్ల రెయిడర్లు, డిఫెండర్లు అద్భుతంగా రాణించటంతో ఆద్యంతం ఆధిక్యం చేతులు మారుతూ మ్యాచ్ ఉత్కంఠ రేపింది. తెలుగు టైటాన్స్ రెయిడర్లు విజయ్ మాలిక్ (13), పవన్ సెహ్రావత్ (12) సూపర్ టెన్ షోతో మెరిశారు. పుణెరి పల్టన్ తరఫున పంకజ్ (9), అజిత్ కుమార్ (6), మోహిత్ (5) రాణించారు. ఈ విజయంతో తెలుగు టైటాన్స్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఖాళీల సుడిగుండంలో గురుకులాలు



కె.వేణుగోపాల్
9866514577

తెలంగాణ ఉద్యమ సమయంలో 'కేజీ నుండి పీజీ ఉచిత విద్య' అందరికీ సమానంగా అందాలనే డిమాండ్‌తో పోరాటం జరిగింది. 'ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలను మేము నెరవేరుస్తామని' అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం 'కేజీ నుండి పీజీ విధానంలో భాగంగా నాణ్యమైన విద్యతో పాటు, అన్ని వసతులతో గురుకులాలను తీసుకొస్తున్నామని ప్రకటించింది. 'కార్మికుల పిల్లలైన, కలెక్టర్ పిల్లలైన ఒకే తరగతి గదిలో చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానం మా లక్ష్యం' అని వాగ్దానం చేసింది. కొద్దిమందికైనా ఏర్పాటు చేసిన గురుకులాలకు తగిన నిధులు కేటాయించకపోవడంతో అవన్నీ కూడా నేడు సమస్యలకు నిలయాలుగా మారాయి. ఖాళీల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అయితే గత సర్కార్ చేసిన తప్పిదాలు, నెరవేర్చని హామీల పట్ల ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం కనినిస్తున్నది. ఎందుకంటే, ప్రస్తుతం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలు ఆయా సంక్షేమ శాఖల పరిధిలో కొనసాగుతుండగా.. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ(టీజీఆర్ఈఐఎస్) నేరుగా పాఠశాల విద్యా శాఖ పరిధిలో కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల సొసైటీల పరిధిలో 1022 గురుకులాలుండగా, వీటిలో ఐదు నుంచి ఇంటర్‌వరకు 6,18,880 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిల్లో సుమారు 13వేల మంది టీజీటీ, పీజీటీ, స్థాయి ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

రాష్ట్రంలో గురుకులాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా టాయిలెట్లు, బాత్రూమ్‌లు లేవు. ఉన్న కాసిన్ని కూడా మరమ్మతులకు నోచుకోక నానా తంటాలు పడుతున్నారు. కాలకృత్యాలు కూడా సరిగా తీర్చుకోకుండా, రెండు మూడు రోజులకోసారి స్నానం చేస్తూ అనారోగ్యాల పాలవుతున్నారు. ఒక్కో గురుకుల విద్యాసంస్థలో 640 మంది విద్యార్థులుంటారు. ఐదు నుంచి పదివరకు 480 మంది విద్యార్థులు కాగా.. ఇంటర్మీడియట్‌లో 160మంది ఉంటారు. గురుకుల పాఠశాల వసతుల్లో భాగంగా కనీసం పదిమంది విద్యార్థులకు ఒక బాత్రూం, కనీసం ఏడుగురికి ఒక టాయిలెట్ ఉండాలనేది నిబంధన. ఈ లెక్కన ఒక్కో గురుకుల పాఠశాలలో 64 బాత్రూమ్‌లు, 90 టాయిలెట్లు ఉండాలి. కనీసం పది మందికి ఒకటి చొప్పున ఉన్నా సర్దుకుపోయే పరిస్థితి ఉంటుంది. కానీ చాలా చోట్ల 1:20 నిష్పత్తిలో కూడా లేవు. గురుకుల విద్యాసంస్థల్లో బాత్రూమ్‌లు, టాయిలెట్ల పరిస్థితి తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం కింద 29 గురుకులాల్లో వివరాలను సేకరించగా, ఆ 26 గురుకులాలు, 3 కేజీబీవీలలో ప్రస్తుతం 15136 మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. వారికి 1,513 బాత్రూంలు అవసరమవగా. 870 మాత్రమే ఉన్నాయి. 1:10 నిష్పత్తిలో లెక్కించినా.. 644 బాత్రూమ్‌లు తక్కువగా ఉన్నాయి. ఇక 2,162 టాయిలెట్లు అవసరంకాగా. 1,104 మాత్రమే ఉన్నాయి. ఇందులోనూ తలుపులు సరిగా లేనివి, నిర్వహణ సరిగాలేక పాడైపోయినవి ఎక్కువే. దీంతో వీలు చిక్కినప్పుడే స్నానాలు చేస్తున్నామని.. కాలకృత్యాలు తీర్చుకోవడం కూడా వాయిదా వేసుకోవాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఎక్కువకాలం ఇలాగే కొనసాగితే వారి ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నది వాస్తవం. శాశ్వత ప్రాతిపదిన ఉన్న గురుకులాల్లో కంటే.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటిలో ఈసమస్య మరింత తీవ్రంగా ఉంది.

అద్దె భవనాల్లో అవస్థలెన్నో?

850 గురుకులాలకు సొంతభవనాలే లేవు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటిలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా వసతులు కల్పించలేదు. కిటికీలు, డోర్లు సరిగా లేవు. పుస్తకాలు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్లు కానరావు. బోధన,బోధనేతర సిబ్బంది సరిపడా లేరు. పంటపొలాల నడుమ ఏర్పాటు చేసిన హాస్టళ్లలో కనీసం ప్రహరీ నిర్మించకపోవడం మూలాన అనేకచోట్ల విద్యార్థులు విషసర్పాల కాటుకు గురవుతున్నారు. పారిశుధ్యం లోపించి దోమలతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారు. బెంచీలు కూడా లేకపోవడంతో కింద కూర్చుని చదువుకుంటున్న కాలేజీలు విద్యార్థులున్నారు. చాలాచోట్ల తాగునీటి సమస్య కూడా తీవ్రంగానే వుంది. 'ఒంటికి, రెంటికి' బాత్రూమ్స్ లేక ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. స్వేచ్ఛ వాతావరణంలో ఆనంద నిలయాలుగా మారి సృజనాత్మకంగా విజ్ఞానం వైపు అడుగులు వేయా ల్సిన గురుకులాలు నిర్బంధ కేంద్రాలుగా మారాయని చెప్పడంలో అతిశయోక్తి కాదు. మార్చిన టైం టేబుల్ కూడా శాస్త్రీయంగా లేకపోగా, విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడి పడుతున్నది. ఫలితంగా శారీరక అనారోగ్యానికి గురైవిద్యార్థుల డ్రాపౌట్లు పెరుగుతున్నాయి. గురుకుల విద్య మీద అనేక ఆశలు పెట్టుకున్న పేదవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురుకులాల్లో ఉండే భయానక పరిస్థితుల మూలంగా చాలామంది సీటు సంపాదించుకున్నప్పటికీ విద్యార్థులు క్యాంపస్ వాతావరణంలో ఉండే సమస్యలను చూశాక ఇంటికి తిరుగుముఖం పడుతున్నారు. ఫలి తంగా అన్ని గురుకులాల్లో కలిపి సుమారు లక్షా 22వేల విద్యార్థుల ఖాళీలున్నాయి.



850 గురుకులాలకు సొంతభవనాలే లేవు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటిలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా వసతులు కల్పించలేదు. కిటికీలు, డోర్లు సరిగా లేవు. పుస్తకాలు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్లు కానరావు. బోధన,బోధనేతర సిబ్బంది సరిపడా లేరు. పంటపొలాల నడుమ ఏర్పాటు చేసిన హాస్టళ్లలో కనీసం ప్రహరీ నిర్మించకపోవడం మూలాన అనేకచోట్ల విద్యార్థులు విషసర్పాల కాటుకు గురవుతున్నారు. పారిశుధ్యం లోపించి దోమలతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారు. బెంచీలు కూడా లేకపోవడంతో కింద కూర్చుని చదువుకుంటున్న కాలేజీలు విద్యార్థులున్నారు. చాలాచోట్ల తాగునీటి సమస్య కూడా తీవ్రంగానే వుంది. 'ఒంటికి, రెంటికి' బాత్రూమ్స్ లేక ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

ఖాళీలను భర్తీ చేసేదెప్పుడు?

రాష్ట్రంలో ఏ ఇతర శాఖలో పోస్టుల భర్తీ చేపట్టినా.. సంక్షేమ గురుకుల సొసైటీల్లోని ఉపాధ్యాయ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్‌లు పెరుగు తున్నాయి. ఇప్పటికే నియామకాల్లో అవరోహణ క్రమం పాటించకపోవడంతో దాదాపు 1800కి పైగా ఖాళీలు వచ్చినట్లు సమాచారం. తాజాగా పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ కింద 11,062 పోస్టుల భర్తీ చేసింది. దీంతో అన్ని సొసైటీల్లో కలిపి దాదాపు 1,800 వరకు వివిధ కేటగిరీ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అయ్యాయి. మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో 1,392 జూనియర్ లెక్చరర్ పోస్టులకు ధ్రువీకరణ పత్రాల పరి శీలన పూర్తయి, నియామకాలు జరిగితే ఖాళీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇలా ఎందుకు జరుగుతోంది? గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు బోధనాభ్యసన పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఆహ్లాదకరమైన తరగతి గదులు, మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు స్టాఫ్ క్వార్టర్స్ కల్పించడం ద్వారా గురుకులాల్లో సరైన బోధనా వాతావరణాన్ని సృష్టించగలుగుతారు. ఆరోగ్యకరమైన పని పరిస్థితుల ద్వారానే ఉపాధ్యాయులు సక్రమంగా, నాణ్యమైన బోధన చేయగలుగుతారు. అయితే మెజారిటీ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఫ్యామిలీ క్వార్టర్స్ లేకపోవడంతో వాళ్లు దూరప్రాంతాల నుంచి రావడం, మహిళా ఉపాధ్యాయులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవడం తరచూ జరుగుతున్నవే. గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, పాఠశాలల్లో పనిచేసే టీచర్స్‌కు కొంత వ్యత్యాసం ఉంటుంది. దానికి తగినట్టుగా కూడా పేస్కేల్‌లో మార్పులు చేసి వేతనాలు పెంచాల్సిన అవసరం ఉన్నది. సమగ్రంగా ఆలోచించాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ఆలోచించి రొటీన్ ఉద్యోగాల వల్లే గురుకుల ఉద్యోగాలను ట్రీట్ చేయడం సరికాదు. ఖాళీల సంఖ్య పెరిగితే ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై పనిభారం పెరిగి బోధనా ప్రమాణాలు పడిపోతాయన్న విషయం మరవకూడదు.

ఆనంద నిలయాలుగా మార్చాలి

ఉపాధ్యాయ వృత్తి అనేది గౌరవప్రదమైనది. ఈ వృత్తిలోకి సమాజంలో ప్రతిభావంతుడైన యువకులను ఆకర్షించడానికి మిగతా ఉద్యోగాల కన్నా జీతభత్యాలు ఎక్కువగా చెల్లించాలి. అప్పుడే ప్రతిభావంతులైన యువకులు ఈ ఉద్యోగంలోకి ఆకర్షింపబడుతారన్న కొఠారి కమిషన్ సిఫార్సును గమనంలోకి తీసుకోవాలి. ఉపాధ్యాయుల ఖాళీలు లేకుండా చూడాలి. పటిష్టమైన పర్యవేక్షణా చర్యలు తీసుకోవడంతోపాటు, శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. అనేక ఆశలతో గురుకులాల్లో చేరిన విద్యార్థులు వాటిని వీడకుండా, ఖాళీలు ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదే. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని పాఠశాలలను గురుకులాలుగా మార్చే దిశలో ప్రభుత్వం ఆలోచించాలి. చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రవేశ పరీక్ష లేకుండా ప్రవేశాలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. స్వేచ్ఛా వాతావరణంలో ఆనంద నిలయాలుగా మారి సృజనాత్మకంగా విజ్ఞానం వైపునకు అడుగులు వేయాల్సిన గురుకులాలు నిర్బంధ కేంద్రాలుగా మారకూడదు. తద్వారా మాత్రమే తెలంగాణ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించే అవకాశముంది. ■

ఈ కార్డు తేవడం వెనుకున్న మతలాబేంటో తెలియదు కానీ, ఈ అపార్ నమోదులో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.అపార్ కార్డు నమోదు కోసం ఆధార్ కార్డును ఉపయోగించాల్సి వస్తున్నది. అయితే నమోదు సమయంలో ఆధార్ కార్డులో వివరాలు, అడ్మిన్ రిజిస్టర్, యూడైస్‌లో వివరాలతో పోలిస్తే తప్పుగా ఉండటంతో సమస్యలు వస్తున్నాయి. దీంతో ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాల్సి వస్తోంది.ఆధార్, అపార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు అన్నీ లింక్ అయి ఉంటాయి. అపార్ వివరాలు సేకరించే ఏజెన్సీ ఎవరికైనా విక్రయిస్తే విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం ఖాయం.

'అపార్'కార్డు నమోదులో అపారమైన సమస్యలు!

'ఒకేదేశం-ఒకే ఎన్నిక' లాగే కేంద్రం మరో కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. అయితే ఇది నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా తెచ్చినట్టు చెబుతున్నది. ఇప్పటికే ఈ విద్యావిధానం శాస్త్రీయం కాదని విద్యావంతులు, మేధావులు చెబుతూనే ఉన్నా, కేంద్రం ఎవరి అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు సాగుతున్నది విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు కొత్తగా 'ఒకే దేశం-ఒకే స్టూడెంట్' అనే కొత్త విధానాన్ని రూపొందించింది. అదే.. ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్)కార్డు. ప్రతి విద్యార్థికి ఈ కార్డు ద్వారా కేజీ నుంచి పీజీ వరకు చదివే ప్రతి విద్యార్థికి గుర్తింపు సంఖ్యను కేటాయిస్తుందట! కార్డుపై క్యూఆర్ కోడ్‌తో పాటు పన్నెండు అంకెల గుర్తింపు సంఖ్య ఉంటుందట. అపార్‌తో ఎక్కడి నుంచైనా ప్రవేశాలు పొందవచ్చనేది పాలకుల వాదన. దేశంలో పౌరులకు గుర్తింపు కార్డుగా ఆధార్‌కార్డు తీసుకొచ్చినట్టే... విద్యార్థులకు కూడా అపార్‌కార్డులు తీసుకొస్తుందన్నమాట. ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో తొమ్మిది, పదో తరగతులు చదువుకుంటున్న విద్యార్థులకు ఈ కార్డులు జారీ చేసేందుకు మార్గదర్శకాలు విడుదల చేసింది. వన్‌నేషన్-వన్ స్టూడెంట్ నినాదం పేరుతో కేంద్ర విద్యాశాఖ అపార్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టింది.



ఈ కార్డు తేవడం వెనుకున్న మతలాబేంటో తెలియదు కానీ, ఈ అపార్ నమోదులో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.అపార్ కార్డు నమోదు కోసం ఆధార్ కార్డును ఉపయోగించాల్సి వస్తున్నది. అయితే నమోదు సమయంలో ఆధార్ కార్డులో వివరాలు, అడ్మిన్ రిజిస్టర్, యూడైస్‌లో వివరాలతో పోలిస్తే తప్పుగా ఉండటంతో సమస్యలు వస్తున్నాయి. దీంతో ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాల్సి వస్తోంది.ఆధార్, అపార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు అన్నీ లింక్ అయి ఉంటాయి. అపార్ వివరాలు సేకరించే ఏజెన్సీ ఎవరికైనా విక్రయిస్తే విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం ఖాయం. అక్టోబర్ 22 నుంచి 25 వరకూ అపార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అయితే మీసేవా కేంద్రాల్లో కేవలం ఫోన్ నంబర్ అప్‌డేట్ వంటి చిన్న చిన్న సమస్యలను మాత్రమే కరెక్షన్స్ చేస్తున్నారు ఆధార్ కార్డులో పుట్టినరోజు, తండ్రి పేరు వంటి వివరాలు మార్చాల్సి వస్తే బర్త్ సర్టిఫికెట్ అడుగుతున్నారు. ఆస్పత్రుల్లో జన్మించిన వారికి బర్త్ సర్టిఫికేట్ల సమస్య పెద్దగా ఉండటం లేదు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్ద పుట్టిన వారికి ఈ పుట్టినరోజు ధ్రువపత్రం సమస్యగా వస్తోంది. నిరక్షరాస్యత, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు చేసుకోకపోవటమే ఇందుకు కారణం.

ఈ నేపథ్యంలో అపార్‌లో నమోదు చేసేముందు ఆధార్ కార్డులో, స్కూలు అడ్మిషన్ రిజిస్టర్‌లో వివరాలు ఒకేలా ఉన్నాయో లేదో సరిచూసుకోవటం మంచిది. అవి సరిగా లేకపోవడంతో మండల రెవెన్యూ ఆఫీస్ చుట్టూ విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పులరిగేలా తిరుగుతున్నారు. అయినప్పటికీ పనికావడం లేదని వాపోతున్నారు. ఇలాంటి కార్డుల విధానం కేంద్రం తేవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది విద్యార్థికి తప్పనిసరి చెబుతుండటంతో, ఇదే అదనుగా నోటరీలకు గిరాకీ పెరిగింది. ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లలో విపరీతమైన రద్దీ నెలకొంది. విద్యార్థుల నుండి అందినకాడికి దండుకుంటున్నారు. అపార్ నమోదు కోసం ఇన్ని తంటాలా? అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- డా.ఎం.సురేష్‌బాబు

హైదరాబాద్‌కు ఓ పాయింట్


రాజస్థాన్‌తో రంజీ పోరు డ్రా



జైపూర్ : రంజీ ట్రోఫీలో రెండు పరాజయాలు, ఓ విజయం సాధించిన హైదరాబాద్‌కు నాల్గో మ్యాచ్‌లో డ్రా ఎదురైంది. భారీ స్కోర్లు నమోదైన రాజస్థాన్, హైదరాబాద్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో 15 పరుగుల ఆధిక్యం సాధించిన రాజస్థాన్‌కు 3 పాయింట్లు దక్కగా.. హైదరాబాద్‌కు ఒక్క పాయింట్ లభించింది. రాహుల్ (100) శతకంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 410 పరుగులు చేయగా.. మహిపాల్ (111), శుభమ్ (108) సెంచరీలతో రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేసింది. హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్‌లో 65.3 ఓవర్లలో 273/3 పరుగులు చేసింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (79), అభిరాత్ రెడ్డి (46) రాణించారు. హిమతేజ (101 నాటౌట్, 176 బంతుల్లో 10 ఫోర్లు), కెప్టెన్ రాహుల్ సింగ్ (47 నాటౌట్) అజేయంగా నిలిచారు. నాలుగు రోజుల ఆట అనంతరం ఫలితం తేలకపోవటంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రాజస్థాన్ విలువైన పాయింట్లు ఖాతాలో వేసుకుంది. రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఐదో రౌండ్ మ్యాచ్‌లో ఉప్పల్ స్టేడియం వేదికగా ఆంధ్ర జట్టుతో హైదరాబాద్ తలపడనుంది.

ఢిల్లీలో కాల్పుల కలకలం

- ఒకరు మృతి, మరొకరికి గాయాలు



న్యూఢిల్లీ : 10 నిమిషాల వ్యవధిలోనే ఈశాన్య ఢిల్లీలో రెండు వర్వేరు ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు జరగటం ఆందోళన కలిగించింది. ముగ్గురు వ్యక్తులు ఈ కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారు జామున 1 గంటల ప్రాంతంలో ముందుగా కబీర్ నగర్ ప్రాంతంలో స్కూటర్‌పై వెళుతున్న నదీమ్ అలియాస్ బాబీ అనే వ్యక్తిపై నిందితులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులతో నదీమ్‌తో పాటు సమీపంలో ఉన్న షానవాజ్ అనే వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. తర్వాత, నిందితులు నదీప్ స్కూటర్ మీదనే అక్కడ నుంచి పరారయ్యారు. 10 నిమిషాల వ్యవధిలోనే పక్కనే ఉన్న జ్యోతినగర్‌లోని ఒక ప్రదేశానికి వెళ్లి రాహుల్ అనే వ్యక్తి ఇంటిపై కాల్పులు జరిపారు. అయితే ఈ రెండో ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. కాగా, కాల్పుల జరిగిన సమాచారం తెలుసుకున్న కబీర్ నగర్ చేరుకుని గాయాలతో ఉన్న నదీమ్, షానవాజ్‌ను ఆసుపత్రికి తరలించారు. నదీమ్ మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు. షానవాజ్‌కు చికిత్స అందిస్తున్నారు.

మోసపూరిత విధానాలను వ్యతిరేకించండి

- రెండో రోజూ కొనసాగిన సీపీఐ(ఎం) ప్రజాపోరు
- ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ
- గ్రామ, వీధి సమావేశాలు నిర్వహణ



విజయవాడ: కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజాపోరు రెండోరోజు శనివారం కొనసాగింది. ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. అధిక ధరలను నియంత్రించి, నిత్యావసర ధరలను అందుబాటులోకి తీసుకురావాలని, విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల రద్దు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.

కర్నూలు మండలం, ఇ.తాండ్రపాడు గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పర్యటించి, ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే నాయకుడు ఉండాలని ఉద్దేశంతో జమిలి ఎన్నికలు తీసుకురావాలని చూస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడమేనని విమర్శించారు. వక్ఫ్‌బోర్డ్ భూముల సమస్యపై వివాదం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములు అప్పచెప్పాలనే విధానం అవలంభిస్తున్నారని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటి మాత్రమే అమలు చేసి మిగతా వాటి గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. కర్నూలు ఓల్డ్‌సిటీ ప్రాంతంలోని కవాడివీధి, రంగరాజువీధి, చిన్న మార్కెట్, వన్‌టౌన్ ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు.

విశాఖ జిల్లా పరిధిలోని జీవీఎంసీ ఒకటో వార్డు కొత్తపేట, ఐదో వార్డు పరదేశిపాలెం ప్రాంతాల్లో సీపీఐ(ఎం) నాయకులు పాదయాత్ర నిర్వహించారు. 97వ వార్డు పరిధి వీరనగర్, 98వ వార్డు పరిధి అప్పన్నపాలెం ప్రాంతాల్లో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు. అనకాపల్లి జిల్లాలో పలుచోట్ల పోస్టర్లను ఆవిష్కరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కోడెల శివప్రసాద్ స్టేడియం, చంద్రబాబునాయుడు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుంటూరు జిల్లాలో తుళ్లూరు, దొండపాడు, అబ్బరాజుపాలెం, బోరుపాలెం, వడ్లమాను, పెదపరిమి, రాయపూడి, లింగాయపాలెం, వెలగపూడి, మల్కాపురం, మందడం,తాళాయి పాలెం, వెంకటపాలెంలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. తిరుపతి జిల్లా పుత్తూరులో అంబేద్కర్ సర్కిల్ నుంచి సమీపంలోని పెట్రోల్ బంక్ వరకూ కరపత్రాలను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తిలో ఎస్‌డికె నగర్, తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి, కంచనపల్లి గ్రామాల్లో నాయకులు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి కాలనీ, అమలాపురం మండలం కుమ్మరి కాలవగట్టు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆవ వాంబే కాలనీ, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని 38వ వార్డు లంకపేట లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. తణుకులో కప్పల వెంకన్న సెంటర్, నరేంద్ర సెంటర్, గణేష్ చౌక్ వద్ద గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. ఏలూరులో తంగెళ్లమూడి, తాపీమేస్త్రి కాలనీ, కుమ్మరిరేవు, లంకపేట, రాణినగర్, ఇజ్రాయిల్ పేట, ముస్లింబజార్, కంద్రిక గూడెం, చోడిదిబ్బ ప్రాంతాల్లో వీధి సభలు నిర్వహించారు. అనంతపురం జిల్లా గుంతకల్లు, శింగనమల, పుట్లూరు, రాయదుర్గం, గుత్తి తదితర ప్రాంతాలు, నెల్లూరు, విజయనగరం, ఎన్‌టిఆర్ జిల్లా ఏ. కొండూరు, కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ప్రజాపోరు యాత్ర సాగింది.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయండి

- అంగన్‌వాడీల సదస్సులో నాయకుల డిమాండ్

అమరావతి : సమగ్రశిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ప్రారంభమై 50 ఏండ్లయిన సందర్భంగా దేశ పురోభివృద్ధికి ఎంతో కీలకమైన ఐసిడిఎస్ పథకం స్వర్ణోత్సవాలు సంవత్సరమంతా నిర్వహించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి నిర్ణయించింది. యూనియన్ రాష్ట్ర సదస్సు విజయవాడలోని ఎంబివికెలో శనివారం ప్రారంభమైంది. అంగన్‌వాడీల 42 రోజుల సమ్మె విరమణ సందర్భంగా జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సదస్సులో భాగంగా తొలిరోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూవస్తున్నారని తప్పుబట్టారు. ప్రీ స్కూళ్లను దెబ్బతీయడానికి నూతన విద్యా విధానాన్ని అమల్జేస్తున్నారని తెలిపారు. ఐసిడిఎస్ లక్ష్యానికి తూట్లు పొడిచే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు తీసుకువచ్చిన నూతన పారిశ్రామిక విధానంలో కార్మికులు, ఉద్యోగుల ప్రస్తావనే లేదని, వీరు లేకుండా పరిశ్రమలు ఏర్పాటు సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. మరోవైపు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకువచ్చారని చెప్పారు. మరోవైపు దేశాన్ని పురాతన సమాజం వైపు తీసుకువెళ్లేందుకు ప్రయత్నాలు ఉపందుకున్నాయని తెలిపారు. అధ్యక్ష తరహా పాలనా విధానాన్ని అమలు చేసేందుకు బిజెపి జమిలీ ఎన్నికలను తీసుకువచ్చిందని, ప్రాంతీయ పార్టీలు వాళ్ల స్వార్థం కోసం దీనికి మద్దతు ఇస్తున్నాయన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నరసింగరావు కార్మికల సమస్యలపై సిఐటియు నిర్వహించిన పోరాటాలు, యూనియన్ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా 42 రోజుల సమ్మెకు సంబంధించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. సదస్సులో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి, ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, అన్ని జిల్లా కమిటీల బాధ్యులు, తదితరులు హాజరయ్యారు.

యూపీలో మరో దారుణం

- మైనర్ నీట్ అభ్యర్థిపై లైంగికదాడి.. బెదిరింపులు
- ఇద్దరు కోచింగ్ టీచర్లు అరెస్టు



లక్నో : యూపీ మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. మైనర్ అయిన నీట్‌కు కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థిపై ఆ కోచింగ్ సెంటర్‌కు చెందిన ఇద్దరు టీచర్లు లైంగికదాడికి పాల్పడ్డారు. తర్వాత కూడా ఆరు నెలల పాటు ఒక రూమ్‌లో బందీగా ఉంచి పలుమార్లు దారుణానికి ఒడిగట్టారు. ఈ దారుణంపై బాధితురాలు తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణ్‌పూర్ ఏసీపీ అభిషేక్ పాండే తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని ఫతేపూర్‌కు చెందిన బాధితురాలు కన్పూర్‌లో నీట్‌కు శిక్షణ ఇచ్చే ఒక కోచింగ్ సెంటర్‌లో చేరారు. ఒక సిటీ హాస్టల్‌లో ఉంటూ తరగతులకు వెళ్లేవారు. అయితే 2022 డిసెంబరున న్యూ ఇయర్ పార్టీ పేరుతో బాధిత విద్యార్థిని ఆ కోచింగ్ సెంటర్ టీచర్లు సాహిల్ సిద్దికి, వికార్ పోర్వాల్ ఒక అపార్ట్‌మెంట్‌కు ఆహ్వానించారు. మిగిలిన విద్యార్థులు కూడా వస్తారని చెప్పారు. దీంతో ఈ విద్యార్థి అక్కడకు వెళ్లింది. అయితే అక్కడ ఎవ్వరూ లేకపోవడం గమనించి వెనక్కి వచ్చేయడానికి ప్రయత్నం చేసింది. అయితే ఆమెను సిద్దికి బలవంతంగా లోపలకి తీసుకుని వెళ్లాడు. తరువాత ఆమెకు మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డారు. ఆపైగా ఈ దారుణాన్ని వీడియో తీసారు. తరువాత ఈ వీడియో చూపించి ఆమెపై బెదిరింపులకు దిగారు. సిద్దికి ఫ్లాట్‌లో ఆరు నెలలు పాటు బందీగా ఉంచి అనేక సార్లు లైంగికదాడికి పాల్పడ్డారు. తరువాత అక్కడకు వచ్చిన ఆమె తల్లి కుమార్తెను ఫతేపూర్‌కు తీసుకుని వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగినప్పుడు విద్యార్థి వయస్సు 17 ఏండ్లు. అయితే పరువు పోతుందనే భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

కాగా, రెండు నెలలు క్రితం సిద్దికి మరో విద్యార్థితో అసభ్యకర చర్యలకు పాల్పడి అరెస్టయ్యాడు. ఇటీవలే బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ సంఘటనతో ఆమె ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిద్దికి, వికార్ పోర్వాల్‌పై పోక్సో చట్టంతో పాటు బీఎన్ఎస్‌లోని సెక్షన్లు 328, 376(2)(ఎన్), 344, 506 కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఢిల్లీలో గాలి నాణ్యతలు 'వెరీ పూర్'



న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే కొనసాగుతున్నాయి. శనివారం దేశ రాజధాని ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కమ్మేసింది. ఈరోజు ఉదయం 8 గంటలకు 360 ఎక్యూఐ నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

కాగా, ఎయిమ్స్ ఆసుపత్రి సమీపంలో 343, కర్తవ్య పథ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో 391, బవాన్ 409, ఆనంద్ విహార్ 393, ద్వారకా సెక్టార్ 362 ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 344 వద్ద ఎక్యూఐ నమోదైనట్టు సీపీసీబీ వెల్లడించింది. ఈ వాయుకాలుష్యం వల్ల వృద్ధులు, చిన్న పిల్లలు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు అని స్థానికులు తెలిపారు.